
శతారుణ గీతాంజలి
రూ॥180/-
పేజీలు:180

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.

www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
PRAJAPAKSHAM ★★

మార్పుకు గెలుపు నాంది పలకాలి
సమాజ వికాసం కోసం ప్రజాప్రతినిధులు పనిచేయాలి
శిక్షణా తరగతుల్లో ప్రొఫెసర్ కోదండరామ్
03

సంపుటి 09, సంచిక: 104 | శనివారం | 14-03-2026 | మహబూబ్‌నగర్ Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar పేజీలు: 12+8 | వెల రూ. 5.00




సిఇసి అభిశంసనకు ఉభయ సభల్లో
## విపక్షాలు నోటీసులు
● పార్లమెంటులో నోటీసు ఇవ్వడం ఇదే ప్రథమం
● జ్ఞానేశ్‌కుమార్‌పై పక్షపాతం, ఓట్ల తొలగింపుసహా ఏడు అభియోగాలు

**న్యూఢిల్లీ :** భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించడానికి ప్రతిపక్షాలు పార్లమెంట్‌లోని ఉభయ సభల్లో నోటీసులు ఇచ్చాయి. శుక్రవారం లోక్‌సభ, రాజ్యసభకు అభిశంసన తీర్మాన నోటీసులు అందజేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపారు. 130 మంది లోక్‌సభ ఎంపిలు, 63 మంది రాజ్యసభ సభ్యులు నోటీసుపై సంతకం చేసినట్లు పేర్కొన్నారు. అయితే సిఇసిపై పార్లమెంటులో నోటీసు ఇవ్వడం ఇదే మొదటిసారి. జ్ఞానేశ్‌కుమార్‌పై పక్షపాతం, ఓట్ల తొలగింపు, అధికార పార్టీకి లబ్ధి చేకూర్చేలా వ్యవహరించడం వంటి 7 అభియోగాలను విపక్షాలు మోపాయి. ఇండియా కూటమిలోని అన్ని పార్టీల ఎంపిలు నోటీసుపై సంతకం చేశారని సంబంధిత వర్గాలు తెలిపాయి. అలాగే కూటమిలో లేని ఆప్, కొంతమంది స్వతంత్ర ఎంపిలు కూడా సంతకం చేశారని పేర్కొన్నాయి. మరికొంత తరువాయి 12లో

మూసీ అభివృద్ధి
# భవిష్యత్ తరాలకోసమే



● ఈ ప్రాజెక్టు ఎవరికీ వ్యతిరేకం కాదు
● వివరాలు శాసనసభలో పెడతాం
● అందరూ ఆమోదిస్తేనే ముందుకెళతాం
● తొలిదశలో పనులకు రూ.7000 కోట్ల వరకు ఖర్చు
● గాంధీ విగ్రహానికి రూ.75కోట్ల వ్యయం
● మూసీ నిర్వాసితులకు ప్రభుత్వ భూముల్లోనే నివాసాలు
● ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ
● మూసీ పునరుజ్జీవనంపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్
● పదేళ్లు రాష్ట్రాన్ని పాలించినవాళ్లు మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటున్నారని మండిపాటు



ప్రజాపక్షం/హైదరాబాద్
'మూసీ నది పునరుజ్జీవనం ప్రాజెక్ట్ తొలి దశలో చేపట్టనున్న పనులకు రూ. 6.5 వేల కోట్ల నుంచి రూ.7 వేల కోట్ల వరకు ఖర్చు అవుతుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వెల్లడించారు గాంధీ విగ్రహానికి రూ.70 నుంచి 75 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివరాలను శాసనసభలో పెడుతామని, అందరూ ఆమోదిస్తేనే ముందుకు వెళ్తామని, లేదంటే వదిలేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ఎవరికీ వ్యతిరేకం కాదని, ఎవరి ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు కాదని, భవిష్యత్ తరాల కోసం చేస్తున్న అభివృద్ధి అని వెల్లడించారు. ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడుకోవడం తమ కర్తవ్యమని, మూసీ పునరుజ్జీవనంతో రాష్ట్రం గ్రోత్ ఇంజన్‌గా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. 'మూసీ' ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూములలోనే నివాసాలను ఏర్పాటు చేసి, పాఠశాలలు, వైద్య సదుపాయాలను కల్పిస్తామని, వారికి ప్రభుత్వం పూర్తిగా అండగా నిలబడుతుందని సిఎం భరోసానిచ్చారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి కీలకమైన 'మూసీ నది పునరుజ్జీవనం ప్రాజెక్ట్ తొలి దశలో చేపట్టనున్న పనులను హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణ హోటల్‌లో శుక్రవారం ప్రభుత్వం పవర్‌పాయింట్ ప్రజంటేషన్ నిర్వహించింది. మూసీ పునరుజ్జీవనానికి సంబంధించిన ముఖ్య అంశాలను మూసీ రివర్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ తరువాయి 2లో


గ్యాస్ సంక్షోభం తలెత్తడంతో సిలిండర్లు లేక రెస్టారెంట్లలో కట్టెల పొయ్యిపై వంట చేస్తున్న దృశ్యం

# ఆందోళనొద్దు
గృహ వినియోగదారులకు సరిపడా గ్యాస్ సరఫరా చేస్తాం



● రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారం అవాస్తవం
● సిఎస్ ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నాం
● మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టీకరణ

ప్రజాపక్షం/హైదరాబాద్
రాష్ట్రంలో ఎల్‌పిజి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని, గృహ వినియోగదారులకు సరిపడా గ్యాస్‌ను సరఫరా చేస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసానిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్‌పిజి కనెక్షన్లు ఉండగా, రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందనివివరించారు. అమెరికా–ఇరాన్ యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్టుగా జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని తరువాయి 2లో

## నేటి నుంచి టెన్త్ పరీక్షలు
● ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహణ
● ఐదు నిమిషాల గ్రేస్ పీరియడ్
● అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని విద్యాశాఖ సూచన



ప్రజాపక్షం/హైదరాబాద్
రాష్ట్రంలో పదవ తరగతి పరీక్షలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లు అధికార యంత్రాంగం పూర్తి చేసింది. ఉదయం 9:30గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష జరగనుంది. పరీక్ష సమయానికి ఐదు నిమిషాల గ్రేస్ పిరియడ్‌తో (9:35 గంటల వరకు) పరీక్ష కేంద్రంలోనికి అనుమతినిస్తారు. ట్రాఫిక్,ఇ తరాత్ర కారణాల నేపథ్యంలో విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు అరగంట ముందే చేరుకోవాలని, తద్వారా ఒత్తిడి తరువాయి 2లో




# తక్షణమే భూదాన యజ్ఞ బోర్డు
● భూదాన భూములను పేదలకు పంపిణీ చేయాలి ● ప్రభుత్వానికి తెలంగాణ సర్వోదయ మండలి సలహాదారు సయ్యద్ అజీజ్ పాషా విజ్ఞప్తి

ప్రజాపక్షం/హైదరాబాద్
తెలంగాణ రాష్ట్రంలో వెంటనే భూదాన యజ్ఞ బోర్డును ఏర్పాటు చేసి, భూదాన భూములను పేదలకు పంపిణీ చేయాలని తెలంగాణ సర్వోదయ మండలి సలహాదారు, మాజీ ఎంపి సయ్యద్ అజీజ్ పాషా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్, నాంపల్లిలోని తెలంగాణ సర్వోదయ మండలి రాష్ట్ర కార్యాలయంలో మండలి రాష్ట్ర అధ్యక్షులు ఆర్. శంకర్ నాయక్ అధ్యక్షతన శుక్రవారం సర్వోదయ మండలి రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సయ్యద్ అజీజ్ పాషా ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడారు. అప్పటి హైదరాబాద్ రాష్ట్రంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు ఆచార్య వినోబా భావే భూస్వాముల నుండి సేకరించిన దాదాపు 1,79,000 ఎకరాల భూమిని అప్పట్లో కొద్దిమంది నిరుపేదలకు పంపిణీ చేయగా, మిగిలిన వేలాది ఎకరాల భూమి అన్యాక్రంతమైందని వివరించారు. భూదాన యజ్ఞ బోర్డ్‌ను 2014 లోనే గత బిఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. కొంతమంది పదవిలో లేకపోయినప్పటికీ అనధికారికంగా నకిలీ ప్రొసీడింగ్స్ జారీ చేసి భూదాన భూములను అమ్ముకుంటున్నారని, అలాంటి వారిపైన కఠినంగా క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. అన్యాక్రాంతమైన భూదాన భూములను తిరిగి ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని, వాటిని తమ ఆధీనంలో తరువాయి 12లో

టిజిఎస్ ఆర్‌టిసిలో
# సమ్మె సైరన్
● జాయింట్ లేబర్ కమిషనర్‌కు నోటీసు అందజేసిన జెఎసి నేతలు
● ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్



ప్రజాపక్షం/హైదరాబాద్
ఆర్‌టిసి కార్మికులు సమ్మె సైరన్ మోగించారు. ఆర్‌టిసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు కార్మికుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ టిజిఎస్‌ఆర్‌టిసి ఇడిఇ వెంకన్న, జాయింట్ లేబర్ కమిషనర్ సునీతా గోపాల్‌దాస్‌లకు శుక్రవారం సమ్మె నోటీస్ అందజేశారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని బస్‌భవన్ దగ్గర జెఎసి నాయకులు సమావేశం నిర్వహించి, తమ సమస్యల పరిష్కారం కోసం ఆర్‌టిసి యాజమాన్యానికి, ప్రభుత్వానికి ఎన్ని మెమోరాండమ్‌లు సమర్పించినా స్పందన లేకపోవడంతో విధిలేని పరిస్థితిలో సమ్మె నోటీస్ ఇవ్వాల్సి వచ్చిందని తెలియజేశారు. ఈ సందర్భంగా టిజిఎస్‌ఆర్‌టిసి జెఎసి చైర్మన్ ఈదురు వెంకన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2017 వేతన సవరణ ఇచ్చారని, కానీ ఆ వేతన సవరణకు సంబంధించిన ఎరియర్స్ నేటివరకు చెల్లింపు కాలేదన్నారు. వేతన సవరణలో జరగాల్సిన అలవెన్స్‌లు, ఫ్రింజ్ బెనిఫిట్స్ పెంచకపోవడం చాలా విచారకరమన్నారు. పాత అలవెన్స్‌లే ఇవ్వటం వలన ఆర్‌టిసి కార్మికులకు ఆర్థిక నష్టం జరిగిందని, తరువాయి 12లో

## బకాయిల్లో సగం చెల్లించండి
రాష్ట్రానికి హైకోర్టు ఆదేశం

ప్రజాపక్షం/హైదరాబాద్



మిషన్ భగీరథ పనులకు సంబంధించి ఎన్‌సీసీ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన బిల్లుల్లో కనీసం 50 శాతం మొత్తాన్ని ఈనెల 26లోగా చెల్లించాలని రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ సుల్తానియాకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. చెల్లింపులు జరగకపోతే ఈనెల 30న కోర్టుకు వ్యక్తిగతంగా హాజరుకావాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి చేవెళ్ల, వికారాబాద్, పరిగి, తాండూరు, మహేశ్వరం నియోజకవర్గాలకు మిషన్ భగీరథ కింద చేపట్టిన తాగునీటి పథకాల నిర్మాణం, నిర్వహణ పనులకు సంబంధించిన రూ.180.17 కోట్ల బిల్లులు చెల్లించలేదని ఎన్‌సీసీ లిమిటెడ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ టి.మాధవీ దేవి విచారణ జరిపి ఈ ఆదేశాలు ఇచ్చారు.

# దాడులు.. ప్రతిదాడులు..



అట్టుడుకుతున్న పశ్చిమాసియా

**వాషింగ్టన్:** అమెరికా–ఇరాన్ యుద్ధం మరింత తీవ్ర రూపం దాలుస్తోంది. ఒకవైపు అమెరికా, ఇజ్రాయెల్ దాడులు ఇరాన్‌పై కొనసాగుతుండగా, మరోవైపు ఇరాన్ కూడా పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలోని నౌకాశ్రయాలు, ఇంధన మౌలిక సదుపాయాలపై ప్రతి దాడులు చేస్తోంది. ఈ యుద్ధ ప్రభావంతో ప్రపంచ మార్కెట్‌లో చమురు ధరలు మళ్లీ బ్యారెల్‌కు 100 డాలర్లకు పైగా పెరిగాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై దాడులు కొనసాగిస్తామని, పని పూర్తయ్యే వరకు ఆగబోమని ప్రకటించారు. ఇటీవలే తమ లక్ష్యాలను నెరవేరాయన్న ట్రంప్ హఠాత్తుగా ఇంకా చేయాల్సింది మిగిలే ఉందంటూ, యుద్ధం నిలిచిపోయే అవకాశాలు లేవని పరోక్షంగా పేర్కొన్నారు. కాగా, యుద్ధం మొదటి వారంలోనే అమెరికాకు సుమారు 11.3 బిలియన్ డాలర్లు ఖర్చయినట్లు పెంటగాన్ తెలిపింది. ఐక్యరాజ్యసమితి శరణార్థుల సంస్థ అంచనా ప్రకారం, ఇరాన్‌లో సుమారు 32 లక్షల మంది ప్రజలు తమ ఇళ్లను విడిచి వెళ్లాల్సి వచ్చింది. మరోవైపు లెబనాన్‌లో ఇజ్రాయెల్ సైన్యం హెజ్బొల్లాకు సంబంధించిన భవనాలను ధ్వంసం చేయడంతో సుమారు 8 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. యుద్ధంలో ఇప్పటివరకు లెబనాన్‌లో 600 మందికి పైగా, ఇరాన్‌లో 1,300 మందికి పైగా మరణించారు. ఇజ్రాయెల్‌లో కూడా కొంత మంది ప్రాణాలు కోల్పోయారు. అమెరికా సైనికులలో కూడా కనీసం ఏడుగురు మరణించినట్లు సమాచారం. ఇక సౌదీ అరేబియాలో పరిస్థితి కూడా ఉద్రిక్తంగా ఉంది. దేశ రక్షణ శాఖ ప్రకారం తరువాయి 12లో

## భారీ జిఎస్‌టి కుంభకోణం
నకిలీ ఇన్వాయిస్‌లతో రూ.84.15 కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసం – వ్యాపారి అరెస్ట్

ప్రజాపక్షం/హైదరాబాద్
తెలంగాణలో భారీ జిఎస్‌టి కుంభకోణం వెలుగులోకి వచ్చింది. నకిలీ ఇన్వాయిస్‌ల ద్వారా ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయల నష్టం కలిగించిన కేసులో హైదరాబాద్‌కు చెందిన వ్యాపారిని రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ అధికారులు అరెస్ట్ చేశారు. అధికారుల వివరాల ప్రకారం, ఎస్‌కెజి ట్రేడింగ్ కంపెనీ యజమాని సందీప్‌కుమార్ గోయల్ అసలు సరుకు సరఫరా చేయకుండా కేవలం కాగితాలపై నకిలీ ఇన్వాయిస్‌లు సృష్టించి భారీగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటిసి) పొందినట్లు దర్యాప్తులో తేలింది. ఈ విధంగా మొత్తం రూ.84.15 కోట్ల మేరకు పన్ను మినహాయింపులు పొందుతూ తరువాయి 2లో

## కామ్రేడ్ కొండిగారి రాములు కన్నుమూత
ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యేకు సిపిఐ నాయకుల ఘన నివాళి





03

## ఇరాక్‌లో కూలిన
# అమెరికా విమానం



**వాషింగ్టన్ :** అమెరికా సైన్యానికి చెందిన ఒక ఇంధన సరఫరా విమానం బోయింగ్ కెసి 135 స్ట్రాటోటాంకర్ ఇరాక్‌లో కూలిపోయింది. ఈ విషయం గురించి యునైటెడ్ స్టేట్స్ సెంట్రల్ కమాండ్ (సిఇఎన్‌టిసిఒఎం) అధికారికంగా ప్రకటించింది. ఈ విమానం ఇరాన్‌పై జరుగుతున్న సైనిక చర్యల్లో భాగంగా పనిచేస్తోంది. ప్రాథమిక సమాచారం ప్రకారం, ఈ ఘటన పశ్చిమ ఇరాక్‌లో చోటు చేసుకుంది. రెండు విమానాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొనగా, వాటిలో ఒకటి సురక్షితంగా ల్యాండ్ అయింది. మరో విమానం మాత్రం కూలిపోయింది. ఆ విమానంలో కనీసం ఐదుగురు సిబ్బంది ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. అయితే ఎవరైనా మరణించారా లేదా గాయపడ్డారా అనే విషయం ఇంకా స్పష్టంగా తెలియలేదు. సైన్యం ఇచ్చిన సమాచారం ప్రకారం, ఈ ప్రమాదం శత్రు దాడి వల్ల లేదా తమ సైన్యం పొరపాటుగా చేసిన కాల్పుల వల్ల జరగలేదు. ఇది యుద్ధ చర్యల సమయంలో జరిగిన విమాన ప్రమాదంగా భావిస్తున్నారు. ఈ విమానం అమెరికా వైమానిక దళానికి చాలా కాలంగా ఉపయోగంలో ఉన్న ట్యాంకర్ విమానాల్లో ఒకటి. ఇది బోయింగ్ 707 విమాన నమూనా ఆధారంగా తయారైంది. దాదాపు 60 సంవత్సరాలుగా సేవలందిస్తోంది. దీని ప్రధాన పని గాల్లోనే యుద్ధ విమానాలకు ఇంధనం నింపడం. ఇరాన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత అమెరికా సైన్యానికి ఇది నాలుగో విమాన ప్రమాదం. గత వారం ఎఫ్15ఇ స్ట్రయిక్ ఈగిల్ యుద్ధవిమానాలు మూడు పొరపాటున మిత్రదేశమైన కువైట్ జరిపిన కాల్పుల్లో కూలిపోయాయి. అయితే ఆ ఘటనలో ఆరు మంది పైలట్లు సురక్షితంగా బయటపడ్డారు. ఇప్పటివరకు ఈ యుద్ధంలో అమెరికాకు కూడా నష్టాలు జరిగాయి. పెంటగాన్ సమాచారం ప్రకారం, కనీసం ఏడుగురు అమెరికా సైనికులు మరణించగా సుమారు 140 మంది గాయపడ్డారు. వీరిలో కొందరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ దాడులు ప్రారంభమైన తర్వాత పరిస్థితి మరింత తీవ్రమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ఈ యుద్ధం కొనసాగితే ఇంకా ప్రాణనష్టం జరిగే అవకాశముందని ఇప్పటికే ప్రకటించారు. కాగా, ప్రస్తుతం తాజా విమాన ప్రమాదంపై దర్యాప్తు కొనసాగుతోంది

# విస్తరిస్తున్న ఇరాన్ యుద్ధం!

**దుబాయ్:** ఇరాన్ యుద్ధం మరింత విస్తరిస్తున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర హెచ్చరికలు జారీ చేయడం ఇందుకు ప్రధాన కారణం. ఇదే సమయంలో, గల్ఫ్ ప్రాంతంలోని అనేక దేశాలపై ఇరాన్ డ్రోన్ దాడులు జరిపిందని సమాచారం. ఇరాన్ శుక్రవారం ఉదయం సౌదీ అరేబియాపై డజన్ల కొద్దీ డ్రోన్లతో విరుచుకుపడింది. సౌదీ అధికారులు వాటిలో సుమారు 50 డ్రోన్లను కూల్చివేసినట్లు తెలిపారు. అలాగే ఒమాన్‌లోని సోహార్ పరిశ్రమ ప్రాంతంలో రెండు డ్రోన్లు పడిపోవడంతో ఇద్దరు మరణించారు. దుబాయ్‌లో కూడా దాడుల ప్రమాదాన్ని సూచించే అలారం సైరన్లు మోగాయి. దుబాయ్ శివార్లలోని ఒక పరిశ్రమ ప్రాంతంలో మంటలు చెలరేగాయి. కూల్చివేసిన డ్రోన్ అవశేషాలు ఢీకొనడంతో దుబాయ్ ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సెంటర్ భవనాన్ని కొంత నష్టం జరిగింది. ఈ ప్రాంతం అంతర్జాతీయ బ్యాంకులు, పెట్టుబడి సంస్థలు ఉన్న కీలక ఆర్థిక కేంద్రం. ఇక మధ్య ప్రాచ్యంలో యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చింది. ఇజ్రాయెల్ ఉత్తర ప్రాంతంలో హెజ్బొల్లా రాకెట్లతో దాడిఉ చేసింది. ఈ ఘటనలో దాదాపు 60 మంది గాయపడ్డారు. అదే సమయంలో బీరూట్‌లో ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో ఒకరు మరణించారు. ఈ దాడుల మధ్య ఆయతుల్లా మొజ్తాబా ఖమేనీ గల్ఫ్ దేశాలకు హెచ్చరికలు జారీ చేశారు. అమెరికా సైనిక స్థావరాలను తమ దేశాల్లో నిల్వ చేయవద్దని, లేకపోతే ఇరాన్ ప్రతీకారం తప్పదని స్పష్టం చేశారు. ఈ పరిణామాలకు ప్రతిస్పందనగా ట్రంప్ సోషల్ మీడియాలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికా ఇప్పటికే ఇరాన్‌పై వేల సంఖ్యలో లక్ష్యాలను ధ్వంసం చేసిందని, ఇంకా భారీ ప్రతీకారం ఉండబోతుందని హెచ్చరించారు. ఇలావుంటే, యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి మార్గాన్ని ఇరాన్ అడ్డుకుంటుండటంతో అంతర్జాతీయ చమురు ధరలు భారీగా పెరిగాయి. ఈ ఈ యుద్ధం కేవలం ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య పరిమితం కాకుండా గల్ఫ్ దేశాలు, యూరోప్ సైనిక బలగాలు కూడా ఇందులో చిక్కుకునే పరిస్థితి కనిపిస్తోంది. దీంతో మధ్యప్రాచ్యంలో పెద్ద ప్రాంతీయ యుద్ధం ప్రమాదం పెరుగుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## యూదుల ప్రార్థనా మందిరంపై దాడి
### మిచిగన్ రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితులు

**మిచిగన్:** అమెరికాలోని మిచిగన్ రాష్ట్రంలో ఒక సైనాగాగ్ (యూదుల ప్రార్థనా మందిరం)పై దాడి జరిగింది. తుపాకీతో వచ్చిన ఒక వ్యక్తి తన కారును నేరుగా భవనంలోకి ఢీకొట్టడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటన వెస్ట్ బ్లూమ్‌ఫీల్డ్ టౌన్‌షిప్‌లో చోటు చేసుకుంది. అక్కడి ప్రముఖ యూదుల ప్రార్థనా మందిరం 'టెంపుల్ ఇజ్రాయెల్'లోకి ఒక వ్యక్తి చొరబడ్డాడు. కారులో వచ్చి, సైనాగాగ్ ప్రధాన ద్వారాలను ఢీకొట్టి లోపలికి వెళ్లాడు. కారు హాల్‌లోకి ప్రవేశించిన వెంటనే మంటలు చెలరేగాయి. భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి కాల్పులు జరిపారు. చివరకు ఆ దాడి చేసిన వ్యక్తి తన కారులోనే మృతిచెందాడు. ఈ ఘటనలో సైనాగాగ్‌లో ఉన్న సిబ్బంది లేదా అక్కడ చదువుతున్న చిన్నారులకు ఎలాంటి గాయాలు కాలేదు. అక్కడ ఉన్న బాలల కేంద్రంలో సుమారు 140 మంది పిల్లలు ఉన్నారు. వారిని ఉపాధ్యాయులు ప్రశాంతంగా ఉంచి సురక్షితంగా బయటకు తరలించారు. ఈ సంఘటనను భయంకరమైన దాడిగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ అభివర్ణించారు. కాగా, దాడి చేసిన వ్యక్తిని లెబనాన్‌లో జన్మించిన ఐమన్ మ హమ్మ ఘజాలీగా పోలీస్ అధికారులు గుర్తించారు. వారి అందించిన సమాచారం ప్రకారం, అతను గతంలో అమెరికా సైన్యంలోని నేషనల్ గార్డ్‌లో సభ్యుడిగా పనిచేశాడు. 2016లో అతను ఇస్లామిక్ స్టేట్ (ఐసిస్)కు మద్దతు ఇవ్వడానికి ప్రయత్నించిన కేసులో దోషిగా ఒప్పుకొని శిక్ష అనుభవించాడు. ఆ కేసులో అతనికి 11 సంవత్సరాల జైలు శిక్ష పడింది. 2024 డిసెంబరులో అతను జైలు నుంచి విడుదలయ్యాడు.




ఇరాన్‌పై యుద్ధానికి వ్యతిరేకంగా అమెరికాలోని పలు రాష్ట్రాల్లో నిరసన జ్వాలలు ఎగసిపడుతున్నాయి. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై యుద్ధం ప్రకటించిన అధ్యక్షుడు ట్రంప్‌కు వ్యతిరేకంగా వేలాది మంది ప్రజలు 'యుద్ధం వద్దు' అని ప్లకార్డులు పట్టుకొని ర్యాలీలు నిర్వహిస్తున్నారు. నిరసన ప్రదర్శనలు చేస్తున్నారు.

## టెహ్రాన్‌లో భారీ పేలుడు



**దుబాయ్:** ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో భారీ పేలుడు చోటుచేసుకున్నట్లు ప్రభుత్వ టెలివిజన్ వెల్లడించింది. ఈ ఘటన నగరంలోని ప్రముఖ ప్రదేశమైన ఫిర్దౌసీ స్క్వేర్ వద్ద జరిగింది. ఆ సమయంలో అక్కడ వేలాది మంది ప్రజలు, ప్రతి సంవత్సరం మాదిరిగానే 'కుద్స్ డే' ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. కుద్స్ డే రోజును సాధారణంగా పాలస్తీనా ప్రజలకు మద్దతు ప్రకటించే కార్యక్రమంగా ఇరాన్‌లో పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహిస్తారు. ఫిర్దౌసీ స్క్వేర్ ప్రాంతం యూనివర్సిటీ ఆఫ్ టెహ్రాన్ సమీపంలోని ఎంగెలాబ్ వీధికి దగ్గరగా ఉండటం వల్ల ఆ ప్రాంతం ఈ ర్యాలీల ప్రధాన కేంద్రంగా మారింది. కాగా, అక్కడ తాజాగా జరిగిన పేలుడుకు గల కారణం వెంటనే స్పష్టంగా తెలియలేదు. కానీ, పేలుడు జరగడానికి కొద్ది సమయం ముందు ఆ ప్రాంతంపై దాడి చేసే అవకాశం ఉందని ఇజ్రాయెల్ హెచ్చరించినట్లు సమాచారం. అదే సమయంలో టెహ్రాన్ చుట్టుపక్కల ప్రాంతాల్లో తీవ్ర వైమానిక దాడులు కూడా కొనసాగుతున్నాయి. ఈ దాడులు జరుగుతున్నప్పటికీ వేలాది మంది ప్రజలు ర్యాలీల్లో పాల్గొన్నారు. వారు ఇజ్రాయెల్, అమెరికా వ్యతిరేక నినాదాలు చేస్తూ వీధుల్లోకి వచ్చారు. యుద్ధ పరిస్థితుల్లో కూడా ఈ ప్రదర్శనలు ఆగకపోవడం, ఇరాన్‌లో ఉన్న రాజకీయ, భావోద్వేగ వాతావరణాన్ని చూపుతోంది. అయితే ఈ ఘటనకు అసలు కారణం ఏమిటి అనే విషయం ఇంకా స్పష్టంగా తెలియలేదు. ఇది వైమానిక దాడి ఫలితమా, లేక ఇతర కారణాల వల్ల జరిగిన పేలుడా అనే దానిపై అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం టెహ్రాన్ నగరంలో భద్రతా పరిస్థితులు అత్యంత ఉద్రిక్తంగా ఉన్నాయని సమాచారం.

## ఇరాన్ నాయకుల సందేశాలు ప్రసారం చేస్తారా?
### సిఎన్‌ఎన్‌పై అమెరికా ప్రభుత్వ ఆగ్రహం




**వాషింగ్టన్:** అమెరికా–ఇరాన్ యుద్ధ ఉద్రిక్తతల మధ్య మీడియా పాత్రపై కొత్త వివాదం మొదలైంది. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం, ప్రముఖ వార్తా ఛానల్ సిఎన్‌ఎన్‌పై తీవ్ర విమర్శలు చేసింది. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ చేసిన ప్రసంగంలోని ఒక భాగాన్ని సిఎన్‌ఎన్ ప్రసారం చేయడమే ఇందుకు కారణం. ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ ఒక వైమానిక దాడిలో మరణించిన తర్వాత, ఆయన స్థానంలో మోజ్తబా ఖమేనీ బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన చేసిన తొలి ప్రజా సందేశంలో అమెరికా దాడులను తీవ్రంగా విమర్శిస్తూ ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటించారు. ఈ సందేశంలో కొంత భాగాన్ని సిఎన్ఎస్ ప్రసారం చేసింది. దీనిపై వైట్ హౌస్ తీవ్రంగా స్పందించింది. ఇరాన్ ప్రభుత్వ టివి ప్రసారాన్ని నాలుగు నిమిషాల పాటు ఆపకుండా ప్రసారం చేయడం తప్పని సోషల్ మీడియాలో విమర్శించింది. సిఎన్‌ఎన్‌పై అమెరికా ప్రభుత్వం ఈ విధంగా స్పందించడం ఇదే మొదటిసారి కాదు. రెండు రోజుల ముందు కూడా ట్రంప్ ప్రభుత్వ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ స్టీవెన్ చెవాంగ్ సిఎన్‌ఎన్‌పై విమర్శలు చేశారు. ఆ ఛానల్ యాంకర్ ఎరిన్ బర్నెట్, మాజీ ఇరాన్ అణు చర్చల ప్రతినిధి హొస్సేన్ మొసవియన్‌తో ఇంటర్వ్యూ చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. ఇరాన్ వాదనలను సిఎన్‌ఎన్ పునరావృతం చేస్తోందని ఆరోపించారు. అయితే సిఎన్‌ఎన్ తమ చర్యను సమర్థించుకుంది. యుద్ధ పరిస్థితుల్లో ప్రత్యర్థి దేశ నాయకులు ఏమి చెబుతున్నారో తెలుసుకోవడం ప్రజలకు అవసరమని తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు యుద్ధం ఎటువైపు సాగుతుందో అర్థం కావడానికి ఈ సమాచారానికి వార్తా విలువ ఉందని పేర్కొంది. అంతేగాక, అసోసియేటెడ్ ప్రెస్, ది న్యూయార్క్ టైమ్స్ వంటి ఇతర మీడియా సంస్థలు కూడా ఖమేనీ వ్యాఖ్యలను ప్రచురించాయని గుర్తుచేసింది. కాగా, ఈ సంఘటన, యుద్ధ సమయంలో జర్నలిజం పాత్ర ఏమిటి? అనే ఒక పెద్ద ప్రశ్నను తెరపైకి తెచ్చింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ రెండింటి మధ్య సమతౌల్యం పాటించాల్సిన క్లిష్ట బాధ్యతను మీడియా ఎదుర్కొంటోంది.

## హెచ్‌సిఎ నిధుల దుర్వినియోగంపై మంత్రి రాజీనామా చేయాలి : టిసిఎ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ క్రికెట్‌లో పెద్ద ఎత్తున నిధుల మళ్లింపు జరిగిందని ఆరోపిస్తూ తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టిసిఎ) సంచలన ఆరోపణలు చేసింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ)తో పాటు మంత్రి జి.వివేక్‌ల మధ్య సంబంధం ఉందని పేర్కొంటూ, క్రికెట్ నిధుల వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరపాలని డిమాండ్ టిసిఎ చేసింది. టిసిఎ ప్రధాన కార్యదర్శి ధర్మా గురువారెడ్డి శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో, జిల్లాల్లో క్రికెట్ మౌలిక సదుపాయాల కోసం రూ.64 కోట్లు ఖర్చు చేస్తానని మంత్రి చేసిన వ్యాఖ్యలు ఆ డబ్బు అక్రమంగా తీసుకున్నట్టు పరో క్ష అంగీకారమేనని ఆరోపించారు. క్రికెట్ అభివృద్ధి కోసం బిసిసిఐ ఇచ్చిన నిధులను రాజకీయ విరాళాలుగా చూపలేమని స్పష్టం చేశారు.ఈ మేరకు మంత్రి జి.వివేక్‌పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విచారణ పూర్తయ్యే వరకు ఆయన రాజీనామా చేయాలని ఆయ న డిమాండ్ చేశారు.

**రూ.64 కోట్లు తిరిగి ఇవ్వాలని డిమాండ్**

హెచ్‌సిఎ నుంచి తీసుకున్నట్లు ఆరోపిస్తున్న రూ.64 కోట్లను వెంటనే తిరిగి సంస్థ ఖా తాలో జమ చేయాలని టిసిఎ డి మాండ్ చేసింది. అనంతరం ఆ నిధులను బిసిసిఐ పర్యవేక్షణలో పారదర్శకంగా జిల్లాల క్రికెట్ అభివృద్ధికి వినియోగించాలన్నారు. మొదట డబ్బు తిరిగి ఇవ్వాలి, తరువాత అభివృద్ధి గురించి మా ట్లాడాలని ఆయన పేర్కొన్నారు.

**ఆర్బిట్రేషన్ కేసులో రూ.69 కోట్ల నష్టం**

విశాఖ ఇండస్ట్రీ, హెచ్‌సిఎ మధ్య జరిగిన ఆర్బిట్రేషన్ కేసు ఉద్దేశపూర్వకంగా తప్పుగా నిర్వహించబడిందని ఆయన ఆరోపించారు. దీని వల్ల క్రికెట్ అభివృద్ధి కోసం వినియోగించాల్సిన సుమారు రూ.69 కోట్ల నష్టం జరిగిందని తెలిపారు. ఈ విషయాన్ని సుప్రీంకోర్టు నియమించిన కమిటీలైన జస్టిస్ ఎన్.ఎ.కక్రూ, జస్టిస్ ఎల్.నాగేశ్వరరావు తమ నివేదికల్లో ప్రస్తావించారని ఆయన పేర్కొన్నారు. సంస్కరణలు అమలు చేయాలని సూచించినప్పటికీ హెచ్‌సిఎ వాటిని కోర్టులోనే సవాలు చేసిందని విమర్శించారు. అలాగే బిసిసిఐ నిబంధనలకు విరుద్ధంగా హెచ్‌సిఎ అనుమతి లేని టీ20 లీగ్ నిర్వహించిందని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారం ప్రస్తుతం హైకోర్టులో విచారణలో ఉందని తెలిపారు.

## భవిష్యత్ తరాలకోసమే

(మొదటి పేజీ తరువాయి)

(ఎంఆర్‌డిసిఎల్) ఎం.డి నర్సింహారెడ్డి పవర్ పాయింట్ ప్రజెంషన్ ద్వారా వివరించారు. అనంతరం సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పదేళ్లు రాష్ట్రాన్ని పరిపాలించిన వాళ్లు ఎందుకు మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటున్నారన్నారు. అభివృద్ధిని అడ్డుకోవడం సమస్యకు పరిష్కారం కాదని, ఎందుకు అడ్డుకుంటున్నారో కారణం చెప్పాలన్నారు. పాలకులు మారినా నగర అభివృద్ధి ఆగలేదని, 1994 నుంచి ఇప్పటి వరకు పరిపాలనలో పాలసీ పెరాలసిస్ ఎప్పుడూ రాలేదని, మంచి పాలసీలను తమ ప్రభుత్వం కూడా కొనసాగిస్తోందని వివరించారు. మూసా, ఈసా నదుల సంగమం వద్ద మహాత్మా గాంధీ ఆనాడు అస్థికలు కలిపారని, అంతటి చరిత్ర ఉన్న బాపూ ఘాట్‌ను ఎంతమంది పర్యాటకులు సందర్శిస్తున్నారని ప్రశ్నించారు. కాలుష్యంతో మూసీ నది విషతుల్యంగా మారిందని, మానవ తప్పిదాలతో నల్లగొండ జిల్లా ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**అడ్డుకునేవారు 'మూసీ' వద్ద మూడునెలలు ఉండండి**

మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకుంటున్న వారు తమ కుటుంబ సభ్యులతో కలిసి మూడు నెలల పాటు మూసీ పరీవాహక ప్రాంతంలో నివసించగలరా? అని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అలా నివాసం ఉంటానంటే వారికి అన్ని సౌకర్యాలతో కూడిన కంటైనర్ హౌస్‌ను నిర్మించి ఇస్తామన్నారు. మూసీకి, హైదరాబాద్ నగరానికి ఎంతో గొప్ప చరిత్ర ఉందని, రాజకీయ ప్రయోజనాల కోసం ఆ చరిత్రను కాలగర్భంలో కలిపేద్దామా?, లేదా మూసీనదితో పాటు హైదరాబాద్ నగరాన్ని పునరుజీవింపజేసుకుందామా అని ప్రశ్నించారు. మూసీ పునరుజ్జీవనం అంటే తమ సంస్కృతిని, చరిత్రను కాపాడుకోవడమన్నారు. మూసీ పునరుజ్జీవం జరిగితే కాంగ్రెస్‌కు, రేవంత్ రెడ్డికి మంచి పేరు వస్తుందని, తద్వారా వారికి అధికారం అనేది ఒక కల గానే మిగులుతుందనే ఉద్దేశంతోనే ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని సిఎం అన్నారు. అందుకే వారి కడుపులో కుళ్ళు, మాటల్లో విషం, చూపుల్లో పగతో ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకోవాలని చూస్తున్నారన్నారు.

**పేదల పట్ల శత్రుత్వంగా ఎందుకు ఉంటాం?**

జన ఆందోళన్ సంఘంతో డిప్యూటీ సిఎం మాట్లాడారని, నిర్వాసితులకు తమ ప్రభుత్వం ఇండ్లు నిర్మించే ప్రయత్నం చేస్తోందని వారికి వివరించినట్లు సిఎం తెలిపారు. పేదలకు మేలు చేయడానికే తమ ప్రభుత్వం ఉందన్నారు. తాము పేదలతో ఎందుకు శత్రుత్వంగా ఉంటామని, వారు ఎన్నుకుంటేనే తాను సిఎం అయ్యానన్నారు. తనకు మరోసారి సిఎం కావాలని, కాంగ్రెస్ మరోసారి అధికారంలోనికి రావాలనే ఆలోచనఉండదా?, పేద వర్గాలతో శత్రుత్వం పెంచుకుంటే అధికారంలోనికి తిరిగి వస్తామా? అని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వం రియల్ ఎస్టేట్, పర్యాటకం అభివృద్ధి చేస్తే తప్పు ఏముందని ప్రశ్నించారు. ప్రపంచమంతా హైదరాబాద్ వైపు చూస్తోందన్నారు. యుద్ధం నేపథ్యంలో దుబాయిలో ఉండే తెలంగాణ వారు తిరిగి హైదరాబాద్‌కు వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్యపద్మ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇ.టి నర్సింహ, ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం, సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లితో పాటు ఎంఐఎం, కాంగ్రెస్ ఎంఎల్‌ఎలు, ఎంపిలు, మేధావులు, పర్యావరణ నిపుణులు, అర్బన్ ప్లానర్లు, ఆర్కిటెక్టులు, వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధులు కూడా హాజరయ్యారు. కాగా ఈ సమావేశంలో మూసీ నది పునరుజ్జీవనం,రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదిత ప్రణాళికలను ఆవిష్కరించారు.

**'మూసీ' నిర్వాసితులు అభివృద్ధి చెందొద్దా..?**

ఇప్పటికే ఎఐ రాకతో వైట్ కాలర్స్ ఉద్యోగాలు పోతున్నాయని,అలాంటిది పేదలకు సరైన మౌలిక వసతులు కల్పించి, వారికి బ్లూ కాలర్ జాబ్స్‌ను సృష్టించొద్దా?, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించొద్దా?, 'మూసీ' వద్ద పర్యాటక అభివృద్ధి , నైట్ ఎకానమి అభివృద్ధి జరుగొద్దా అని సిఎం ప్రశ్నించారు. అభివృద్ధిని అడ్డుకుని ఇంకా వెనక్కి రాతి యుగాల వైపు వెళ్ళిపోదామాఅని నిలదీశారు. బ్యూటిఫికేషన్,లూటిఫికేషన్ అని కొందరు మాట్లాడుతున్నారని,రూ 5 వేల కోట్లతో గాంధీ విగ్రహం అంటూ సొంత తెలివి ప్రదర్శిస్తున్నారని సిఎం మండిపడ్డారు. లోకకళ్యాణం కోసం చేసే పనులకు సహకరించకపోయినప్పటికీ అడ్డుకునే ప్రయత్నం చేయవద్దని సూచించారు.

## సమాధానాలు సమర్పించాలి: సిఎస్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఈ నెల 16 నుండి అసెం బ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్నందున ఇప్పటి వరకు వచ్చిన ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలు వెంటనే సమర్పించాలని అన్ని విభాగాల ఉన్నతాధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావు ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న ప్రశ్నలకు రావాల్సిన సమాధానాలు, సమావేశాల నిర్వహణ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శులతో సిఎస్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ శాసన మండలి, శాసనసభ సమావేశాల నేపథ్యంలో సభ్యులు అడిగిన ప్రశ్నలన్నింటికీ ఈ నెల 14లోగా సమాధానాలు పంపించాలన్నారు. ప్రధానంగా, నీటిపారుదల, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్ పరిపాలన, ఇంధనశాఖ, రెవెన్యూ తదితర శాఖలకు సంబంధించి అధికంగా ప్రశ్నలున్నాయని, వీటన్నింటికీ వెంటనే సమాధానాలు పంపాలన్నారు. బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమవుతాయన్నారు. బడ్జెట్ సమావేశాల నిర్వహణపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. టెలీ కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆవిష్కరణలు, పెట్టుబడులకు
# 'గ్లోబల్ హబ్'గా హైదరాబాద్
### మంత్రి శ్రీధర్ బాబు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దామని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాలతో పాటు ఫార్మా, డిఫెన్స్, ఏవియేషన్ పరిశ్రమలకు కూడా నగరం కీలక వేదికగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆవిష్కరణలకు, పెట్టుబడులకు గ్లోబల్ హబ్‌గా ఎదుగుతోందని చెప్పారు. బ్రిక్స్ దేశాల్లో పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడులకు అనువైన వాతావరణం, ఆధునిక సాంకేతికతల ప్రభావంపై అధ్యయనం చేయడానికి విచ్చేసిన జర్మన్ ప్రతినిధి బృందం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును కలిసింది. 'గ్లోబల్ బ్రిడ్జెస్' అనే అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. తెలంగాణలో ఉన్న పారిశ్రామిక అవకాశాలు, అంతర్జాతీయ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై మంత్రి వారితో చర్చించారు. మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా సవాళ్లను ఎదుర్కొనేందుకు వినూత్న విధానాలను అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే ముందంజలో ఉందని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు తెలిపారు. పరిశ్రమలకు నిరంతర విద్యుత్ సరఫరా, నీటి లభ్యతలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రభుత్వాల మార్పుతో సంబంధం లేకుండా మెరుగైన పారిశ్రామిక విధానాలను కొనసాగిస్తూ పరిశ్రమలకు స్థిరత్వాన్ని కల్పిస్తున్నామని వివరించారు. భౌగోళికంగా భారతదేశం నడిబొడ్డున ఉన్న హైదరాబాద్ ఏడాది పొడవునా ఆహ్లాదకర వాతావరణం, విభిన్న సంస్కృతుల సమ్మేళనంతో కూడిన కాస్మోపాలిటన్ జీవనశైలితో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే వారికి 'సొంత ఊరు' అనే భావన కలిగిస్తోందని మంత్రి పేర్కొన్నారు. నగరం దక్షిణ భాగంలో ప్రతిష్ఠాత్మక 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టు వేగంగా రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఇందులో భాగంగా ఏర్పాటవుతున్న ఎఐ సిటీ, నెట్ జీరో సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వంటి ప్రాజెక్టులు రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని అన్నా రు. తెలంగాణలో అపారమైన మానవ వనరులు, టాలెంట్ పూల్ అందుబాటులో ఉండటంతో పరిశ్రమలకు నిపుణుల కొరత తలెత్తే సమస్యే ఉండదని స్పష్టం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

ఈ సమావేశంలో జర్మన్ ప్రతినిధి బృందం సభ్యులు డా.స్టెఫాన్ ట్రేగర్, డా.క్రిస్టియన్ అల్టెన్ హోఫెన్, ఫ్రాంక్ బీర్ హోస్ట్, అలెగ్జాండర్ వాన్ క్రామ్, మాల్టె హోఫ్ ఫీల్డ్ ఫిలిప్ మేయర్ హోఫర్, మ్యాక్స్ మిల్లన్ వ్యాన్ లెయర్ తదిరులు పాల్గొన్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి కూడా హాజరయ్యారు.

## భారీ జిఎస్‌టి కుంభకోణం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వానికి భారీ నష్టం కలిగించినట్లు అధికారులు వెల్లడించారు.

**నకిలీ లావాదేవీలతో మోసం**

కమర్షియల్ ట్యాక్సెస్ శాఖకు వచ్చిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా అధికారులు లావాదేవీలను పరిశీలించారు. సరుకుల అసలు సరఫరా లేకుండానే ఇన్వాయిస్‌లు జారీ చేసి వాటి ఆధారంగా ఐటిసి క్లెయిమ్ చేసినట్లు గుర్తించారు. ఈ నకిలీ లావాదేవీల ద్వారా పెద్ద మొత్తంలో పన్ను మినహాయింపులు పొందినట్లు విచారణలో బయటపడింది. దర్యాప్తులో గోయల్ మరికొన్ని సంస్థల పేర్లతో కూడా ఇదే తరహా మోసాలకు పాల్పడ్డాడని అధికారులు తెలిపారు. హెచ్‌ఎఫ్‌సి స్టీల్ ట్యూబ్స్, వాల్యూ విజయ్ ఇండస్ట్రీయల్ నీడ్ ఎల్‌ఎల్‌పి సంస్థల పేర్లతో కూడా సరుకులు అందుకోకుండా ఐటిసి క్లెయిమ్ చేసినట్లు అధికారులు గుర్తించారు. దీంతో సంబంధిత సంస్థల జిఎస్‌టి రిజిస్ట్రేషన్లను రద్దు చేశారు.ఈ అక్రమాలపై కేసు నమోదు చేసి సందీప్ కుమార్ గోయల్‌ను అధికారులు అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం అతడిని జ్యుడీషియల్ కస్టడీకి పంపినట్లు అధికారులు తెలిపారు.ఈ కేసులో మరికొందరు వ్యక్తులు లేదా సంస్థల ప్రమేయం ఉందా అనే కోణంలో అధికారులు దర్యాప్తును కొనసాగిస్తున్నారు. నకిలీ ఇన్వాయిస్‌లు, ఫేక్ ఐటిసి క్లెయిమ్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామని వాణిజ్య పన్నుల శాఖ స్పష్టం చేసింది.

## నేటి నుంచి టెన్త్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

ఉండబోదని పాఠశాల విద్యాశాఖ సూచించింది. శనివారం ప్రారంభంకానున్న పరీక్షలు ఏప్రిల్ 16వ తేదీన ముగియనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 2,676 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలకు మొత్తం 5,28,239 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఇందులో రెగ్యులర్ విద్యార్థులు 5,17,727 మంది, ఒకసారి ఫెయిల్ అయిన వారు 10,512 మంది ఉండగా, ప్రభుత్వ పాఠశాల నుంచి 2,07,573 మంది, సంక్షేమ పాఠశాలల నుంచి 60,139 మంది, ప్రైవేట్ పాఠశాలల నుంచి 2,50,015 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల్లో ఎటువంటి కాపీయింగ్ జరగకుండా ఉండేందుకు 144 ఫ్లయింగ్ స్క్వాడ్లను, వాటితో పాటు సిట్టింగ్ స్క్వాడ్లను కూడా నియమించారు. పరీక్ష కేంద్రంలోనికి ఫోన్లను, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతిచించబోమని ఇది వరకే విద్యాశాఖ వెల్లడించింది.

**ఆందోళన..ఒత్తిడి వద్దు : సిఎం రేవంత్ రెడ్డి**

రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలకు హాజరుకాబోతున్న లక్షలాది మంది విద్యార్థులకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తుకు తొలిమెట్టుగా ఈ పరీక్షలను ప్రతి విద్యార్థి ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని కోరారు. భయం, ఆందోళన, ఒత్తిడి లేకుండా ప్రశాంతమైన మనసుతో పరీక్షలు రాస్తే, తప్పకుండా మంచి ఫలితాలు సాధించవచ్చని, విద్యార్థులలో ఉన్న ప్రతిభను నమ్ముకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సిఎం విద్యార్థులకు పిలుపునిచ్చారు. పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయిన నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసి ఉజ్వలమైన భవిష్యత్తుకు ముందడుగు వేయాలని ఆయన ఆకాంక్షించారు.

**ప్రశాతంగా పరీక్షలు రాయండి: మహేష్ కుమార్ గౌడ్**

పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పదవ తరగతి పరీక్షలు ప్రతి విద్యార్థి విద్యా ప్రస్థానంలో కీలకమైన మైలురాయిగా అభివర్ణించారు. భయం, ఆందోళనలకు లోనుకాకుండా ధైర్యం, ఆత్మవిశ్వాసంతో ప్రశాంతంగా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు.

**పరీక్ష షెడ్యూల్..**

మార్చి 14 ప్రథమ భాషా.
మార్చి 18 సెకండ్ లాంగ్వేజ్.
మార్చి 23 థర్డ్ లాంగ్వేజ్
మార్చి 28 గణితం.
ఏప్రిల్ 2 సైన్సు పార్ట్1 ఫిజిక్స్
ఏప్రిల్ 7 బయాలజీ.
ఏప్రిల్ 13 సాంఘిక శాస్త్రం.
ఏప్రిల్ 15 ఒకేషనల్ కోర్సు (వృత్తివిద్యా కోర్సు)
పేపర్1 భాషా పరీక్ష.
ఏప్రిల్ 16 ఒకేషనల్ కోర్సు (వృత్తి విద్యా కోర్సు)
పేపర్2 లాంగ్వేజ్ పరీక్ష.

# ఆందోళనొద్దు

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.రాష్ట్రంలో ఎల్‌పిజి గ్యాస్ సరఫరా అంశంలో గందరగోళ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్‌లోని సచివాలయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లాల కలెక్టర్లు, ఎస్.పిలు, పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో లేని పోనీ అపోహలను సృష్టించి వారిని గందరగోళంలో పడేసే విధంగా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రులకు, విద్యా సంస్థలకు,వృద్ధాశ్రమలకు,ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో గ్యాస్‌ను సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలో 810 ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్టు ఎక్కడా నమోదు కాలేదన్నారు. కృత్రిమంగా గ్యాస్ కొరతను సృష్టించేందుకుసోషల్ మీడియా వేదిక ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజువారిగా 72 శాతం బుకింగ్స్ జరుగుతున్నాయని, అయినప్పటికీ గృహ, విద్యా సంస్థలకు, ఆస్పత్రులకు, వృద్ధాశ్రమలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.

**బ్లాక్ చేస్తే కఠిన చర్యలు :**

అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే, ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించబోదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. తాజగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేసి, మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడినందుకు ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు.ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పిలకు,పోలీస్ కమిషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

**'కంట్రోల్ సెంటర్'..కలెక్టర్ల అధ్యక్షతన ప్రత్యేక కమిటీలు**

రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్ల అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి, రోజువారీ నిల్వల సరఫరా, వాటి పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజులకు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు ఒకసారి ఎల్‌పిజిని బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహ వినియోగ దారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.

# మార్పుకు గెలుపు నాంది పలకాలి

## సమాజ వికాసం కోసం ప్రజాప్రతినిధులు పనిచేయాలి
### శిక్షణా తరగతుల్లో ప్రొ.కోదండరామ్



**ప్రజాపక్షం/ఖమ్మం/భద్రాద్రి కొత్తగూడెం :** ప్రజాస్వామిక పద్ధతుల్లో సాధించిన గెలుపు సమాజ మార్పుకు నాంది పలకాలని ప్రొ.కోదండరామ్ అన్నారు. రాజ్యాంగానికి లోబడి జవాబుదారీ పాలనను అందిస్తూ ప్రజల హక్కులను రక్షించడంతో పాటు పేదరిక నిర్మూలనకు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భారతకమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పక్షాన గెలుపొందిన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఉపసర్పంచుల రెండు రోజుల రాష్ట్రస్థాయి శిక్షణా శిబిరం పాల్వంచ సుగుణా గార్డెన్స్‌లో ప్రారంభమైంది. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ గణేష్ అధ్యక్షవర్గంగా వ్యవహరించిన శిక్షణా తరగతుల్లో కోదండరామ్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులకు ముఖ్యంగా కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులకు రాజకీయ దృక్పథంతో పాటు ప్రత్యేక లక్ష్యం ఉండాలని, కమ్యూనిస్టు ప్రజాప్రతినిధుల పనితీరు ఉద్యమాన్ని నిలబెట్టాలని సూచించారు. ఒకప్పుడు ప్రజాప్రభుత్వాలు ఉండేవి కావని, దేవుని అనుగ్రహం ఉన్న వారు మాత్రమే పాలకులు అవుతారని నమ్మేవారని, కానీ రానురానూ వచ్చిన మార్పుతో దేవునితో సంబంధం లేని మానవతావాదంతో ఒక వ్యవస్థ రూపుదిద్దుకుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం పనిచేసే విధంగా స్థానిక ప్రభుత్వాలు రూపుదిద్దుకున్నాయని కోదండరామ్ తెలిపారు. మనల్ని మనమే పరిపాలించుకునే విధానంతోపాటు అధికారమార్పిడి కూడా ప్రారంభమైందన్నారు. ఓట్లు వేసే అధికారం రావడం, అన్నింటికీ మించి సార్వజనీన వయోజన ఓటు హక్కుతో మార్పులు ప్రారంభమయ్యాయని ఆయన తెలిపారు. రాజ్యాంగానికి లోబడి పాలన జవాబుదారీతనంతో కూడిందై ఉండాలన్నారు. కీలక నిర్ణయాల్లో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడం ద్వారా ఓ మంచిపాలన అందించొచ్చని ఆయన సూచించారు. ప్రజలను భాగస్వామ్యం చేసే ప్రక్రియలో భాగంగానే కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయన్నారు.



1992వ సం.లో వచ్చిన 73,74 రాజ్యాంగ సవరణలు స్థానిక సంస్థలకు కొత్త అధికారాలను తీసుకొచ్చాయని, నేరుగా నిధులు రావడంతో పాటు ఎన్నికల నిర్వహణ తప్పనిసరైందని ఆయన తెలిపారు. గ్రామ పంచాయతీల్లో వ్యత్యాసాలు లేనివిధంగా అందరికీ సమాన హక్కులు కల్పించేందుకు కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. మార్పు తథ్యమని, 1965వ సం. తర్వాత రైతాంగ ఉద్యమాల ఫలితంగా ప్రశ్నించే తత్వం ప్రారంభమైందని, ఆధిపత్య ధోరణి స్థానే, రాజకీయ వ్యవస్థ రూపుదిద్దుకుందన్నారు. స్థానికంగా ఎన్నికైన వారు అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించాలని, ప్రధానంగా నిధుల వినియోగంలో పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పుకు కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులు కృషిచేయాలని, అటువంటి రాజకీయాలను ప్రోత్సహించాలన్నారు. ప్రజలను శక్తిగా మార్చడం, సమాజ వికాసం కోసం కృషి చేయడం ప్రజాప్రతినిధుల లక్ష్యం కావాలని ఆయన తెలిపారు. నిధులు, విధులకు చైతన్యం తోడైతేనే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని, తద్వారా స్థానిక సంస్థలు బలోపేతం అవుతాయన్నారు.

**రాజకీయాలే సమస్యగా మారాయి – ప్రొ.హరగోపాల్**



రాజకీయమంటే సమాజ సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించడమని, కానీ ఇప్పుడు రాజకీయమే ఒక సమస్యగా మారిందని ప్రొ.హరగోపాల్ తెలిపారు. సిపిఐ ప్రజాప్రతినిధుల శిక్షణా తరగతుల్లో హరగోపాల్ మాట్లాడుతూ ఎన్నికల్లో డబ్బు ప్రాధాన్యత పెరగడం, నైతికత లోపించడం తదితర కారణాలతో రాజకీయాలు కలుషితమయ్యాయని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో అధికారం అంటే సమాజం నుంచి పొందడం అని, అలాంటి అధికారాన్ని సమాజాభివృద్ధికి, ప్రజల జీవన విధానంలో మార్పుకు దోహదపడేలా కృషి జరగాలన్నారు. చైతన్యం ద్వారా మార్పు వస్తుందని, మార్క్స్ చెప్పినట్లుగా సమాజం నిరంతరం మారుతూ ఉంటుందని ఆయన తెలిపారు. మానవసంబంధాల్లో మార్పులు త్వరితగతిన సంభవిస్తున్నాయని, ఒకరిపై ఒకరికి నమ్మకం లేకపోవడంతో మానవ సంబంధాలు బలహీనపడి ఒక ప్రశ్నగా మారుతున్నాయన్నారు. ముందుగా మనిషి పరిపూర్ణ మానవునిగా ఎదగడమే గొప్ప మార్పు అని హరగోపాల్ స్పష్టం చేశారు. మనిషి సృష్టించిన సంపద సృష్టించిన వానికి దక్కడం లేదని, వేర్వేరు వ్యక్తుల వద్ద అది కేంద్రీకృతమవుతోందన్నారు. బలప్రయోగం రాజ్యాంగ లక్షణం అని తెలిపారు. ఈ సమాజం తల్లితండ్రి శిక్షించలేకపోయినా రాజ్యాంగానికి శిక్షించే అధికారం ఇచ్చిందని ఆయన తెలిపారు. సమాజ మార్పు చైతన్యవంతమైన మనిషితో సక్రమ మార్గంలో జరుగుతుందని హరగోపాల్ తెలిపారు. ఇప్పుడు స్వార్థమే మనిషిని నడుపుతోందని మానవ సంబంధాలు మానవీయంగా మారకపోతే మరింత ప్రమాదమన్నారు. కమ్యూనిస్టు ప్రతినిధుల ద్వారానే సమాజ మార్పు త్వరితగతిన సాధ్యమవుతుందని హరగోపాల్ తెలిపారు. కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులకు అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు పార్టీ గౌరవాన్ని ఇనుమడింప జేయాల్సిన బాధ్యత ఉందన్నారు. మౌలిక వసతుల కల్పన, ముఖ్యంగా విద్యా, వైద్యం, తాగునీరు తదితర విషయాలకు ప్రాధాన్యతనిచ్చి మన తర్వాత కూడా కమ్యూనిస్టు ప్రజాప్రతినిధుల పాలనే బాగుందనిపించేలా పాలన సాగాలన్నారు. ఈ శిక్షణా తరగతులను స్థానిక శాసన సభ్యుడు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రారంభించగా, సిపిఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బాగం హేమంతరావు, మేయర్ మూడ్ గణేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బెడవాడ వెంకటేశ్వర్లు, ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, కర్రె బిక్షపతి, ప్రముఖ వైద్యులు సూర్యదేవర రామ్మోహన్‌రావు, రిటైర్డ్ ప్రిన్సిపల్ సిద్దులు తదితరులు పాల్గొన్నారు. మునిగడప పద్మ, ఉమ, వాసిరెడ్డి మురళీ తదితరులు స్టీరింగ్ కమిటీగా వ్యవహరించారు.

**దేశంపై యుద్ధ ప్రమాదం : సిపిఐ డా.కె.నారాయణ**




భారత దేశంపై యుద్ధ ప్రమాదం పడిందని, గ్యాస్ సహా, నిత్యావసరాల ధరలు పెరిగిపోతున్నాయని, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు నిలిచిపోతున్నాయని సిపిఐ జాతీయ క్రమశిక్షణా సంఘం అధ్యక్షుడు డా.కె.నారాయణ తెలిపారు. సంపదపై కన్నేసి మోదీ సాగిస్తున్న దాడులు సామాన్య ప్రజలకు ఇబ్బందికరంగా మారాయని ఆయన తెలిపారు. సిపిఐ శిక్షణా తరగతుల్లో భాగంగా పాల్వంచలోని సుగుణ ఫంక్షన్ హాల్లో జరుగుతున్న సిపిఐ ప్రజాప్రతినిధుల శిక్షణా తరగతుల్లో 'ప్రస్తుత రాజకీయ సామాజిక పరిస్థితులు – ప్రజాప్రతినిధులు' అనే అంశాన్ని ఆయన బోధించారు.

నారాయణ మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల విధానంలో వచ్చిన మార్పులు వ్యయాన్ని దృష్టిలో పెట్టుకుంటే ప్రజాప్రతినిధులుగా గెలుపొందడం గొప్ప విషయమని, సామాన్యున్ని సైతం గౌరవ ప్రజాప్రతినిధులుగా నిలిపిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందన్నారు. కమ్యూనిస్టు పార్టీ ప్రజా ప్రతినిధులుగా ప్రజా సమస్యల పరిష్కారంలో ముందు భాగాన నిలుస్తూ త్యాగాల చరితను కొనసాగించాలని నారాయణ సూచించారు.

ప్రజాప్రతినిధులకే అర్థం మారిపోతున్న ఈ రోజుల్లో ప్రజల పక్షాన నిలబడి సిపిఐ ప్రజాప్రతినిధులు సమస్యల పరిష్కారానికి ముందు వరుసలో నిలబడాలన్నారు. మీ పనితీరు కారణంగా పార్టీ మరింత విస్తరించే విధంగా ఉండాలని, నిధులు, విధుల విషయంలో క్రమశిక్షణాయుతంగా వ్యవహరించాలని నారాయణ సూచించారు.

## ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కొండగారి రాములు కన్నుమూత



**ప్రజాపక్షం/రంగారెడ్డి/ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం మాజీ ఎంఎల్ఎ కొండిగారి రాములు (90) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోన్న ఆయన శుక్రవారం ఉదయం 8.45గంటలకు ఇబ్రహీంపట్నంలో తన ఇంట్లో నిద్రలోనే మృతిచెందారు. 1989,1994లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొండిగారి రాములు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యేగా కమ్యూనిస్టు పార్టీ ప్రాతినిధ్యం వహించారు. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పనిచేసిన రాములు నిఖార్సైన కమ్యూనిస్టు ఉద్యమ నేతగా, నిస్వార్థ నాయకుడిగా కొండిగారి రాములు పేరుపొందాడు. రెండు సార్లు ఎంఎల్ఏగా చేసినప్పటికీ ఆర్థికంగా సాధారణ జీవితం గడిపారు. ఆయన సొంత గ్రామం రంగారెడ్డి జిల్లా మంచాల మండలం అరుట్ల కాగా ఇబ్రహీంపట్నంలోని బృందావన్ కాలనీలో స్థిరపడ్డారు.

**సామాన్య జీవితమే ఆయన మార్గం..**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో 1935లో జన్మించిన రాములు చిన్నతనం నుంచే కమ్యూనిస్టు భావజాలం పట్ల ఆకర్షితులయ్యారు. రెండుసార్లు ఎంఎల్ఏగా పనిచేసినా, ఎలాంటి ఆస్తిపాస్తులు కూడబెట్టకుండా సామాన్య జీవితం గడిపిన అరుదైన నాయకుల్లో ఆయన ఒకరు. నిబద్ధత, నిజాయితీ కలిగిన ఆయన రాజకీయ ప్రస్థానం నేటి తరం నాయకులకు ఆదర్శప్రాయం. రాములుకు ముగ్గురు కుమారులు కాగా, పెద్ద కుమారుడు అనారోగ్యంతో మరణించాడు. ఆయన మూడో కుమారుడు కొండిగారి త్రిలోక్ కుమార్,ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 12వ వార్డు నుంచి బిఆర్ఎస్ కౌన్సిలర్ గా గెలుపొందారు. కొండిగారి రాములు మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు,అభిమానులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

### రాములు మరణం తీరని లోటు
#### సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి

కామ్రేడ్ మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు అకాల మరణం సిపిఐకి, నియోజకవర్గం ప్రజలకు తీరని లోటని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో బృందావన్ కాలనీలో కామ్రేడ్ మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు(95) ఆకాల మరణం చెందటంతో సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతికి గురై కొండిగారి రాములు స్వగృహానికి హుటాహుటిన వెళ్లి కొండిగారి రాములు పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళ్లులు అర్పించారు. అనంతరం సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కామ్రేడ్ కొండిగారి రాములు గత 1989,1994 సంవత్సరంలో రెండు పర్యాయాలు సిపిఎం పార్టీ తరుపున ఎమ్మెల్యేగా పదవులు చేసి సాధారణ జీవితం అనుభవించి ప్రజాసేవకు అంకితమైన నాయకులన్నారు. రెండుసార్లు పదవులు అనుభవించి సాధరణ నాయకుడిగా జీవితం గడపటం ప్రత్యేకంగా ఎర్ర జెండాను నమ్ముకున్న కమ్యూనిస్టులకే సాధ్యమవుతుందని కొనియాడారు. 2011సంత్సరంలో సిపిఐ పార్టి సభ్యత్వం తీసుకోని రంగారెడ్డి జిల్లాలో సిపిఐ చేస్తున్నా ప్రజా ఉద్యమాలలో భాగస్వాములై చురుకుగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తు పేద ప్రజల సమస్యలపై ఆహర్నిషలు ఉద్యమించిన నాయకలన్నారు.

కామ్రేడ్ కొండిగారి రాములుకు సిపిఐ జాతీయ,రాష్ట్ర పార్టీల తరుపున ప్రగాఢ సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కావలి నర్సింహ్మా, ఓరుగంటి యాదయ్యగౌడ్, గీతపనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.రాములు, పి.నీలమ్మ, ఎండి అలిమోద్దిన్, నర్ల శ్రీశైలం, కావలి సురష్, రాజు నాయక్, ఎస్.లక్ష్మ య్య తదితరులు పాల్గొన్నారు.


**FORMAT C-1**

**Declaration about Criminal Cases**

*(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 201l (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)*

**Name and Address of the Candidate** : **DR. ABHISHEK MANU SINGHVI**
R/o 14, JORBAGH,NEW DELHI - 110003.

**Name of the Political Party** : **INDIAN NATIONAL CONGRESS**

**Name of Election** : **BIENNIAL ELECTIONS TO THE COUNCIL OF STATES (RAJYA SABHA), 2026.**

**Name of Constituency** : **ELECTION TO THE COUNCIL OF STATES FROM TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY**

I, **Dr. Abhishek Manu Singhvi**, a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of Court | Case No. and Dated | Status of Case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Additional Chief Judicial Magistrate, (Economic Offence), Jodhpur. | There is no case number as the procedure is that till cognizance is taken by the magistrate, no case number is assigned. | Prosecution complaint filed before court of Ld. Addl. Chief Judicial Magistrate (Economic Offence) Jodhpur moved on 04.01.2021. Since 04.01.2021, no notice has been issued to the undersigned. These details were discovered by the undersigned pursuant to additional affidavit on behalf on CBDT served on undersigned on 07.01.2021 in WP 11176/20 at Delhi High Court. | Complaint is filed under section 276C (1), 277 of Income Tax Act 1961 read with Section 420 of IPC 1860. The IT department filed prosecution complaint for AY 2010-11, 2011-12, 2012-13 on 4.1.21 before the court of Ld. Addl. Chief Judicial Magistrate (Economic Offence) Jodhpur. Wherein the department has pleaded that the undersigned has inflated expenses causing wrongful loss to government and wrongful gain to himself and has willfully attempted to evade tax. |

**(B) Details about cases of conviction for criminal cases**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| -- NOT APPLICABLE -- | | | |


## విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడం సిగ్గుచేటు

### రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి : ఎఐఎస్‌ఎఫ్ డిమాండ్




**హైదరాబాద్ :** విద్యార్థుల ప్రాణ త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడం సిగ్గుచేటు అని ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మ ణ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించడంతో పాటు విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఎఐఎస్‌ఎఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మ ణ్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడుస్తున్నా విద్యార్థుల సమస్యలపై విద్యార్థి సంఘాల నాయకులు ప్రశ్నించాల్సి రావడం దౌర్భాగ్యమన్నారు. రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే విద్యాశాఖకు మంత్రి లేకపోవడం కాంగ్రెస్ పాలన వైఫల్యానికి నిదర్శనమని, తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొంటున్న ప్రతి కార్యక్రమంలో పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందిస్తానని, ప్రగల్భాలు పలుకుతున్నారని, కానీ క్షేత్రస్థాయిలో సరైన మౌలిక వసతులు లేక ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వివరించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని, ఆ దిశగా ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగం బలోపేతానికి నిధులు కేటాయించాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థి లోకాన్ని సంఘటితం చేసి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించడంతోపాటు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిస్తామని మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మ ణ్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్, హరీష్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



## 15న ఇందిరాపార్క్ వద్ద 'ఫీజు పోరు దీక్ష'

### హాజరుకానున్న అఖిలపక్ష పార్టీల నేతలు
#### విక్రమ్ గౌడ్, మహేష్ యాదవ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రూ.7500 కోట్ల ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయడంతో పాటు పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో ఈనెల 15న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ఫీజు పోరు దీక్ష నిర్వహిస్తున్నామని, ఈ దీక్షలో అఖిల పక్ష పార్టీల నేతలు పాల్గొంటారని బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు గొడుగు మహేష్ యాదవ్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని బిసి భవన్ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టబోయే ఫీజు పోరు దీక్ష సన్నాహక సమావేశం జరిగింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ నుండి జరిగే బడ్జెట్ సమావేశాలలో ఫీజుల రీయంబర్స్‌మెంట్ ప్రభుత్వం నిధులు విడుదల చేస్తూ నిర్ణయాన్ని ప్రకటించాలని, లేదంటే అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, బండారు దత్తాత్రేయ, ఈటల రాజేందర్, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, నెల్లికంటి సత్యం, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తదితరులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంద్రం రజక, పుల్లెల శివగౌడ్, వినయ్, బండిగారి రాజు, గూడూరు భాస్కర్ మేరు, వంశీ, ఆవుల శ్రీను, ఎ.వెంకటేష్, ఎ.నరేష్, ఆవుల రాములు తదితరులు పాల్గొన్నారు.


**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**
GHMC
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, ఖైరతాబాద్ జోన్, హైదరాబాద్.

'e'Procurement No.40/EE-II/KHAIRATABAD ZONE/GHMC/2025-26 తేది: 11.03.2026

**Nit No.** 40/EE-ii/KHAIRATABAD ZONE/GHMC/2025-26, **పని వివరణ:** సివిల్ పనులు (02 నెం.లు), **అంచనా విలువ / ఇసివి:** రూ.5.45 లక్షలు, **ప్రారంభ తేది / డౌన్‌లోడ్ ఆఖరి తేది & సమయం:** క్ర.సం.01 నుండి 02 వరకు పనుల కొరకు 13.03.2026న ఉ.10.30గం.ల నుండి 16.03.2026న ఉ.10.31గం.ల వరకు మాత్రమే, **అధికారి పేరు & చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, కెజెడ్, జిహెచ్ఎంసి. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా @ https://www.tender.eprocurement.gov.inలో చూడవచ్చు. ఇ-మెయిల్ అడ్రస్: eec35.khairatabad@gmail.com, మొబైల్ నెం. 7331189501.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, ఖైరతాబాద్ జోన్, జిహెచ్ఎంసి.

DIPR R.O. No. : 16959-PP/CL/ADVT/1/2025-26, Date: 13-03-2026

**మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ : మల్కాజ్‌గిరి జోన్**

**NIT No.**41/EE-I/MKJZ/MMC/2025-26, **పని పేరు:** నిర్వహణ పనులు ఇతరాలు-1, **అంచనా విలువ :** రూ.25.50 లక్షలు, **బిడ్ దాఖలుకు ప్రారంభ తేది & సమయం / బిడ్ దాఖలుకు ఆఖరి తేది & సమయం:** 14.03.2026న ఉ.11.30గం.ల నుండి 17.03.2026న ఉ.11.30గం.ల వరకు, **అధికారి పేరు & చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సెల్ నెం. 9154796465, 7995009098. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా @ https://www.tender.telangana.gov.inలో చూడవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-I, మల్కాజ్‌గిరి జోన్, ఎంఎంసి.

DIPR R.O. No. : 17019-PP/CL/ADVT/1/2025-26, Date: 13-03-2026

**పురపాలక సంఘం కార్యాలయము – తొర్రూరు**

పత్రిక ప్రకటన

నెం. 18/యం.సి.టి./2026/ఎ1 తేది: 13/03/2026

అంగడి బహిరంగ వేలం - కం - టెండరు ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది, పురపాలక సంఘంచే ప్రతి మంగళవారం నిర్వహించబడు అంగడి పశువుల రహదారి, మేకలు గొర్రెల రహదారి, తైబజారు వసూలు చేయు అధికారము మరియు వేలములు 2026 2027 సం.నకు గాను (01-04-2026 నుండి 31-03-2027 వరకు) బహిరంగ వేలం - కం టెండర్ల ద్వారా పురపాలక సంఘ కార్యాలయము నందు తేది. 23 / 03 / 2026 సోమవారం రోజున ఉ. 11-00 గంటల నుండి సా.05-00 గం.ల వరకు శ్రీయుత కమీషనర్ పురపాలక సంఘం తొర్రూరు గారిచే వేలములు వేయబడును. మరియు సీల్డు టెండర్లు స్వీకరించబడును. కావున అభిలాషపరులు ఈ దిగువ చూపబడిన నిబంధనలకు లోబడి వేలము మరియు టెండరు పాటలో పాల్గొనుటకు కోరనైనది. వేలములు అంగీకరించు / నిరాకరించు అధికారములు పురపాలక సంఘంనకు కలదు.

**పూర్తి వివరములకు మునిసిపల్ కమీషనర్ గారిని సంప్రదించగలరు. చరవాణి నెం: 9573977488**

**: నియమ నిబంధనలు :**

1. వేలములో పాల్గొనువారు గాని, వారి కుటుంబ సభ్యులు గాని, పురపాలక సంఘం తొర్రూరునకు ఎలాంటి బాకీ ఉండరాదు.
2. వేలము పాటలో పాల్గొను వారు ఈ క్రింద చూపబడిన విధముగా డిపాజిట్లు వేలం వేయు రోజునకు ముందుగా దాఖలు పరుస్తూ MUNICIPAL FUND, THORRUR MUNICIPALITY, గారి పేరున విడివిడిగా డి.డి.లను 18/03/2026 రోజు సా. 5.00 గం. వరకు చెల్లించి రశీదులు మరియు షెడ్యూల్స్ పొందగలరు.
3. చేబారు అయిన వారు పైన తెలిపిన ఆస్తికి సంబంధించిన డాకుమెంట్స్ కార్యాలయములో అప్పగించవలెను.

| వేలము వివరములు | డిపాజిట్ రూ.లు | రిజిస్ట్రేషన్ ఖర్చు | మొత్తం రూ.లు | షెడ్యూలు ధర |
|---|---|---|---|---|
| ఎ. పశువుల రహదారి మరియు మేకలు - గొర్రెల రహదారి | 5.00.000-00 | 1.00.000-00 | 6,00,000-00 | 5000-00 |
| బి. తైబజారు (గంపచీటి) | 3.00.000-00 | 30.000-00 | 3,30,000-00 | 3000-00 |
| సి. కమేళా | 50,000-00 | - | 50,000-00 | 1000-00 |
| డి. చికెన్ వ్యర్థములు | 50,000-00 | - | 50,000-00 | 1000-00 |

4. పైన చూపబడిన డిపాజిట్లుతో పాటు పశువుల రహదారి మరియు మేకలు - గొర్రెల రహదారి వేలం - కం-టెండరులో పాల్గొనదలచిన వారు పశువుల రహదారి పాటకు మరియు మేకలు-గొర్రెల రహదారి పాటకు రూ.5,00,000.00 మరియు తైబజార్ పాటకు రూ. 3,00,000.00 విలువ గల ఇల్లు ఉన్నట్లు గ్రామము అయితే పంచాయతి కార్యదర్శి గారితో ఇంటి వ్యాల్యుయేషన్ సర్టిఫికేట్ యం.పి.ఓ. గారి అటెస్టేషన్‌తో కాని, పురపాలక సంఘం అయితే ఇంటి విలువ సబ్ రిజిస్ట్రార్ గారిచే ధృవపత్రము ద్వారా లేదా విలువకు సరియగు వ్యవసాయ భూములు అయినచో శ్రీయుత తహశీల్దార్ గారిచే ధృవపత్రములు డిపాజిటుతో తేది. 18/03/2026 రోజున సాయంత్రం 5 గం.ల వరకు కార్యాలయము నందు దాఖలు చేయవలెను.

**నోట్:** అంగడి వేలములకు సంబంధించిన పూర్తి వివరములు కార్యాలయము పనిచేయు వేళల యందు సంప్రదించగలరు.

ఇట్లు
సం/- కమీషనర్, తొర్రూరు పురపాలక సంఘం

DIPR R.O. No. : 16942-PP/CL/ADVT/1/2025-26 Date: 13-03-2026

## పెండింగ్ దస్త్రాలను పరిష్కరించాలి

### రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** కార్యాలయ ఆవరణను పరిశుభ్రంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉంచుకోవడంతో పాటు 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పెండింగ్‌లో ఉన్న దస్త్రాలను పరిష్కరించాలని రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ సిబ్బందిని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఖైరతాబాద్ లోని బిసి కమిషన్ కార్యాలయంలో దస్త్రాల పరిష్కారం, పరిసరాల శుభ్రత కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు రాపోలు జయ ప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మి, కార్యదర్శి బి. బాల మాయా దేవి తదితరులు పాల్గొన్నారు.

# అడవుల జీవితం నుంచి సాధారణ జీవనానికి..

### ఉద్యమం, పోరాటం, మార్పుపై విస్తృతంగా మాట్లాడిన మాజీ మావోయిస్టు అగ్రనేత దేవ్‌జి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** మాజీ మావోయిస్టు అగ్రనేత దేవ్‌జి శుక్రవారం పలు మీడియా ఛానళ్లకు ఇచ్చిన విస్తృత ఇంటర్వ్యూలో మావోయిస్టు ఉద్యమం, అడవుల్లో గడిపిన రోజులు, తన జీవితంలో వచ్చిన మార్పులు, ప్రస్తుతం దేశంలో ఉన్న పరిస్థితులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దశాబ్దాల పాటు మావోయిస్టు ఉద్యమంలో కీలక బాధ్యతలు నిర్వహించిన ఆయన, ఉద్యమం ఎలా సాగింది, ఎందుకు చాలా మంది యువకులు అడవుల బాట పట్టారు, తర్వాత కాలంలో పరిస్థితులు ఎలా మారాయి అనే అంశాలను వివరంగా వెల్లడించారు.

**ఉద్యమంలో చేరిన పరిస్థితులు..**

సామాజిక అసమానతలు, పేదరికం, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి లోపం వంటి అంశాలు చాలా మందిని మావోయిస్టు ఉద్యమం వైపు ఆకర్షించాయని దేవిజి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొన్న అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడాలనే భావనతోనే చాలా మంది యువకులు ఉద్యమంలో చేరారని చెప్పారు. ఆ సమయంలో ఉన్న భావోద్వేగాలు, సిద్ధాంతాల ప్రభావం కారణంగా ఉద్యమంలోకి వచ్చిన యువతకు అడవుల జీవితం ఒక పోరాటంగా మారిందని ఆయన పేర్కొన్నారు. సామాజిక మార్పు కోసం పనిచేస్తున్నామనే నమ్మకం అప్పట్లో మాకు బలంగా ఉండేది అని ఆయన అన్నారు.

**అడవుల్లో జీవితం – కష్టాలు, అనుభవాలు**

అడవుల్లో జీవితం ఎంత కఠినంగా ఉండేదో దేవిజి తన అనుభవాలతో వివరించారు. ఆహారం, వైద్యం, భద్రత వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటూ జీవించాల్సి వచ్చేదని చెప్పారు. నిరంతరం భద్రతా దళాల నుంచి తప్పించుకుంటూ జీవించడం చాలా క్లిష్టమని తెలిపారు.

అడవుల్లో పని చేసిన కాలంలో అనేక ప్రాంతాల్లో తిరిగి ప్రజలతో సంబంధాలు పెంచుకున్నామని, గ్రామాల పరిస్థితులను దగ్గరగా గమనించామని ఆయన చెప్పారు. అయితే కాలక్రమేణా పరిస్థితులు మారడంతో ఉద్యమం కూడా మారాల్సిన అవసరం ఉందని అప్పుడప్పుడూ చర్చలు జరిగేవని వెల్లడించారు.

**ఉద్యమం ఎదుర్కొంటున్న సవాళ్లు..**

ప్రస్తుతం మావోయిస్టు ఉద్యమం పలు సవాళ్లను ఎదుర్కొంటోందని దేవిజి అభిప్రాయపడ్డారు. భద్రతా చర్యలు పెరగడం, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు అమలు కావడం, ప్రజల్లో అవగాహన పెరగడం వంటి కారణాలతో ఉద్యమం ప్రభావం తగ్గిందని ఆయన పేర్కొన్నారు.అడవుల్లో



ఇంకా ఉన్న మావోయిస్టులు కూడా పరిస్థితులను అర్థం చేసుకుని హింసను వదిలి చర్చల మార్గాన్ని ఎంచుకోవాలని ఆయన సూచించారు. సమస్యలకు శాశ్వత పరిష్కారం శాంతి చర్చల ద్వారానే సాధ్యమని చెప్పారు.

**ప్రజాస్వామ్య మార్గాల ప్రాముఖ్యత..**

సామాజిక మార్పు కోసం హింస కంటే ప్రజాస్వామ్య మార్గాలు సమర్థవంతమని దేవిజి స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను ప్రజాస్వామ్య వ్యవస్థ లోనే పరిష్కరించుకోవచ్చని, ఎన్నికలు, చట్టబద్ధమైన పోరాటాలు, ప్రజా ఉద్యమాలు వంటి మార్గాల ద్వారా మార్పు సాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు.యువతలో చైతన్యం పెంచడం, వారికి సరైన అవకాశాలు కల్పించడం కూడా ముఖ్యమని చెప్పారు. విద్య, ఉపాధి అవకాశాలు పెరిగితే యువత తప్పు దారిలో వెళ్లే అవకాశం తగ్గుతుందని ఆయన తెలిపారు.

**ప్రభుత్వానికి సూచనలు..**

గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని దేవిజి ప్రభుత్వాలకు సూచించారు. పేదరికం, భూసమస్యలు, ఉపాధి లోపం వంటి అంశాలు పరిష్కారమైతే సామాజిక అసంతృప్తి కూడా తగ్గుతుందని చెప్పారు.

అడవుల్లో ఉన్న యువతను ప్రధాన ప్రవాహంలోకి తీసుకురావడానికి పునరావాస కార్యక్రమాలను బలోపేతం చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. చర్చలకు అనుకూల వాతావరణం ఏర్పడితే సమస్యలకు శాంతియుత పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు.

**వ్యక్తిగత జీవితంపై స్పందన..**

తన వ్యక్తిగత జీవితంపై కూడా దేవిజి ఇంటర్వ్యూలో స్పందించారు. అడవుల్లో గడిపిన సంవత్సరాలు తన జీవితాన్ని పూర్తిగా మార్చాయని చెప్పారు. ఆ అనుభవాలు తనకు సమాజాన్ని మరింత లోతుగా అర్థం చేసుకునే అవకాశాన్ని ఇచ్చాయని తెలిపారు.ప్రస్తుతం సాధారణ జీవితాన్ని గడుపుతూ సమాజానికి ఉపయోగపడే విధంగా పనిచేయాలని ప్రయత్నిస్తున్నానని ఆయన అన్నారు. గత అనుభవాలను యువతకు తెలియజేసి వారు సరైన దారిలో ముందుకు సాగేందుకు ప్రేరణ ఇవ్వాలని భావిస్తున్నానని తెలిపారు.

**శాంతి, అభివృద్ధి వైపు అడుగులు..**

దేశంలో శాంతి, అభివృద్ధి కోసం అన్ని వర్గాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని దేవిజి అన్నారు. సమాజంలో అసమానతలు తగ్గి, అందరికీ సమాన అవకాశాలు లభించే పరిస్థితి ఏర్పడితేనే నిజమైన మార్పు సాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు.హింసతో కాకుండా చర్చలు, సహకారం, ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారానే సమాజంలో స్థిరమైన అభివృద్ధి సాధ్యమని ఆయన చివరగా పేర్కొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డిపై అసెంబ్లీలో ప్రివిలేజ్ మోషన్

### 'మూసీ'రుణంపైన తప్పుదోవ పట్టించారు...: హరీశ్ రావు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** మూసీ ప్రాజెక్ట్‌కు ఎడిబి బ్యాంక్ నుంచి రుణం మంజూరైందని సిఎం రేవంత్ రెడ్డి శాసన సభను తప్పుదోవ పట్టించారని, ఈ విషయంపైన సిఎం స్పష్టత ఇవ్వాలని, లేదంటే శాసనసభలో ప్రివిలేజ్ మోషన్ ఇస్తామని బిఆర్‌ఎస్‌ఎల్‌పి ఉప నాయకుడు తన్నీరు హరీశ్ రావు తెలిపారు.



ఒకసారి మూసీ సుందరీకరణ,మరోసారి మూసీ ప్రక్షాళన, ఇంకోసారి మూసీ పునరుజ్జీవం ఇలా పూటకో పేరు మార్చుతూ, రోజుకో చోట ప్రజల ఇండ్లు కూల్చే హక్కు సిఎం రేవంత్ రెడ్డికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంఎల్‌ఎలు కె.పి.వివేకానంద,ముఠాగోపాల్, కాలేరు వెంకటేశ్, ఎంఎల్‌సి శంభీపూర్ రాజుతో కలిసి హరీశ్‌రావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన గెజిట్ ప్రకారం 3279.19 ఎకరాల్లో ఉన్న 10,017 నిర్మాణాలను కూల్చాలని, తద్వారా లక్ష మంది జీవితాలు కూల్చుతాను అని సిఎం చెబుతున్నారని, గాంధీ విగ్రహాన్ని పెట్టడానికి ఇన్ని ఇండ్లు కూల్చడం అవసరమా అని ప్రశ్నించారు. మూసీ అసలు బఫర్ అంశంలో ఒక ప్రభుత్వం 9 మీటర్లు, మరొక ప్రభుత్వం 30 మీటర్లు? ఇప్పుడు రేవంత్ రెడ్డి వంద మీటర్లు అని చెబుతున్నారని, అసలు బఫర్ ఎలా నిర్ణయించారని హరీశ్ రావు ప్రశ్నించారు. మధు రిడ్జ్ అపార్ట్ మెంట్ వాసులకు 7 ఎకరాలకు 7 ఎకరాలు ఇస్తాని చెప్పడం సంతోషమేనని, కానీ మూసీ వెంట మొత్తం 46 కాలనీలు ఉన్నాయని, పది వేల ఇండ్లకు అదే పద్ధతిలో స్థలాన్ని కేటాయిస్తారా?, దీనికి సంబంధించిన నిధులను బ్యాంకులో జమ చేస్తరా? అని ప్రశ్నించారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న మెట్రో రైల్వే స్టేషన్, బస్టాండ్లు, ఎస్‌టిపిలు, దేవాలయాలు, చర్చీలు, ప్రభుత్వ ఆస్తులను కూడా కూల్చుతారా? ,దీనిపైన ప్రభుత్వ వైఖరి ఏమిటని ప్రశ్నించారు. ఫైవ్‌స్టార్ హోటల్‌లో కూర్చొని ప్రణాళిక రచిస్తానని సిఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారని, ఎలాంటి ప్రణాళిక లేకుండానే ఇన్ని రోజులు పేదల ఇండ్లను కూల్చివేశారా?అని హరీశ్ రావు అన్నారు. మూసీని బాగు చేయాలన్నదే సిఎం లక్ష్యమైతే ముందుగా ఎస్‌టిపిలను ఏర్పాటు చేయాలని, మురుగు నీటిని శుద్ధి చేసి, వాటిని మూసీలో కలిసేలా చూడాలని సూచించారు. మూసీ పేరుతో రేవంత్ రెడ్డి చేస్తున్న రియల్ ఎస్టేట్ దందాకు,దోపిడీకి బిజెపి సహకరిస్తుందా? అని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే సిఎం రేవంత్ రెడ్డి దోపిడిని ఎందుకు అడ్డుపడటం లేదన్నారు.సిఎంకు విజన్, ప్రణాళిక లేదని, ఒక రియల్ ఎస్టేట్ దందా మాత్రమే ఉన్నదని ఆరోపించారు. సిఎం రేవంత్ రెడ్డి బుల్‌డోజర్ రాజ్ రాహుల్ గాంధీకి కనిపించడం లేదా అని హరీశ్ రావు ప్రశ్నించారు.

## ఆర్గానిక్ ఫార్మింగ్‌లో ఎస్‌హెచ్‌జిల భాగస్వామ్యం

- అధికారులకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశం
- వ్యవసాయ సంస్థలపై సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేయాలని సూచన
- వ్యవసాయ శాఖ ప్రీ బడ్జెట్ సమావేశంలో శాఖ ప్రతిపాదనలపై భట్టి, మంత్రులు తుమ్మల, ఉత్తమ్ చర్చ




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, ఆర్గానిక్, నేచురల్ ఫార్మింగ్‌లో స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జి) ను భాగస్వాములుగా చేయాలని వ్యవసాయ అధికారులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ఎస్‌హెచ్‌జిల ద్వారా కూరగాయలు, పూల సాగు చేయించి ఆ ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిలతో కలిసి ప్రీ బడ్జెట్ సమావేశంలో వ్యవసాయ శాఖ ప్రతిపాదనలపై చర్చించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ రైతు వేదికలు, వ్యవసాయ మార్కెట్ గోదాములు, వేర్ హౌసింగ్ గోదాములపై సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేసుకుని విద్యుత్ ఉత్పత్తి చేసుకోవాలని సూచించారు. ఈ వ్యవస్థ ద్వారా వ్యవసాయ శాఖకు విద్యుత్ ఖర్చులు మిగలడంతో పాటు అదనంగా ఉత్పత్తి చేసిన విద్యుత్తును విక్రయించుకునే అవకాశం, ఆర్థికంగా బలపడే అవకాశం ఉంటుందని తెలిపారు. వ్యవసాయ శాఖ సంస్థలపై సోలార్ రూఫ్ టాప్‌ల ఏర్పాటుకు సంబంధించి రెడ్కో సంస్థను సంప్రదించి అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో చేపట్టని అనేక సంక్షేమ పథకాలను రైతుల కోసం ప్రత్యేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై యంత్ర పరికరాలు పెద్ద సంఖ్యలో పంపిణీ చేస్తుందని, విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందజేస్తున్నామని, ఈ విషయాలను రైతులకు వివరించాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. రాష్ట్రంలో ఎత్తిపోతల పథకాల కింద వివిధ రకాల పంటలు సాగు చేస్తున్న తీరు, నీటి సరఫరా, యాసంగి వరి సాగు, మార్కెట్లోకి రానున్న ధాన్యం, సేకరణ తదితర అంశాలపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు సమావేశంలో చర్చించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయ శాఖ కమిషనర్ గోపి, వ్యవసాయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ డిజిపి హెచ్‌జె దొర మృతి

### ప్రముఖుల సంతాపం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిజిపి హెచ్‌జె దొర (83) శుక్రవారం హైదరాబాద్‌లో కన్నుమూశారు. అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆయన మరణించినట్లు సమాచారం. ఆయన మృతితో పోలీసు వర్గాలు, పరిపాలనా వర్గాల్లో విషాదం నెలకొంది. దొర మరణంపై పలువురు మాజీ పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు సంతాపం తెలిపారు. పోలీసు రిట్రీట్‌ను 2002లో మొట్టమొదటి సారిగా ఆయన ప్రారంభించారు. ఆ తరువాత రెండు రోజుల క్రితం పోలీసు అకాడమీలో తిరిగి నిర్వహించిన రిట్రీట్ కార్యక్రమంలో ఆయన స్వయంగా హాజరుకావడం గమనార్హం.పోలీసు శాఖకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పోలీసు వ్యవస్థలో కీలక పాత్ర పోషించిన సీనియర్ ఐపిఎస్ అధికారి హెచ్‌జె దొర మరణం పోలీసు శాఖకు తీరని లోటుగా అని వారు పేర్కొన్నారు. 1943లో అప్పటి మద్రాస్



ప్రెసిడెన్సీ పరిధిలోని శ్రీకాకుళం జిల్లాలో జన్మించిన హెచ్‌జె దొర, విశాఖపట్నంలోని ఆంధ్రయూనివర్సిటీలో ఆర్థిక శాస్త్రంలో మాస్టర్స్ పూర్తి చేశారు. అనంతరం 1965లో భారతీయ పోలీసు సేవ (ఐపిఎస్)లో చేరి ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు నియమితులయ్యారు.

**సిఎం సంతాపం..**

మాజీ డిజిపి హెచ్‌జె దొర మృతికి సిఎం ఎ.రేవంత్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. దొర కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా, డిజిపిగా ఆయన సేవలను సిఎం గుర్తు చేసుకున్నారు. పోలీసు శాఖలో పలు సంస్కరణలు తీసుకురావడంతో పాటు శాఖను ప్రజలకు చేరువ చేయడంలో ఆయన ఎంతో కృషి చేశారన్న సిఎం పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్ర డిజిపిగా పని చేసిన, మాజీ పోలీసు ఉన్నతాధికారి, హెచ్ జె దొర మరణం పట్ల మాజీ ముఖ్యమంత్రి బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ సంతాపం ప్రకటించారు. పోలీస్ శాఖలో పలు హోదాల్లో బాధ్యతలను చేపట్టి, వినూత్న సంస్కరణలు ప్రవేశపెట్టి, శాంతి భద్రతల పరిరక్షణ కోసం హెచ్ జె దొర కృషి చేశారని కెసిఆర్ గుర్తు చేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ డిజిపిగా విశేష సేవలందించిన ప్రతిభావంతుడైన ఐపిఎస్ అధికారి హెచ్‌జె దొర మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి తో పాటు హైదరాబాద్ పోలీసు కమిషనర్ విసి సజ్జనార్‌లతో పాటు పలువురు ఐపిఎస్ అధికారులు, మాజీ ఐపిఎస్ అధికారులు సంతాపం వ్యక్తం చేశారు.

## పిజి సీట్ల భర్తీ గడువు పెంపుపై కేంద్రానికి నోటీసులు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రంలో పీజీ మెడికల్ డిగ్రీ, డిప్లొమా కోర్సుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి గడువు పెంపుపై కేంద్ర ప్రభుత్వం, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, నేషనల్ మెడికల్ కమిషన్‌లకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పీజీ అడ్మిషన్‌ల గడువు ముగిసినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా 377 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలంగాణ ప్రైవేట్ మెడికల్, డెంటల్ కాలేజీల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ పిటిషన్‌లో పేర్కొంది. ఈ సీట్లను భర్తీ చేసేందుకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించాలంటూ కోర్టును కోరింది. దీనిపై చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌ల బెంచ్ విచారణ జరిపి కేంద్రం వివరణ కోసం కేసును ఈనెల 26కు వాయిదా వేసింది.

## గత పోస్టుల్లోనే కొనసాగించాలి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** నిమ్స్‌లో క్రమబద్ధీకరించిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను వారు పనిచేస్తున్న పోస్టుల్లోనే కొనసాగించాలంటూ హైకోర్టు స్పష్టం చేసింది. అధికారుల ఇష్టానుసారం నైపుణ్యం ఉన్న ఉద్యోగులను తక్కువ హోదాల్లో నియమించడం సరికాదని పేర్కొంది. గతంలో ఇచ్చిన కోర్టు ఉత్తర్వులను వారంలో అమలు చేయాలని, లేదంటే నిమ్స్ డైరెక్టర్ ఏప్రిల్ 10న వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించింది. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణపై కోర్టు ఉత్తర్వులు అమలు కాలేదని కె.పాపిరెడ్డి తదితరులు దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై జస్టిస్ టి.మాధవీదేవి ఈ ఆదేశాలు జారీ చేశారు.

## రోడ్డు ఎవరు నిర్మించారో తేల్చండి

### హైడ్రా కూల్చివేతలపై పిటిషన్

### పోలీసులకు హైకోర్టు ఆదేశం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా నిజాంపేట, బాచుపల్లి పరిధిలోని ఏపీఆర్ ప్రణవ్ యాంటిల్లా గేటెడ్ కమ్యూనిటీ వద్ద ఏర్పడిన రహదారి నిర్మాణం వెనుక ఎవరున్నారో విచారణ చేసి నివేదిక సమర్పించాలని హైకోర్టు పోలీసులను ఆదేశించింది. బాచుపల్లి, దుండిగల్, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌ల ఎస్‌హెచ్‌ఓలు దర్యాప్తు జరిపి వివరాలు తెలియజేయాలని సూచించింది. జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. గేటెడ్ కమ్యూనిటీలోని కాంపౌండ్ గోడను హైడ్రా అధికారులు కూల్చి రహదారి ఏర్పాటు చేశారని ఆరోపిస్తూ ఏపీఆర్ ప్రణవ్ యాంటిల్లా వెల్ఫేర్ అసోసియేషన్ పిటిషన్ దాఖలు చేసింది. అయితే తాము రోడ్డు నిర్మించలేదని హైడ్రా తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. పిటిషనర్ తరఫు న్యాయవాది గతంలో హైకోర్టు స్టేటస్‌కో ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఇటీవల కాంపౌండ్ కూల్చివేశారని వాదించారు. వాదనల తర్వాత హైకోర్టు.. ఇంతకీ రోడ్డు ఎవరు నిర్మాణం చేశారో తేల్చాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. దీనిపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని పోలీసులను ఆదేశించింది. విచారణను ఏప్రిల్ 7కు వాయిదా వేసింది. అప్పటివరకు యథాతథ స్థితి కొనసాగించాలని మధ్యంతర ఉత్తర్వులను జారీచేసింది.

## రిజర్వ్ ఫారెస్ట్‌గా గుర్రంగూడ అటవీ ప్రాంతం

### ప్రకటించిన ప్రభుత్వం

### మరో భారీ అర్బన్ ఫారెస్ట్ పార్క్ ఏర్పాటుకు అటవీ శాఖ కసరత్తు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఎన్నో ఏళ్లుగా న్యాయ వివాదాల్లో చిక్కుకున్న అమంగల్ డివిజన్ పరిధిలోని గుర్రం గూడ అటవీ ప్రాంతాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎట్టకేలకు రిజర్వ్ ఫారెస్ట్‌గా ప్రకటించింది. మొత్తం 424 ఎకరాలు 31 గుంటల విస్తీర్ణం గల ఈ అటవీ భూభాగాన్ని తెలంగాణ ఫారెస్ట్ చట్టం–1967లోని సెక్షన్ 15 ప్రకారం రిజర్వ్ ఫారెస్ట్‌గా గుర్తిస్తూ పర్యావరణ, అటవీ, సైన్స్ టెక్నాలజీ శాఖ మార్చి 9న జారీ జిఒ 7 జారీ చేసింది. దీంతో ఈ ప్రాంతానికి సంబంధించిన చట్టపరమైన ప్రక్రియ పూర్తై, అటవీ భూములకు అధికారికంగా రిజర్వ్ ఫారెస్ట్ హోదా లభించిందని అటవీ దళాల ముఖ్య సంరక్షణాధికారి డాక్టర్ సి. సువర్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిర్ణయంతో ఆ అటవీ భూములకు మరింత బలమైన చట్టపరమైన రక్షణ లభించనుందన్నారు.ఈ విస్తీర్ణంలో భాగమైన సాహెబ్‌నగర్ కలాన్ గ్రామంలోని సర్వే నంబర్ 201/1లోని 102 ఎకరాలు చాలా కాలంగా న్యాయ వివాదంలో ఉన్నాయని, సాహెబ్‌నగర్ కలాన్ కేసుగా ప్రసిద్ధి చెందిన ఈ వ్యవహారం దీర్ఘకాలం పాటు వివిధ న్యాయస్థానాల్లో విచారణకు రాగా అటవీ అధికారుల కృషి, ప్రభుత్వ మద్దతువలన చివరకు అటవీ శాఖ వాదనను సుప్రీంకోర్టు సమర్థిస్తూ తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు..తద్వారా అటవీ భూములను ఆక్రమణలు, అనధికార హక్కుల నుంచి కాపాడాల్సిన అవసరాన్ని పునరుద్ఘాటించిందని ఆమె తెలిపారు. ఈ తీర్పుతో ఆ భూములపై ప్రభుత్వ హక్కులు మరింత బలపడ్డాయని పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని భారీ అర్బన్ ఫారెస్ట్ పార్క్‌గా అభివృద్ధి చేయాలని నిర్ణయించిందని, హైదరాబాద్ నగరంలో వేగంగా పెరుగుతున్న నగరీకరణ నేపథ్యంలో పచ్చని ప్రదేశాల అవసరం పెరుగుతున్న పరిస్థితిలో ఈ పార్క్ నగర ప్రజలకు ముఖ్యమైన గ్రీన్ స్పేస్‌గా మారనుందన్నారు. ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించేందుకు, పర్యావరణంపై అవగాహన పెంపొందించేందుకు, కుటుంబాలతో కలిసి విశ్రాంతి తీసుకునేందుకు ప్రజలకు అనువైన ప్రదేశంగా దీనిని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అటవీ భూముల సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఆక్రమణలను అరికట్టడంలో కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు. అదే సమయంలో హైదరాబాద్ నగర పరిసర ప్రాంతాల్లో అర్బన్ ఫారెస్ట్ పార్కులు, గ్రీన్ లంగ్ స్పేస్‌లను విస్తరించేందుకు పలు కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు. గుర్రం గూడ అటవీ ప్రాంతాన్ని రిజర్వ్ ఫారెస్ట్‌గా ప్రకటించడం కూడా ఆ దిశలో తీసుకున్న కీలక నిర్ణయంగా పేర్కొన్నారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
దక్షిణ మధ్య రైల్వే టెండరు నోటీసుల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడగలరు.

టెండర్ ప్రకటన PUB/2103

భారత రాష్ట్రపతి తరపున, సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు ఇ-ప్రొక్యూర్‌మెంట్ (E-Procurement) ద్వారా, తేదీ 13.04.2026న ఉదయం 11:30 గంటల వరకు కింది పనుల కోసం బహిరంగ టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

1. టెండర్ సంఖ్య: Y-SG-36-2025-26-40 పని పేరు: హైదరాబాద్ డివిజన్: GWD-PDO స్టేషన్ల మధ్య Km సంఖ్య 194/800-900 వద్ద ఉన్న LC సంఖ్య 103 యొక్క ఇంటర్‌లాకింగ్‌కు సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాట్లు. సుమారు విలువ: (రూ.) 1,10,38,448.54 EMD (ముందస్తు ధరావత్తు): (రూ.) 2,05,200/-

సీనియర్ డివిజనల్ సిగ్నల్ మరియు టెలికాం ఇంజనీర్, హైదరాబాద్.

నెం: DEE-GS-BZA-37-2025-26 (ireps.gov.in ద్వారా) PUB/2105

చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్, గతి శక్తి, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారు భారత రాష్ట్రపతి తరపున, బహిరంగ టెండర్/ సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో కింది పనుల కోసం ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు:

1. టెండర్ సంఖ్య: BZA-GSU-Elec-37-2025-26 తేదీ: 06.03.2026 పని వివరణ: BZA డివిజన్ - అమృత్ భారత్ స్టేషన్లలో [TEL(3), GDV(3), TDD(2), GALA(2)] ప్రయాణికుల సౌకర్యార్థం, కొత్తగా నిర్మించిన 12 మీటర్ల FOBల (పాదచారుల వంతెనల) కోసం 10 లిఫ్టుల రూపకల్పన, తయారీ, సరఫరా, అమరిక మరియు ప్రారంభం (Commissioning). టెండర్ విలువ: (రూ.) 27621220.00 EMD: (రూ.) 288100.00 CTF: (రూ.) 0.00 పూర్తి గడువు: 270 రోజులు టెండర్ ఫారం ధర: ఏమీ లేదు (Nil) ముగింపు తేదీ & సమయం: 31.03.2026 @ 15.00 గంటలకు

1. బిడ్ పత్రాలు మరియు ఇతర వివరాల కోసం, దయచేసి https://ireps.gov.in వెబ్‌సైట్‌లోకి లాగిన్ అవ్వండి.
2. ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ చెల్లింపును IREPS (లేదా)లో ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచిన నెట్ బ్యాంకింగ్/పేమెంట్ గేట్‌వే సౌకర్యాల ద్వారా మాత్రమే చెల్లించాలి. బిడ్ సెక్యూరిటీకి బ్యాంక్ గ్యారెంటీని PFA/Con/SC తరపున సమర్పించవచ్చు.
3. టెండర్ ముగింపుకు పదిహేను రోజుల ముందు టెండర్ సమర్పణ/ బిడ్డింగ్ వ్యవధిలో టెండరుదారులు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు.
4. టెండర్ సమర్పణ/ బిడ్డింగ్ వ్యవధి ప్రారంభమయ్యే తేదీ వరకు ఏదైనా సవరణ (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది) కోసం టెండరుదారులు గమనించాలి.

చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్, గతి శక్తి, విజయవాడ

ఇ-టెండర్ ప్రకటన నెం. N-SG-36-2025-26-SMOKE-43, తేదీ: 10.03.2026 PUB/2106

భారత రాష్ట్రపతి తరపున మరియు వారి ఆదేశాల మేరకు, Sr.DSTE/NED వారు ఈ క్రింది పని కోసం ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

1. టెండర్ సంఖ్య మరియు తేదీ: N-SG-36-2025-26-SMOKE-43, తేదీ 10.03.2026. పని పేరు: నాందేడ్ డివిజన్‌లోని అన్ని రిలే గదులు (Relay Rooms) మరియు గూమ్టీలలో (Goomty) 'ఆస్పిరేషన్ రకం పొగ గుర్తింపు వ్యవస్థ' (Aspiration Type Smoke Detection System) ఏర్పాటు చేయడం. అంచనా ప్రాజెక్ట్ వ్యయం: (రూ.) 6,89,80,694/-. బిడ్ భద్రత (Bid Security): (రూ.) 4,94,900/-. పని పూర్తి చేయడానికి గడువు: 12 నెలలు.

బిడ్ దాఖలు ముగింపు తేదీ (Bid Due Date): 02.04.2026న 15:00 గంటలకు.
బిడ్ల ప్రారంభ తేదీ: 02.04.2026న 15:00 గంటల తర్వాత.
ఆఫర్ చెల్లుబాటు కాలం: బిడ్ దాఖలు ముగింపు తేదీ నుండి 60 రోజులు.
టెండర్ బుక్‌లెట్ ధర: (రూ.) 0/-.

బిడ్ల దాఖలు ప్రక్రియ అంతా భారతీయ రైల్వే ఇ-టెండరింగ్ పోర్టల్ www.ireps.gov.in ద్వారా మాత్రమే జరుగుతుంది. ఈ టెండర్‌కు సంబంధించి మాన్యువల్ (చేతిరాత/ భౌతిక) ఆఫర్లకు అనుమతి లేదు. తదుపరి వివరాలను www.ireps.gov.in వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

సీనియర్ డివిజనల్ సిగ్నల్ మరియు టెలికాం ఇంజనీర్, నాందేడ్.

ఇ-టెండర్ ప్రకటన నెం. N-SG-36-2025-26-VHF-45, తేదీ: 11.03.2026 PUB/2107

భారత రాష్ట్రపతి తరపున మరియు వారి ఆదేశాల మేరకు, Sr.DSTE/NED వారు ఈ క్రింది పని కోసం ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

1. టెండర్ సంఖ్య మరియు తేదీ: N-SG-36-2025-26-VHF-45, తేదీ 11.03.2026. పని పేరు: నాందేడ్ డివిజన్ పరిధిలో ఆడియో/ వాయిస్ రికార్డింగ్ సదుపాయంతో కూడిన VHF సెట్ల అమలుకు సంబంధించిన టెలికాం ఏర్పాట్ల పనులు. అంచనా ప్రాజెక్ట్ వ్యయం: (రూ.) 1,18,78,127/-. బిడ్ భద్రత (Bid Security): (రూ.) 2,09,400/- పని పూర్తి చేయడానికి పట్టే సమయం: 12 నెలలు

బిడ్ ముగింపు తేదీ (బిడ్ సమర్పణ గడువు): 02.04.2026న 15:00 గంటలకు
బిడ్ల ప్రారంభ తేదీ: 02.04.2026న 15:00 గంటల తర్వాత
ఆఫర్ చెల్లుబాటు కాలం: బిడ్ ముగింపు తేదీ నుండి 60 రోజులు
టెండర్ బుక్‌లెట్ ధర (రూ.): 0/-

బిడ్ల దాఖలు ప్రక్రియ అంతా భారతీయ రైల్వేల ఇ-టెండరింగ్ పోర్టల్ www.ireps.gov.in ద్వారానే జరుగుతుంది. ఈ టెండర్‌కు సంబంధించి, భౌతిక రూపంలో (మాన్యువల్గా) ఆఫర్లను సమర్పించడానికి అనుమతి లేదు. తదుపరి వివరాలను www.ireps.gov.in వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

సీనియర్ డివిజనల్ సిగ్నల్ మరియు టెలికాం ఇంజనీర్, నాందేడ్.

ఇ-టెండర్ ఆహ్వాన ప్రకటన (http://ireps.gov.in ద్వారా) PUB/2108

దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారి ముఖ్య విద్యుత్ ఇంజనీర్ (నిర్మాణం), భారత రాష్ట్రపతి తరపున, కింది పనుల కోసం 'సింగిల్ ప్యాకెట్' టెండర్ విధానంలో ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

1. NIT సంఖ్య / టెండర్ సంఖ్య: 02-2025-26-E-GS-CN, తేది: 11.03.2026. పని పేరు: బెల్లంపల్లి: సరుకు రవాణా వ్యాగన్‌ల నిర్వహణ మౌలిక సదుపాయాల విస్తరణ/ అభివృద్ధి - విద్యుత్ ఏర్పాట్లు - సంబంధించి. అంచనా వ్యయం: (రూ.) 1,63,07,387.40. EMD (ముందస్తు ధరావత్తు): (రూ.) 231500.00/-. పత్రాల ధర: ఏమీ లేదు (Nil). పని పూర్తి గడువు: 06 (నెలలు). ముగింపు తేదీ: 02/04/2026, 15:00 గంటలు.

1) బిడ్ పత్రాలు మరియు ఇతర వివరాల కోసం, దయచేసి http://ireps.gov.in వెబ్‌సైట్‌లో లాగిన్ అవ్వండి.
2) ముందస్తు ధరావత్తు (EMD) మరియు టెండర్ పత్రాల ధర చెల్లింపును, IREPSలో ఆన్‌లైన్ ద్వారా అందుబాటులో ఉన్న నెట్ బ్యాంకింగ్ / పేమెంట్ గేట్‌వే సదుపాయాల ద్వారా మాత్రమే చేయాలి.
3) టెండర్ ముగింపు తేదీకి పదిహేను రోజుల ముందు ప్రారంభమయ్యే 'టెండర్ సమర్పణ గడువు' సమయంలో, టెండర్ దారులు తమ బిడ్లను ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు.
4) టెండర్ సమర్పణ గడువు ప్రారంభమయ్యే తేదీ వరకు, టెండర్ దారులు జారీ అయ్యే ఏవైనా సవరణలను/ అనుబంధ ప్రకటనలను (Corrigenda - ఇవి ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడతాయి) గమనిస్తూ ఉండాలి.

ముఖ్య విద్యుత్ ఇంజనీర్ (నిర్మాణం), సికింద్రాబాద్.

టెండర్ నెం: 08-TSMD-MLY-25-26, తేదీ: 12.03.2026 PUB/2110

భారత రాష్ట్రపతి తరపున మరియు వారి ఆదేశాల మేరకు, DEE/TSMD/MLY వారు టెండర్ నెం. 08-TSMD-MLY-25-26, తేదీ: 12.03.2026కు సంబంధించి ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు. ఇ టెండర్ ముగింపు తేదీ: 07.04.2026, 15:00 గంటలు. బిడ్డర్లు తమ అసలు / సవరించిన బిడ్లను ముగింపు తేదీ మరియు సమయం లోపు మాత్రమే సమర్పించగలరు. ఈ టెండరుకు సంబంధించి మాన్యువల్ (చేతిరాత) ద్వారా సమర్పించే బిడ్లకు అనుమతి లేదు; అటువంటి మాన్యువల్ బిడ్లు ఏవైనా అందినట్లయితే, వాటిని పరిగణనలోకి తీసుకోకుండా తిరస్కరించడం జరుగుతుంది.

1. పని వివరణ: HYB డివిజన్: TSMD/MLY: వందే భారత్ రైళ్ల కోసం నిర్వహణ మౌలిక సదుపాయాలు మరియు నిర్వహణ వసతుల ఆధునీకరణ / అభివృద్ధి. టెండరు అంచనా విలువ: ₹ 40,43,806/-. EMD (ముందస్తు ధరావత్తు): ₹ 80,900/-. పనుల పూర్తి గడువు: 12 నెలలు. టెండరు ముగింపు తేదీ: 07.04.2026.

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in

టెండరుకు సంబంధించిన పూర్తి వివరాలను వీక్షించగల నోటీసు బోర్డు స్థానం: DEE/TSMD/MLY కార్యాలయం, మౌలాలి, సికింద్రాబాద్ - 500047.

డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ / TSMD/MLY
A2669

మరిన్ని టెండర్ షరతులు / వివరాల కోసం మరియు టెండర్ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవడానికి, దయచేసి http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించండి.

# కర్ఫ్యూ సడలింపు

**షిల్లాంగ్:** మేఘాలయలో ఉద్రిక్తంగా మారిన రెండు జిల్లాలో నిత్యవసర వస్తువులు కొనుగోలు చేసుకోవడానికి శుక్రవారం కర్ఫ్యూ ను సడలించారు.వెస్ట్ గారో హిల్స్ జిల్లాలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు నాలుగు గంటల పాటు సడలించారు. ఉదయం 8గంటల నుండి సాయంత్రం5 గంటల వరకు ఎక్కువ కాలం పరిమితులు సడలించారని పొరుగు ఈస్ట్‌గారో హిల్స్ జిల్లాలో డిప్యూటీ కమిషనర్ ఆర్‌పి మారక్ తెలిపారు. పోలీస్ అధికారుల వివరాల ప్రకారం గారో హిల్స్ అటానమస్ డిస్ట్రిక్ కౌన్సిల్(జిహెచ్ఎడిసి) ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ సమయంలో ఈవారం మొదటగిరిజన, గిరిజనేతరుల వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. పోలీస్ ఫైరింగ్‌లో ఇద్దరు మృతి చెందారు. భారీ ఆస్థి నష్టం సంభవించింది. తురా పట్టణంలో కొన్ని భాగాల్లో దోపిడీ దాడులు,దహనాలు, విధ్వంస సంఘటనలు నమోదయ్యాయి.


తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ (భూ సేకరణ) శాఖ
ఫారం-VI
(ప్రాథమిక నోటిఫికేషన్)

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధమైనపరిహారాన్ని పొందే హక్కు చట్టం - 2013, కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు రూల్ 19 సబ్ రూల్ (1) ను అనుసరించి.

కలెక్టర్ ఫైల్ నం.G3/1268/2018 తేది: 12.03.2026
రెవెన్యూ డివిజనల్ అధికారి ఫైల్ నం. H/390/2026 తేది: 09.03.2026
గెజిట్ ఫైల్ నం. 18/2026 తేది: 12.03.2026

తెలంగాణ ప్రభుత్వము/ జిల్లా కలెక్టర్, సిద్దిపేట గారి ఆదేశానుసారం దిగువ నిర్దిష్ట పరచిన సిద్దిపేట జిల్లాలోని, కొమురవెల్లి మండలములోని అయినాపూర్, పోసాన్ పల్లి మరియు కొమురవెల్లి గ్రామములలో ఉన్న భూమి విస్తీర్ణం **ఎ. 31.25 1/2 గుంటలు** ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా జె చొక్కారావు దేవాదుల ప్రాజెక్టు కుడి కాలువ మరియు ఎడమ కాలువ నిర్మాణం నిమిత్తం కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరం అయి ఉన్నదని భావించినందున భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పన పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 లోని సెక్షన్ 11(1) అనుసరించి ఈ ప్రకటన జారీ చేయనైనది. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 63, IRRIGATION & CAD (LA.R&R / A2) DEPARTMENT, తేది: 29.07.2017 ద్వార నీటి పారుదల మరియు కమాండ్ ఏరియా డెవలప్ మెంట్ శాఖ వారు 10-A అనుసరించి సోషల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ మరియు ఆహార భద్రతను మినహాయింపు ఇవ్వనైనది.

కావున సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి మండలములోని అయినాపూర్, పోసాన్ పల్లి, మరియు కొమురవెల్లి గ్రామములలో ఉన్న భూమి విస్తీర్ణం **ఎ.31.25 1/2 గుంటలు** గల భూమి యొక్క వివరములు, ఈ క్రింద చూపిన భూసేకరణపనుల ప్రారంభ నిమిత్తం, ప్రాథమిక నోటిఫికేషన్ జారీచేయనైనది.

| క్ర.సం. | సర్వే నెం. | [illegible] | [illegible] | [illegible] | భూమి పట్టాదారు/ అనుభవదారు పేరు మరియు చిరునామా | తూర్పు | పడమర | ఉత్తరం | దక్షిణం | నిర్మాణాలు / వృక్షములు మరియు ఇతరములు (సంఖ్య మరియు రకంతో సహా) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| కొమురవెల్లి గ్రామము 1LA-D3-LMC | | | | | | | | | | |
| 1 | 438 | ప్రభుత్వ భూమి (అసైన్డ్ పట్టా) | ఖుష్కీ | 19-37 3/4 | అసైన్డ్ దార్ / ఇతరులు | 438 | 458 | 452 | 438 | |
| 2 | 441/A1/ 3/1 | పట్టా | ఖుష్కీ | 0-28 1/2 | పాశంకిష్టమ్మ భర్త సిద్దయ్య | 440 | 442 | 441 | 442 | |
| 3 | 442/B2/ 1 442/B2/ 2 3.442/B 3/1 4.442/B 4/1 5.442/B 4/2 | పట్టా | ఖుష్కీ | 0-35 | 1.కోల అన్న రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి 2.పండి సంపత్ యాదవ్ తండ్రి వెంకటయ్య 3. నాలువల రవీందర్ తండ్రి కిషన్ పటేల్ 4. బుర్ర జలజ భర్త మధు సూదన్ రెడ్డి 5. వుల్లానగుల ఏకనందం తండ్రి వెంకటరామయ్య | 440 | 438 | 441 | 438 | |
| 4 | 1.447/A 2/1 2.447/ A3 | పట్టా | ఖుష్కీ | 0-25 0-25 | 1.జంగపల్లి నారాయణ తండ్రి రాములు 2.జంగపల్లి రాజయ్య తండ్రి రాములు | 446 | 438 | 438 | 438 | |
| | | | | 0-22 1/2 | 1.జంగపల్లి లక్ష్మ య్యతండ్రి కొమురయ్య | | | | | |
| 5 | 452/A/3 /1 | పట్టా | ఖుష్కీ | 0-06 1/4 | సార్ల మీన్నమ్మ భర్త యాదయ్య | 478 | 452 | 477 | 438 | |
| | 452/B | | | 0-06 1/4 | Guniganti Farms Pvt Lmt @ BUSHARANI | | | | | |
| 6 | 1.478/B/ 1/1 2.478/B /4 3. 478/B/2 /1 4.478/B /3/1 | పట్టా | ఖుష్కీ | 0-07 1/4 | 1. ఓర రామ్మోహన్ తండ్రి రామచంద్రం 2. కొమురవెల్లి రమేష్ తండ్రి రాజేశం 3. సరాఫ్ చంద్రకళ భర్త మోహన్ దాస్ 4. అన్నడి రామకృష్ణ తండ్రి భూపతి రెడ్డి | 478 | 452 | 477 | 438 | |
| | 478/A2/ 1 | | | 0-23 | సార్ల రాజు తండ్రి మల్లయ్య | | | | | |
| కొమురవెల్లి గ్రామం మొత్తం విస్తీర్ణం : 24.16 1/2 | | | | | | | | | | |
| పోసానపల్లి TAIL CHANAL OF TUNNEL OG RMC | | | | | | | | | | |
| 1 | 242/E/1 | పట్టా | ఖుష్కీ | 0-12 | ఎర్రబోయిన బాలక్ష్మి తండ్రి మల్లయ్య | 243 | VB | 246 | 241 | |
| పొసన్ గ్రామం మొత్తం విస్తీర్ణం | | | | 0.12 | | | | | | |
| అయినాపూర్ 1LA-D3-LMC | | | | | | | | | | |
| 1 | 144 | పట్టా | ఖుష్కీ | 0.35 | బెజ్జంకి జయ ప్రకాశ్ రావు తండ్రి రాజగోపాల్ రావు (వుడెం గోవర్ధన్ రెడ్డి తండ్రి దశరధ రెడ్డి) | 145 | 143 | VB | 145 | |
| 2 | 143 | పట్టా | ఖుష్కీ | 0.07 | వుడెం గోవర్దన్ రెడ్డి తండ్రి దశరధరెడ్డి | 144 | 145 | | 142 | |
| 3 | 143 | పట్టా | ఖుష్కీ | 0.33 | 1. పాశం బాలయ్య తండ్రి మల్లయ్య 2. శరమల్లు కనకయ్య తండ్రి మల్లయ్య | 144 | 145 | | 142 | |
| | | పట్టా | ఖుష్కీ | 0.14 | అమరేందర్ రెడ్డి | 144 | 145 | | 142 | |
| 4 | 142 | పట్టా | ఖుష్కీ | 1.19 | వుడెం గోవర్ధన్ రెడ్డి తండ్రి దశరధ రెడ్డి | 145 | 143 | 143 | 140 | |
| 5 | 140 | ప్రభుత్వ భూమి | ఖుష్కీ | 3.09 | అసైన్డ్ దార్/ ఇతరులు | 143 | 136 | | 116 & 156 | |
| అయినాపూర్ గ్రామం మొత్తం విస్తీర్ణం | | | | 6.37 | | | | | | |
| కొమురవెల్లి మండలం మొత్తం విస్తీర్ణం | | | | 31.25 1/2 | | | | | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013, సెక్షన్ 11(1) ప్రకారం సంబంధిత భూయజమానులకు చట్టప్రకారం భూనష్టపరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారీచేయనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్ సిద్దిపేట మరియు భూసేకరణ అధికారి, సిద్దిపేట వారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యాలయాల పనివేళలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం / జిల్లా కలెక్టర్ సిద్దిపేట గారు మరియు భూసేకరణ అధికారి, సిద్దిపేట గారిని మరియు వారి సిబ్బంది ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్-12 ప్రకారం పై తెలిపిన భూములలో యేదేని ప్రదేశములో ప్రవేశించి సర్వే జరిపి భూకమతాన్ని కొలిచే అధికారం, భూమిని త్రవ్వటానికి లేదా భూ స్వరూపం తెలుపు బోర్ వెయ్యటానికి మరియు అవసరమైన ఇతర చర్యలు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, సిద్దిపేట గారి అనుమతి లేకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన తేది నుండి ఆ నోటిఫికేషన్ లో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి కొనుగోలు/ అమ్మకాలు/ తాకట్లకు సంబంధించిన చర్యలు చేపట్టరాదు.

ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అనంతరం పైన చూపిన భూములలో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైన భూసేకరణ పై సెక్షన్ 15 (1) ప్రకారం అభ్యంతరములు ఉన్నచో, ఇట్టి నోటిఫికేషన్ జారీ చేసిన (60) దినములలో భూసేకరణ అధికారి ముందు వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/- తహసిల్దార్, కొమురవెల్లి మండలం
సం/- రెవెన్యూ డివిజనల్ అధికారి సిద్దిపేట సిద్దిపేట జిల్లా
సం/- కలెక్టర్ సిద్దిపేట జిల్లా

DIPR RO NO. 1285/LA/PP/Advt/Pub/2025-26


# గ్యాస్ సిలిండర్లు ఎక్కడికి పోయాయి?

- ప్రధాని మోదీ అదృశ్యమయ్యారు
- ప్రతిపక్షాల విమర్శ : పార్లమెంట్ వెలుపల నిరసన ప్రదర్శన




**న్యూఢిల్లీ:**ఎల్‌పిజి సంక్షోభంపై దేశ వ్యాప్తంగా ప్రతిపక్ష పార్టీలు శుక్రవారం పలు విధాలుగా నిరసన ప్రదర్శనలు చేశారు. పార్లమెంటు కాంప్లెక్స్‌లోనూ ప్రతిపక్ష ఎంపిలు నిరసనలు తెలిపారు. పెట్రోలియం మంత్రి హర్దీప్ పూరి, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సమాధానం చెప్పాలని నినాదాలు చేశారు. ఉదయం 10.30 గంటల ప్రాంతంలో పార్లమెంట్ భవనం వెలుపల టిఎంసి ఎంపిలు పోస్టర్లు పట్టుకుని, 'ఎల్‌పిజి సంక్షోభం' అని నినదించారు. అధికార బిజెపిపై విమర్శలు చేస్తూ 'గ్యాస్ సిలిండర్లు ఎక్కడికి పోయాయి?' ప్రశ్నించారు. కాంగ్రెస్, ఇతర ఇండియా కూటమి పార్టీల ఎంపీలు కూడా నిరసనలో పాల్గొన్నారు. ప్రధాని మోదీ గ్యాస్ సిలిండర్లతో పాటు అదృశ్యమవుతున్నారు అని ఆరోపించారు. ఆయన లొంగిపోతున్నారని ప్రతిపక్ష ఎంపిలు నినాదాలు చేశారు. 'దేశంలో ఎల్‌పిజి సంక్షోభం తీవ్రమైంది. ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. బెంగాల్‌లో కూడా, ప్రధాన పంపిణీదారుల వద్ద వ్యవస్థలు క్రాష్ అవుతున్నందున, వారు మాన్యువల్ బుకింగ్‌లను ఆశ్రయిస్తున్నారు' అని టిఎంసి ఎంపి మహువా మొయిత్రా అన్నారు.'మీ కుటుంబాలు, వృద్ధులు, యువ తల్లిదండ్రులు సిలిండర్లను బుక్ చేసుకోవడానికి క్యూలో నిలబడి ఉన్నారు. ప్రభుత్వం రెండున్నర రోజుల్లో మీ సిలిండర్లను పొందవచ్చని సమాచారాన్ని విడుదల చేస్తోంది... మేము ప్రధానమంత్రిని సవాలు చేస్తున్నాము, బుకింగ్ చేసిన రెండున్నర రోజుల్లోపు ప్రజలు తమ సిలిండర్లను ఎక్కడికి తీసుకుంటున్నారో కనుక్కోమని మంత్రులను సవాలు చేస్తున్నాము' అని ఆమె అన్నారు. పెట్రోలియం మంత్రి దేశానికి అబద్ధం చెప్పారు అని, భారతదేశంలో 75 రోజుల విలువైన సామాగ్రి ఉందని ఆమె అన్నారు. 'ఇప్పుడు వారు నిత్యావసర వస్తువుల చట్టాన్ని అమలు చేసి కేవలం 25 రోజులు మాత్రమే అయింది. మనకు చెప్పేవి అబద్ధాలు. ప్రధానమంత్రి ఎక్కడ? ప్రధానమంత్రి గత ఐదు రోజులుగా సభకు రాలేదు' అని ఆమె అన్నారు. 'ఈ తీవ్రమైన సంక్షోభం కొనసాగుతున్నప్పుడు, ఆయన కేరళలో ఎన్నికల ప్రచారం చేస్తున్నారు; ఆయన ప్రధానమంత్రి కాదు, ఎన్నికల యంత్రంగా మారారు. ఇది నిజంగా సిగ్గుచేటు' అని మోయిత్రా మండిపడ్డారు. కొంతమంది ప్రతిపక్ష ఎంరిలు గ్యాస్ సిలిండర్ల పెద్ద కటౌట్‌లను పట్టుకోగా, మరికొందరు సిలిండర్లు, నినాదాలతో కూడిన పోస్టర్‌లను పట్టుకున్నారు. ఇండియా కూటమి ఎంపిలు ఏకంగా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికి ప్రయత్నించినప్పుడు 'మోదీ జిఎల్‌పిజి' అనే నినాదాలు ప్రతిధ్వనించాయి. పశ్చిమాసియా పరిస్థితి, భారతదేశంపై దాని ప్రభావంపై పూర్తి స్థాయి చర్చ జరగాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

**తక్షణ చర్యలు తీసుకోవాలి**

దేశంలోని అనేక ప్రాంతాల్లో ఎల్‌పిజి సిలిండర్ల కొరతను పరిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రతిపక్ష పార్టీలు శుక్రవారం కేంద్రాన్ని డిమాండ్ చేశాయి. అయితే అధికార కూటమి సభ్యులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మద్దతు ఇచ్చి, ఈ అంశంపై ప్రతిపక్షం ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. ఎల్‌పిజి పరిస్థితిపై భయాందోళనలు సృష్టిస్తున్న వారిని మోదీ విమర్శించిన విషయం విదితమే. బ్లాక్ మార్కెటింగ్, సిలిండర్ల నిల్వలను అరికట్టడానికి పర్యవేక్షణను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో జరిగిన ఎన్‌ఎక్స్‌టి శిఖరాగ్ర సమావేశంలో ప్రసంగించిన మోదీ, పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంఘర్షణ కారణంగా, ఏ దేశం కూడా ప్రభావితం కాకుండా ఉండలేదని, కానీ భారతదేశం ఈ సవాలును పరిష్కరించడానికి పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. కాగా, ఎల్‌పిజి సిలిండర్ల గురించి తీవ్రమైన ఆందోళనలు ఉన్నాయని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆందోళనలు ఉన్నాయని కాంగ్రెస్ నాయకుడు శశి థరూర్ పేర్కొన్నారు. అయినప్పటికీ కేంద్రం గల్ఫ్ దేశాలను సంప్రదించి శాంతి కోసం చొరవ తీసుకోవడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. దురదృష్టవశాత్తు, చాలా గృహాలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సిలిండర్ నుండి కలప , బొగ్గుకు మారాయని, సిలిండర్లు సులభంగా లభించకపోతే, అది నిజమైన సవాలుగా మారుతుందన్నారు. కొన్ని చోట్ల గ్యాస్ సిలిండర్లు లేకపోవడం వల్ల రెస్టారెంట్లు మూతపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను వీలైనంత త్వరగా అధిగమించడానికి దేశం ఐక్యంగా ఉండాలని సూచించారు. ఐదు రాష్ట్రాలు ఎన్నికలకు వెళ్తున్నాయని, ప్రచారం చేయాల్సిన వారికి కూడా పెట్రోల్, ప్రయాణించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో సజావుగా సరఫరా జరిగేలా చూసుకోవడంపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ ఎంపి కార్తీ చిదంబరం అన్నారు. వాణిజ్య సంస్థలు, దేశీయ వినియోగదారులు డిమాండ్‌పై గ్యాస్ పొందగలిగితే, ఎటువంటి భయాందోళన ఉండదవన్నారు. ప్రభుత్వం సరఫరా గొలుసుపై దృష్టి సారించి, గృహాలు, సంస్థలు రెండింటికీ తగినంత సరఫరాను నిర్ధారించాలలన్నారు. తృణమూల్ కాంగ్రెస్ నాయకుడు సౌగత రాయ్ కూడా పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు ఎల్‌పిజి లేకపోవడం వల్ల విద్యార్థులు, హోటళ్ళు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. పరిస్థితి నిజంగా చాలా దారుణంగా ఉందని, ఎల్‌పిజి లేకపోవడం వల్ల విద్యార్థులు, హోటళ్ళు ఇబ్బంది పడుతున్నాయని, కొన్ని తక్షణ చర్యలు తీసుకోవాలని రాయ్ అన్నారు.

## అవసరం లేకపోయినా గ్యాస్ బుక్ చేయొద్దు: కేంద్రం విజ్ఞప్తి

**న్యూఢిల్లీ :** పశ్చిమాసియా ఘర్షణలతో ఇంధన భయాలు నెలకొన్న వేళ.. దేశంలో ఎల్‌పిజి కొరత లేదని కేంద్రప్రభుత్వం పునరుద్ఘాటించింది. గ్యాస్ గురించి ఆందోళన చెందవద్దని, దేశీయంగా ఎల్‌పిజి ఉత్పత్తి 30 శాతం పెరిగిందని పెట్రోలియం శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో గ్యాస్ డిమాండ్‌లో భారీ వ్యత్యాసం కనిపిస్తోందని, అవసరం లేకపోయినా ఆందోళనతో బుకింగ్‌లు చేయొద్దని సూచించారు. 'యుద్ధానికి ముందు రోజుకు 55.7 లక్షల సిలిండర్లు బుక్ అయ్యేవి. ఇప్పుడు ఆ సంఖ్య అమాంతం 75.7 లక్షలకు పెరిగింది. అంటే ఆందోళనతో బుకింగ్‌లు పెరుగుతున్నాయని తెలుస్తోంది. ఎలాంటి వదంతులు వ్యాప్తి చేయొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం' అని ఆమె పేర్కొన్నారు. 'ముడిచమురు విషయానికొస్తే.. మనవద్ద 258 మిలియన్ మెట్రిక్ టన్నుల రిఫైనింగ్ సామర్థ్యం ఉంది. పెట్రోల్, డీజిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాం. ప్రస్తుత పరిస్థితుల్లో కచ్చితంగా దిగుమతులపై ఆధారపడాల్సిన అవసరం లేదు. మన రిఫైనరీలు 100 శాతం సామర్థ్యంతో పని చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు' అని అన్నారు.

## ఎంపిల సస్పెన్షన్ రద్దు చేయండి

- ప్రతిపక్ష ఎంపిల డిమాండ్

**న్యూఢిల్లీ:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి భాగంలో అనుచితంగా ప్రవర్తించారని ఆరోపిస్తూ ఏడుగురు కాంగ్రెస్ సభ్యులు, ఒక సిపిఐ(ఎం) ఎంపి సస్పెన్షన్‌నుకు గురయ్యారు. అయితే వారి సస్పెన్షన్ రద్దు చేయాలని ప్రభుత్వం, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను ప్రతిపక్షాలు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్, ఎస్‌పి చెందిన ధర్మేంద్ర యాదవ్, ఎన్‌సిపి (ఎస్‌పి)కి చెందిన సుప్రియా సూలే, డిఎంకెకి చెందిన కనిమొళి, టిఎంసికి చెందిన శతాబ్ది రాయ్ గురువారం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజును కలిసి ఎనిమిది మంది ప్రతిపక్ష ఎంపిల సస్పెన్షన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ఈ విషయాన్ని స్పీకర్‌తో చర్చిస్తానని రిజిజు వారికి హామీ ఇచ్చినట్లు వర్గాలు పేర్కొన్నాయి. శుక్రవారం జరిగిన బిఎసి సమావేశంలో కాంగ్రెస్ చీఫ్ విప్ కె. సురేష్ స్పీకర్, రిజిజుతో వద్ద ఈ అంశాన్ని లేవనెత్తారు. సంప్రదింపుల తర్వాత ఈ అంశంపై వారిని సంప్రదిస్తానని రిజిజు ప్రతిపక్షానికి చెప్పారని వర్గాలు తెలిపాయి. ప్రతిపక్షం, ప్రభుత్వం మధ్య సస్పెండ్ చేయబడిన ఎంపిల సమస్య మాత్రమే ఇరుకున పడుతోందని, పశ్చిమాసియా వివాదం, భారతదేశ ఇంధన భద్రతపై దాని ప్రభావంపై నిబంధన 193 కింద చర్చకు ప్రభుత్వం కూడా అంగీకరించే అవకాశం ఉందని వర్గాలు తెలిపాయి. కాగా, ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య వివాదం తీవ్రతరం కావడంతో, ఏడుగురు కాంగ్రెస్ సభ్యులు, ఒక సిపిఐ(ఎం) ఎంపి ఫిబ్రవరి 3న లోక్‌సభ నుంచి సస్పెండ్ అయ్యారు. ఏప్రిల్ 2న ముగిసే బడ్జెట్ సమావేశాల మిగిలిన భాగం వరకు వారి సస్పెన్షన్ కొనసాగనుంది. సస్పెండ చేయబడిన సభ్యుల్లో గుర్జీత్ సింగ్ అజ్లా, హిబి ఈడెన్, సి కిరణ్ కుమార్ రెడ్డి, అమరీందర్ సింగ్ రాజా వారింగ్, మాణికం ఠాగూర్, ప్రశాంత్ పడోల్ మరియు డీన్ కురియాకోస్ (అందరూ కాంగ్రెస్), ఎస్ వెంటకేశన్ (సిపిఐ(ఎం)) అన్నారు. అయితే సస్పెండ చేయబడిన ఎంపిలు పార్లమెంటు మకర్ ద్వార్ మెట్లపై కూర్చొని వివిధ అంశాలపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్నారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ సహా అనేక మంది ప్రతిపక్ష నాయకులు అప్పుడప్పుడు వారితో చేరారు.

## కొత్త పార్టీ పేరును ప్రకటించిన శశికళ


- 'ఆల్ ఇండియా పురచ్చి తలైవార్ మక్కల్ మున్నేత్ర కజగం'గా నామకరణం



**చెన్నై:** తమిళనాడు దివంగత మాజీ సిఎం జయలలిత సన్నిహితురాలు, అన్నాడిఎంకె మాజీ జనరల్ సెక్రటరీ వికె శశికళ.. కొత్త పార్టీని స్థాపించారు. ఆ పా ర్టీకి 'ఆల్ ఇండియా పురచ్చి తలైవార్ మక్కల్ మున్నేత్ర కజగం' అని నామకరం చేశారు. ఎఐపిటిఎంఎంకె పేరును శుక్రవారం ఆమె వెల్లడించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 24వ తేదీన రామనాథపురం జిల్లాలోని కాముతి లో జరిగిన సమావేశంలో పార్టీ జెండాను శశికళ ఆవిష్కరించిన విషయం తెలిసిందే. కొబ్బరిచెట్ల ఫార్మ్‌ను పార్టీ బొమ్మగా ప్రకటించారు. ప్రస్తుతం శశికళ వయసు 71 ఏళ్లు. త్వరలో తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. తమ పార్టీ సింబల్ ఐక్యతకు సంకేతం అని ఆమె అన్నారు. తమ పార్టీ ఓ ఉమ్మడి కుటుంబం తరహాలో పని చేస్తుందన్నారు.

## అప్‌డేట్ పేరుతో మోసం

- రూ. 4 లక్షలు కొల్లగొట్టిన సైబర్ నేరగాళ్లు
- మహారాష్ట్రలోని థానే జిల్లాలో ఘటన




**ముంబయి:** వంట గ్యాస్ కొరత నేపథ్యంలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. సైబర్ నేరగాళ్లు అప్‌డేట్ పేరుతో ఇద్దరు మహిళలను మోసగించారు. వారి బ్యాంకు ఖాతాల నుంచి రూ.4 లక్షలు కొల్లగొట్టారు. ఫిర్యాదులు అందుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మహారాష్ట్రలోని థానే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కల్యాణ్–డోంబివ్లి ప్రాంతానికి చెందిన ఇద్దరు మహిళలను సైబర్ నేరగాళ్లు టార్గెట్ చేశారు. గ్యాస్ కొరత నేపథ్యంలో మహానగర్ గ్యాస్ లిమిటెడ్ డిస్ట్రిబ్యూటర్ సంస్థ ప్రతినిధుల పేరుతో వారికి ఫోన్ చేశారు. గ్యాస్ సిలిండర్ కనెక్షన్ సమాచారం అప్‌డేట్ చేసుకోవాలని చెప్పారు. వారి మొబైల్ ఫోన్లకు ఎపికె ఫైల్ పంపారు. దానిని డౌన్‌లోడ్ చేయించి ఓపెన్ చేయించారు. కాగా, ఒక ఫారమ్ పూరించాలని ఇద్దరు హిళలకు సైబర్ నేరగాళ్లు సూచించారు. వారు ఆ ప్రక్రియ పూర్తి చేయగా వారి బ్యాంకు ఖాతాల నుంచి సుమారు రూ. 4 లక్షలు డెబిట్ అయ్యాయని మెసేజ్‌లు వచ్చాయి. మరోవైపు ఆందోళన చెందిన బాధిత మహిళలు డోంబివ్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఆన్‌లైన్ ఆర్థిక మోసాల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి సుహాస్ హెమాడే తెలిపారు. ఇరాన్ యుద్ధం వల్ల దేశంలో నెలకొన్న గ్యాస్ కొరత నేపథ్యంలో ఇలాంటి ఆన్‌లైన్ మోసాలు జరుగుతున్నాయని చెప్పారు. సైబర్ స్కామ్‌ల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## సెలవులు తప్పనిసరి చేస్తే ఎవరికీ ఉద్యోగాలు ఇవ్వరు

- సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు




**న్యూఢిల్లీ :** మహిళల నెలసరి సెలవులకు సంబంధించి దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మహిళా విద్యార్థులు, కార్మికులకు నెలసరి సెలవులు కల్పించే దేశవ్యాప్త విధానాన్ని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) స్వీకరించడానికి అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. రుతుక్రమ సెలవులు తప్పనిసరి చేస్తే ఎవరూ వారికి ఉద్యోగాలు ఇవ్వరని అభిప్రాయపడింది. అలాంటి చట్టం చేస్తే తాము పురుషుల కంటే తక్కువ అన్న భావన మహిళల్లో కలిగే అవకాశం ఉందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మల్యా బాగ్చీ బెంచ్ అభిప్రాయపడింది. సంస్థల యాజమాన్యాల మనస్తత్వం మీకు తెలియదంటూ ఫిటిషన్‌దారును ఉద్దేశించి వ్యాఖ్యానించింది. విచారణ సందర్భంగా, చట్టం ద్వారా నెలసరి సెలవులను తప్పనిసరి చేయడం వల్ల కలిగే సామాజిక పరిణామాల గురించి ప్రధాన న్యాయమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. ఆ విషయంలో మహిళల్లో నెలసరి అంశంపై అవగాహన కల్పించడం వేరని, దానిని సెన్సేషన్ చేయడం వేరని బెంచ్ పేర్కొంది. ఒకవేళ నెలసరి సెలవును తప్పనిసరి చేస్తూ చట్టాన్ని తీసుకువస్తే, ఆ మరుక్షణమే ఎవరూ వారిని నియమించుకోరని తెలిపింది. ఈ సందర్భంగా, పిటిషనర్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ఎం ఆర్ షంషద్, కొన్ని రాష్ట్రాలు, సంస్థలు ఇప్పటికే రుతుక్రమ సెలవులను కల్పించడానికి చర్యలు తీసుకున్నాయని ఆయన ఎత్తి చూపారు. అందుకు కేరళలో తీసుకున్న చర్యలను ఉదహరించారు. అక్కడ పాఠశాలల్లో సడలింపులు ప్రవేశపెట్టారని, అనేక ప్రైవేట్ కంపెనీలు స్వచ్ఛందంగా ఉద్యోగులకు సెలవులను అందించాయని ఆయన గుర్తుచేశారు. ఈ విషయంపై బెంచ్ స్పందిస్తూ, ఆ నిర్ణయాలన్నీ వారు స్వచ్ఛందంగా తీసుకున్నారని సిజెఐ అన్నారు. కానీ చట్టం ద్వారా అలాంటి నిబంధనలను తప్పనిసరి చేయవద్దని హెచ్చరించారు.


## FORMAT C-2

**Declaration about Criminal Antecedents of Candidates set up by the party**

*(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 201l (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)*

**Name of the Political Party: INDIAN NATIONAL CONGRESS**
**Name of Election : Biennial Elections to the Council of States (Rajya Sabha), 2026.**
**Name of State/UT : TELANGANA**

| 1. | 2. | 3. | 4. | | 5. | | |
|---|---|---|---|---|---|---|---|
| Sl. No. | Name of the Constituency | Name of Candidate | (A) Pending Criminal Cases | | (B) Details about cases of conviction for criminal cases | | |
| | | | Name of Court, Case No. & Status of the Case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of Court, Case No. & Status of theCase (s) | Description of Offence (s) & Punishment Imposed | Maximum Punishment Imposed |
| 1 | Election to The Council of States fromTelanganaState Legislative Assembly | Dr. Abhishek Manu Singhvi | Additional Chief Judicial Magistrate, (Economic Offence), Jodhpur. There is no case number as the procedure is that till cognizance is taken by the magistrate, no case number is assigned. Prosecution complaint filed before court of Ld. Addl. Chief Judicial Magistrate (Economic Offence) Jodhpur moved on 04.01.2021. Since 04.01.2021, no notice has been issued to the undersigned. These details were discovered by the undersigned pursuant to additional affidavit on behalf on CBDT served on undersigned on 07.01.2021 in WP 11176/20 at Delhi High Court. | Complaint is filed under section 276C (1), 277 of Income Tax Act 1961 read with Section 420 of IPC 1860. The IT department filed prosecution complaint for AY 2010-11, 2011-12, 2012-13 on 4.1.21 before the court of Ld. Addl. Chief Judicial Magistrate (Economic Offence) Jodhpur. Wherein the department has pleaded that the undersigned has inflated expenses causing wrongful loss to government and wrongful gain to himself and has willfully attempted to evade tax. | Not Applicable | Not Applicable | Not Applicable |

# ఇంతగా రాజీపడాలా?

పశ్చిమాసియాలో ప్రస్తుత యుద్ధానికి కారకులెవ్వరూ అని సామాన్యులను ప్రశ్నించినా ఇజ్రాయెల్, అమెరికా అని వెంటనే సమాధానం చెబుతారు. కానీ మన నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఆ మాత్రం ధైర్యం కోరవడింది. అమెరికాతో అది ఎంతగా రాజీపడిందో దాని చర్యలే నిరూపిస్తున్నవి. అయినా అది సిగ్గువిడిచి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ, 'మేము శాంతిని కోరుకుంటున్నాం', చర్చల ద్వారానే సమస్యలు పరిష్కరించుకోవాలి' అంటూ హితోపదేశాలు చేస్తున్నది. భారతదేశాన్ని అంతర్జాతీయంగా ఒక బలమైన వాణిగా నిలిపిన దాని సామ్రాజ్యవాద వ్యతిరేక, వలసవాద వ్యతిరేక అలీన విదేశాంగ విధానానికి సామ్రాజ్యవాద అనుకూల బిజెపి ప్రభుత్వం తిలోదకాలిచ్చింది. అలీనోద్యమ ఉన్నత పీఠం నుండి ఎప్పుడైతే ప్రభుత్వం తనకుతానుగా కిందకు దిగిందో గ్లోబల్ సౌత్ (భూగోళం దక్షిణార్ధగోళం లేదా పేద, అభివృద్ధి చెందుతున్న దేశాలు నాయకత్వాన్ని అది నైతికంగా కోల్పోయింది. తాజా అంతర్జాతీయ పరిణామాల్లో భారతదేశ నిష్క్రియాపరత్వం మోదీ ప్రభుత్వ పిరికితనాన్ని వెల్లడిస్తున్నది. అమెరికాతో పరస్పర ప్రయోజన దాయక వ్యాపార, శాస్త్ర, సాంకేతిక సంబంధాలు అభిలషణీయం. అయితే అధ్యక్షుడు ట్రంప్ వంగమంటే సాగిలపడినట్లుగా ఉంది ప్రధాని నరేంద్రమోదీ వ్యవహారం. ట్రంప్ ప్రపంచ టెర్రరిస్టులాగా వెనిజులాపై దాడిచేసి దాని అధ్యక్షుడు మదురో దంపతులను బందీలుగా అమెరికా పట్టకెళితే ఆ చర్యను ఖండించలేకపోవటం 140 కోట్ల జనాభా కలిగిన అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి, దాని 56 అంగుళాల ప్రధాన మంత్రికి తలవంపులు కాదా? పాలస్తీనా పితృదేశ డిమాండ్‌ను ఆదినుంచీ బలపరుస్తున్న, వారి పోరాటానికి సంఘీభావంగా నిలబడుతున్న భారతదేశం, గాజా స్ట్రిప్‌లో ఇజ్రాయెల్ సాగిస్తున్న మారణకాండను ఖండిస్తూ నోరెత్తలేకపోవటం ఎంతటి దౌర్భాగ్యం! పైగా మన ఘనత వహించిన ప్రధానమంత్రిగారు ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లి, పార్లమెంట్‌లో ప్రసంగిస్తూ ఇజ్రాయెల్‌పై పాలస్తీనా తీవ్రవాద సంస్థ హమస్ దాడిని టెర్రరిస్టు చర్యగా ఖండించారు. ఆ తర్వాత మూడేళ్లుగా ఇజ్రాయెల్ గాజాపై సాగిస్తున్న విధ్వంసం, బాల, వృద్ధులు, రోగులు సహా 70 వేల మందికి పైగా దుర్మరణం మోదీ కంటికి కనపడలేదు. ఇజ్రాయెల్‌తో సంఘీభావం ప్రకటించారు. ఆయన తిరుగు ప్రయాణమైన మరునాడే ఇజ్రాయెల్, అమెరికాలు జట్టుగా ఇరాన్‌పై బాంబుల వర్షం కురిపించాయి. ఆ దేశ సర్వోన్నతాధికారి అయతుల్లా అలీ ఖమేనీ సహా పలువురు ముఖ్యనేతలను హతమార్చితే ఆ ఘోరాన్ని ఖండించలేని పిరికితనాన్ని ప్రదర్శించింది మోదీ ప్రభుత్వం. వారం రోజుల తర్వాత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ అధికారి ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయానికి వెళ్లి ఖమేనీ మరణానికి సంతాపం తెలియజేసే లాంఛనం పూర్తి చేశారు. కాని రాజకీయ నాయకత్వానికి ఆ ధైర్యం ఎందుకు లేకపోయింది? ట్రంప్‌కు కోపం తెప్పించే ఏ పనీ చేయలేనంతగా నాయకత్వం దిగజారింది. రోజూ ఏదోక అంశంపై మీడియాలో యాగిచేసే బిజెపి వాగడంబరుల నోళ్లు ఈ అంశంపై ఎందుకు మూగపోయాయి? గల్ఫ్ దేశాలపై ఇరాన్ వైమానిక దాడులను ఖండిస్తూ ఐరాస భద్రతామండలి ముందుకు వచ్చిన ఒక తీర్మానానికి భారత ప్రభుత్వం సహ ప్రతిపాదకురాలు కావటంలో ఆశ్చర్యం లేదు. ఆ తీర్మానం పశ్చిమాసియాలో ప్రస్తుతం జరుగుతున్న యుద్ధంలో అమెరికా. ఇజ్రాయెల్ చర్యలను కాకుండా ఇరాన్ చర్యలను మాత్రమే ఖండించింది. గల్ఫ్ సహకారమండలి (జిసిసి),134 దేశాల తోడ్పాటుతో బుధవారం ప్రతిపాదించిన ఆ తీర్మానం జిసిసి సభ్యదేశాలపై ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్ సాగిస్తున్న దాడులన్నింటినీ 'తక్షణం నిలుపుదల' చేయాలని కోరింది. భద్రతామండలి సభ్యుల్లో 13మంది అనుకూలంగా ఓటు చేయగా రష్యా, చైనా ఓటింగ్‌లో పాల్గొనలేదు. అవి వీటో కూడా చేయలేదు. ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూసివేసిన చర్యలు, బెదిరింపుల ద్వారా ఆ జలమార్గం ద్వారా అంతర్జాతీయ నౌకారవాణాను అడ్డుకోవటాన్ని కూడా తీర్మానం ఖండించింది. అది సరైనదే. అయితే జిసిసి దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ ప్రతీకార దాడులకు హేతువైన అమెరికా, ఇజ్రాయెల్ బాంబుదాడులను ఖండించకపోవటం ధర్మబద్ధం అవుతుందా? ఇరాన్‌నే ఖండించటం న్యాయసమ్మతమా! తీర్మానానికి కోస్పాన్సర్‌గా ఉండటానికి భారత ప్రభుత్వం చెప్పిన కారణం చిత్రంగా ఉంది. 'జిసిసి దేశాల్లో పెద్ద సంఖ్యలో భారతీయ సంతతి పనిచేస్తున్నారు. వారి బాగోగులు, సంక్షేమం మాకు అత్యంత ప్రాధాన్యం . మా ఇంధన అవసరాలు తీర్చుకోవటానికి కూడా మాకు గల్ఫ్ ఎంతో ముఖ్యం. అని విదేశాంగ శాఖ అధికారప్రతినిధి రణధీర్ జైశ్వాల్ సమర్థించారు. ఇరాన్‌లో కూడా 9వేల మంది భారతీయులున్నారు. భారత్ 2019 నుంచి ఆయిలు దిగుమతులు నిలిపివేసింది. విశాఖపట్నంలో నావికా విన్యాసాల్లో పాల్గొని తిరిగి వెళుతున్న ఇరాన్ నౌక 'ఐరిస్ దేన'ను హిందూమహాసముద్ర జల్లాలో మన అంతర్జాతీయ జలాలకు దగ్గర్లో అమెరికా జలాంతర్గామి పేల్చివేస్తే నోరువిప్పని మన ప్రభుత్వం అమెరికా, ఇజ్రాయెల్ దురాగతాలకు వ్యతిరేకంగా నోరువిప్పాలని ఆశించటం అత్యాశే అవుతుంది. ●



## రాజ్యాంగం ప్రజల గొంతుక

రాజ్యాంగం ప్రజల గొంతుక, నాథూరామ్ గాడ్సే, వీర్ సావర్కర్‌లది కాదు. తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యాంగ సిద్ధాంతాన్ని పాటించరు. మోదీ ఎప్‌స్టీన్, గౌతమ్ అదానీతో రాజీ పడడం వల్ల అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందంలో భారత్ ప్రయోజనం పొందలేకపోయిందది. నరేంద్ర మోదీ ఇకపై భారతదేశ ప్రధాని కాదు. ఆయన అమెరికా కోసం పనిచేస్తున్నారు. కాంగ్రెస్ పేదల పార్టీగా మారింది. అదే సమయంలో బిజెపి మాత్రం ధనవంతుల పార్టీగా మారింది. బిజెపి, మోదీ దేశ సంపద మొత్తాన్ని అదానీ చేతుల్లో పెట్టేశారు.

లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ



# వెదురు బతుకులకు ప్లాస్టిక్ ఉరి

**మూలన పడుతున్న మేదరి కులవృత్తి.. అల్లికల బతుకుల ఆకలి కేకలు**

ఒకప్పుడు పల్లెల్లో వెదురు అల్లికల సవ్వడి విరివిగా వినిపించేది. చాటలు, గంపలు, తట్టలు లేని ఇల్లు ఉండేది కాదు. కానీ కాలక్రమేణా ప్లాస్టిక్ వస్తువుల వినియోగం పెరగడంతో మేదర వృత్తిపై ఆధారపడిన కుటుంబాల జీవనం అస్తవ్యస్తంగా మారింది. వెదురుతో అద్భుతమైన కళాఖండాలను సృష్టించే మహేంద్రులు నేడు ఉపాధి కరువై రోడ్డున పడుతున్నారు. అడవి నుంచి వెదురు సేకరణలో అటవీ అధికారుల ఆంక్షలు, మార్కెట్లో ప్లాస్టిక్ పోటీ వెరసి ఈ కుల వృత్తి అంతరించిపోయే దశకు చేరుకుంది. రాబోయే రోజుల్లో మేదరి వృత్తి కేవలం పుస్తకాలకే పరిమితమయ్యే ప్రమాదం కనిపిస్తోంది.

### శ్రమకు అందని ప్రతిఫలం కన్నీరు పెడుతున్న కళ

మేదరులు ఎక్కడ వెదురు విరివిగా దొరుకుతుందో అక్కడికి వెళ్లి శ్రమకోర్చి వెదురును సేకరిస్తారు. వాటిని నిలువునా చీల్చి, ఎండబెట్టి, ఎంతో ఓపికతో అల్లికలు చేస్తారు. ఇలా అల్లిన వస్తువులను అంగళ్లలో, వార సంతల్లో విక్రయిస్తే వచ్చే కొద్దిపాటి ఆదాయంతోనే వారి జీవనం సాగుతుంది. గతంలో ధాన్యపు గుమ్ములు, గొర్రెల తడకలు, నిచ్చెనలు, తరాజులు వెదురు తడకలు, బుట్టలు, చాటలు, గంపలు, పెళ్లి పందిళ్లకు వాడే సామగ్రి, మొక్కల పెంపకానికి కావాల్సిన చిన్న బుట్టలు,పూలతొట్టీలు, విసనకర్రలు, పొయ్యి గొట్టాలు, ఆట వస్తువులు, తరాజు బుట్టలు వంటి వస్తువులను మేదరులు ఎంతో కళాత్మకంగా తీర్చిదిద్దుతారు. ప్లాస్టిక్ వాడకం పెరగడంతో ఈ సహజసిద్ధమైన వస్తువులకు ఆదరణ తగ్గిపోయింది. మేదరుల కష్టం గిట్టుబాటు కావడం లేదు. కుటుంబమంతా రేయింబవళ్లు కష్టపడినా కనీసం రోజువారీ కూలీ కూడా రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ముడిసరుకు కొరత.. అధికారుల ఆంక్షలు

గతంలో అడవులు దట్టంగా ఉండటం వల్ల కంక బొంగులు విరివిగా లభించేవి. కానీ అడవులు అంతరిస్తుండటంతో ముడిసరుకు కొరత ఏర్పడింది. అడవి నుంచి వెదురు తెచ్చుకుందామంటే అటవీ అధికారులు ఆంక్షలు విధిస్తున్నారని, దీనివల్ల వృత్తిని కొనసాగించడం భారంగా మారిందని బాధితులు పేర్కొంటున్నారు. ముడిసరుకు లభించక, తయారు చేసిన వస్తువులకు ఆదరణ లేక మేదరి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయి. పిల్లల చదువులు, ఇతర అవసరాలకు కూడా సంపాదన సరిపోని దుర్భర స్థితిలో వీరు కాలం వెళ్లదీస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సబ్సిడీ రుణాలు, పింఛన్లు అందించి ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

### కుటుంబ పోషణ భారంగా మారింది



నా వయస్సు 60 ఏళ్లు. గత 45 ఏళ్లుగా మేదరి వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నాను. అటవీ అధికారులు అడవి నుంచి వెదురును తీసుకురానివ్వడం లేదు. దీని వల్ల కుటుంబ పోషణ భారంగా మారింది. బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు అందించి ప్రభుత్వం మేదరులను ప్రోత్సహించాలి. లేకపోతే ఈ కులవృత్తి పూర్తిగా కనిపించకుండా పోతుంది.

– పర్ల కనకయ్య, మేదరి వృత్తిదారుడు

### ముడిసరుకు అందించి చేయూతనివ్వాలి



నేను చిన్నప్పటి నుంచి వెదురు అల్లికల పనిలోనే ఉన్నాను. ప్లాస్టిక్ వాడకం పెరగడంతో మా వస్తువులను ఎవరూ కొనడం లేదు. ప్రభుత్వం స్పందించి మాకు ముడిసరుకు అందజేయాలి. అలాగే వృత్తిపై ఆధారపడిన వృద్ధులకు పింఛన్లు ఇచ్చి ఆదుకుంటే మా కుటుంబాలకు కొంత ఊరట లభిస్తుంది.

సరోజ, పొనకల్

పార్ల శంకర్, ప్రజాపక్షం విలేకరి జన్నారం

# నిజాం గుండెల్లో రణభేరి మోగించిన అనభేరి

**నేడు మహ్మదాపూర్ అమరవీరుల 78వ వర్ధంతి**



చాడ వెంకట్‌రెడ్డి
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు నిజాం గుండెల్లో రణభేరి మ్రోగించిన అనభేరి ప్రభాకర్ రావు, సింగిరెడ్డి భూపతి రెడ్డితో పాటు మరో 10 మంది అమర వీరుల 78వ వర్ధంతిని నేడు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రధాన కూరగాయల మార్కెట్ వద్ద గల అనభేరి ప్రభాకర్ రావు స్మారక విగ్రహం వద్ద, సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ గ్రామ శివారులోని గుట్టల్లో అమరుల స్మారక స్థూపాల వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ. సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నివాళ్ళర్పించి వారిని స్మరించుకునే కార్యక్రమం ప్రతీ సంవత్సరం నిర్వహించుకోవడం కమ్యూనిస్టుల బాధ్యతగా భావిస్తున్నాం, సంతోషిస్తున్నం. అనభేరి ప్రభాకర్ రావు కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో అనభేరి వెంకటేశ్వరరావు, రాధాబాయి దంపతులకు 1910 ఆగస్టు15న రెండవ సంతానంగా జన్మించారు. 400 వందల ఎకరాలకు పైగా భూములున్న దేశ దేశ్‌ముఖ్‌ల కుటుంబంలో జన్మించిన అనభేరి ప్రభాకర్ రావు ప్రాథమిక విద్యను కరీంనగర్‌లో అభ్యసించి అనంతరం మచిలీపట్నంలో కొన్నాళ్లపాటు చదువుకొని, హైదరాబాద్‌లోని రెడ్డి హాస్టల్‌లో ఉంటూ చాదర్ ఘాట్ హైస్కూల్లో పదవ తరగతి పూర్తి చేశాడు. నిజాం కళాశాలలో ఇంటర్ చదివారు. ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా చిన్న వయస్సులోనే సరళా దేవితో అనభేరి ప్రభాకర్ రావుకు వివాహం జరిగింది. ఆ దంపతులకు సులోచనా దేవి, శకుంతలా దేవి, విప్లవ కుమారి అను ముగ్గురు కుమార్తెలు జన్మించారు. తన స్వగ్రామంలో పటేల్, పట్వారీ, భూస్వామ్య విధానాలకు స్వస్తి పలకాలని, వెట్టి చాకిరి, బానిసత్వం ఉండకూడదని భావించి పాలేరుల పిల్లలను బడిలో చేర్పించాడు గ్రామంలో రైతు మహాసభలు నిర్వహించి వారిని చైతన్యపరిచారు. గ్రామంలో సహకార సంఘాలను ఏర్పాటు చేశాడు, కరీంనగర్‌లో చేనేత సహకార సంఘం ఏర్పాటు చేసి ఆ రోజుల్లోనే 30వేల మందికి రేషన్ కార్డులు ఇప్పించాడు.1942 నుండి 1946 వరకు ఆ సంఘానికి రాష్ట్ర అధ్యక్షులుగా పని చేశాడు. విద్యార్థి దశలోనే నిజాం పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించడం మొదలుపెట్టాడు. ఆంధ్ర మహాసభ పేరుతో బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి, మాఖ్దూమ్ మోహియుద్దీన్ లాంటి గొప్ప నాయకులు నిర్వహించే సభలు, సమావేశాలకు ఆకర్షితుడై, వారి ఆదేశాలకు అనుగుణంగా ఆంధ్ర మహాసభ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొన్నాడు. 1936 సిరిసిల్లలో జరిగిన ఆంధ్ర మహాసభ నాల్గవ ప్లీనరీలో అనభేరి ప్రభాకర్ రావు కీలక భూమిక పోషించాడు. భారత కమ్యూనిస్టు పార్టీ కరీంనగర్ జిల్లా మొట్టమొదటి కార్యదర్శిగా పనిచేశారు. హైదరాబాద్ సంస్థానంలో నిజాం నవాబుల ఆగడాలు రోజురోజుకు పెట్రేగిపోతున్న రోజుల్లో భూస్వామ్య వ్యవస్థపై, రజాకారుల ఆగడాలపై, గ్రామాల్లో పటేల్ పట్వారీల ఆధిపత్యాన్ని ఎదిరించడానికి ముందుకు వచ్చాడు. 1947లో సెప్టెంబర్ 11న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి రావి నారాయణరెడ్డి,బద్దం ఎల్లారెడ్డి, మఖ్దూం మోహియుద్దీన్‌లు పిలుపనివ్వడంతో వందలాది మంది యువకులు దళాలుగా ఏర్పడి ఉద్యమించడానికి ముందుకు రావడంతో వారందరికీ అనభేరి ప్రభాకర్ రావు నాయకత్వం వహించారు. విజయవాడ, చందా, సిరివంచ,అదిలాబాద్, కరీంనగర్ దళాలకు శిక్షణ ఇచ్చాడు. మొట్టమొదటి దళం అనభేరి ప్రభాకర్ రావు గారిదే ఆయన ఒక్కని వద్దనే స్టెన్‌గన్ ఉండేది.హైదరాబాద్ సంస్థానంలోని నిజాం నవాబు వారి తాబేదారులైన దేశ్‌ముఖ్ లు, దొరలు, పటేల్, పట్వారీలు, రజాకార్ పోలీసులు ప్రజలను పట్టిపీడిస్తూ, పన్నులు వసూలు చేస్తూ, మహిళలను వివస్త్రలను చేసి అత్యాచారాలకు ఒడిగడుతుంటే చూస్తూ ఊరుకోక చావుకు ఎదురెళ్లి నిజాం ఆధిపత్యాన్ని ప్రశ్నించడం కోసం, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఉవ్వెత్తున సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అనగారిన వర్గాలకు, పీడిత ప్రజలకు, మహిళలకు అండగా నిలిచి నిజాం నవాబు రజాకార్ల తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి వీరోచితంగా పోరాడిన గొప్ప విప్లవకారుడు అనభేరి ప్రభాకర్ రావు. భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేస్తున్న అనభేరి ప్రభాకర్ రావుకు తాలూకాదార్ పదవి ఇస్తానని నిజాం సర్కార్ కబురు పెట్టినా లెక్కచేయలేదు. నిజాం సర్కార్ అనభేరిపై నజర్ బంద్ ప్రకటించినా సర్కార్‌కు నిద్రలేకుండా చేసిన ధైర్యశీలీ అనభేరి. నిజాం నవాబుకు, రజాకార్ పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న అనభేరి ప్రభాకర్ రావుని పట్టిస్తే రూ.50 వేల నజరానా ఇస్తామని నిజాం ప్రభుత్వం ప్రకటించిందంటే అనభేరి వారికి ఎంతటి టార్గెట్ అయ్యాడో అర్థం చేసుకోవచ్చు. అణభేరిని లొంగదీసుకోవడం కోసం నిజాం సర్కార్ చేయని ప్రయత్నం లేదు. నేనెప్పుడూ పేదల పక్షమే అని చాటిచెప్పిన గొప్ప విప్లవ యోధుడు అనభేరి ప్రభాకర్ రావు.1948 మార్చి 14 న అనభేరి ప్రభాకర్ రావు, సింగిరెడ్డి భూపతి రెడ్డిల దళం హుస్నాబాద్‌కు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న మహమ్మదాపూర్ గ్రామంలో భోజనం చేస్తుండగా రజాకార్ పోలీసులు చుట్టుముట్టడంతో గ్రామంలో అయితే అమాయక ప్రజల ప్రాణాలకు ప్రమాదం జరుగుతుందనే ఉద్దేశ్యంతో దళమంతా గ్రామ సమీపాన గల గుట్టల వైపు పరిగెత్తింది. దళ సభ్యులు నలుదిక్కులు వెళ్లగా రజాకార్లు కాల్పులు జరపగా దళ సభ్యులు ఒక్కొక్కరుగా నేలకొరుగుతుంటే రజాకార్లపై అనభేరి ప్రభాకర్ రావు వారిని కాపాడడానికి కాల్పులు జరుపుతూ గుట్ట ఎక్కుతుంటే సింగిరెడ్డి భూపతి రెడ్డి అన్నా అని పిలవడంతో అటుగా చూసిన అనభేరి చేతిపై రజాకార్ల కాల్పులు జరిపారు. అయినా మొక్కవోని ధైర్యంతో ఇద్దరు రజాకార్ పోలీసులను చంపారు. అనభేరిని నిరాయుధున్ని చేసి కాల్చి చంపారు. ఆ వీరోచిత పోరాటంలో ప్రభాకర్ రావుతో పాటు దళంలోని తాడూరు గ్రామానికి చెందిన సింగిరెడ్డి భూపతి రెడ్డి, ఓగులాపూర్ గ్రామానికి చెందిన ముస్కు చొక్కా రెడ్డి, ఏలేటి మల్లారెడ్డి, సోమారంపేట గ్రామానికి చెందిన అయిరెడ్డి భూంరెడ్డి, పోరెడ్డి రాంరెడ్డి, బేగంపేట గ్రామానికి చెందిన తూమోజు నారాయణ, నల్గొండ జిల్లాకు చెందిన బి.దామోదర్ రెడ్డి, గాలిపెల్లి గ్రామానికి చెందిన ఇల్లందుల పాపయ్య, రేగడిమద్దికుంట గ్రామానికి చెందిన నల్లగొండ రాజారాం, సిక్కుడు సాయిలు,రేపాక గ్రామానికి చెందిన రొండ్ల మాధవ రెడ్డిలు మొత్తం 12 మంది వీరులు వీరోచితంగా పోరాడి అసువులు బాశారు. దేశ స్వాతంత్ర్యం కోసం, హైదరాబాద్ సంస్థానంలోని నిజాం సర్కారుకు వ్యతిరేకంగా తాడిత, పీడిత ప్రజలకు అండగా నిలిచి వీరోచితంగా పోరాడి తన ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసిన అనభేరి ప్రభాకర్ రావు లాంటి మహనీయుని విగ్రహాన్ని కరీంనగర్ నడిబొడ్డున ప్రధాన కూరగాయల మార్కెట్ చౌరస్తా వద్ద 1994 జనవరి 12న నాటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగింది.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో అనేక రాజకీయ పార్టీలు మహ్మదాపూర్ అమరుల త్యాగాలను కొనియాడి నేడు విస్మరించడం కొంత బాధ కలిగించినప్పటికీ భారత కమ్యూనిస్టు పార్టీ గత 77 సంవత్సరాలుగా మహ్మదాపూర్ అమరవీరులను స్మరిస్తూ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో మార్చి 14న కరీంనగర్,మహ్మదాపూర్,హుస్నాబాద్‌లో అమరవీరుల 78వ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.





# సామాన్యులకు చేరువైతేనే రైల్వే ప్రయాణానికి సార్థకత

దూర ప్రయాణాలు చేయవలసిన పేదలకు, సామాన్యులకు, మధ్య తరగతి వాళ్లకు రైళ్ళను మించిన రవాణా సౌకర్యం మరొకటి ఉండదు. ఈ రైళ్లు పేదలకు మరింత అందుబాటులో ఉంటేనే సామాన్యుని కష్టాలు తీరి రైళ్లలో సుఖ ప్రయాణం సాధ్యమవుతుంది. పేదలు అత్యధికంగా ఉండే మన దేశంలో స్లీపర్ క్లాస్ బోగీలు, జనరల్ బోగీలలో విపరీతమైన రద్దీ కారణంగా సామాన్య ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వృద్ధులు, రోగులు, చిన్నపిల్లలు ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి ప్రయాణం చేసే క్రమంలో కనీసం రైలు బోగీలోకి ప్రవేశించ లేనంత రద్దీ ప్రధాన కారణమవుతుంది. దేశవ్యాప్తంగా 19 రైల్వే జోన్లు, 70 రైల్వే డివిజన్ల ద్వారా సంవత్సరానికి దాదాపు 715 కోట్ల మంది రైల్వే ప్రయాణికులు దేశంలోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ప్రయాణిస్తున్నారు. ప్రతి సంవత్సరం దాదాపు 634 కోట్ల మంది ప్రయాణికులు రిజర్వేషన్ లేని జనరల్ క్లాస్, సెకెండ్ క్లాస్ ప్రయాణాలు సాగిస్తుండగా, దాదాపు 81 కోట్ల మంది ప్రయాణికులు స్లీపర్ క్లాస్, ఎసి బోగీలలో ప్రయాణాలు సాగిస్తున్నారు. కోట్ల మంది ప్రయాణికులు తాము భరించగలిగే రైలు చార్జీలతో, రిజర్వేషన్ లేని క్లాసులోనే ప్రయాణం చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. నిర్వహణ, మేనేజ్ మెంట్, మౌలిక సదుపాయాల కల్పన, నూతన ప్రాజెక్టుల కోసం 2025–26 బడ్జెట్‌లో 2,52,300 కోట్లు కేంద్ర ప్రభుత్వం రైల్వే శాఖకు కేటాయించింది. దానిలో రెండు కోట్ల మూడు లక్షల 138 కోట్లు అనగా 80% పైచిలుకు నిధులు కేటాయింపుల మేరకు వినియోగించబడ్డవి. నూతన ట్రాకులు, మౌలికి వసతులు కల్పన, విద్యుదీకరణ, రక్షణ చర్యలకు, ఎసి, నాన్ ఎసి బోగీలు ఆధునీకరించడానికి, రైల్వే స్టేషన్లను ఆధునికరించడానికి ఈ నిధులు అత్యధికంగా వెచ్చించడం జరిగింది. బ్రాడ్ గేజ్ రూట్లలో దాదాపు 99 శాతం విద్యుదీకరణ పూర్తయింది. రైల్వే మార్గాలలో వివిధ ముఖ్యమైన లైన్లను కలుపుతూ స్టేషన్లకు చేర్చే విధంగా దాదాపు 69 వేల 181 కిలోమీటర్ల మెయిన్ ట్రాక్‌లైన్‌లు ఉన్నాయి. ఇది కాకుండా 1,09,748 కిలోమీటర్ల మల్టిపుల్ ట్రాకులు అనేక బిజీ రూట్ల ద్వారా ప్రయాణికులతో పాటు వస్తు సేవల రవాణా కూడా జరుగుతున్నది. అదనపు ట్రాకులు వివిధ యార్డులకు వేసిన ట్రాకులు మొత్తం కలిపి 1,35, 200 కిలోమీటర్ల రవాణా మార్గం రైల్వే శాఖకు దేశవ్యాప్తంగా ఉన్నది.

### 'మెరుగైన సౌకర్యాలతో సమస్యల పరిష్కారం'

అత్యధిక ప్రయాణికులు గత్యంతరం లేని పరిస్థితుల్లోనే సాధారణ భోగిలలో ప్రయాణం సాగిస్తున్నారు. స్లీపర్ భోగిలలో ప్రయాణానికి సిద్ధపడితే దాదాపు 50% అదనపు చార్జీలు చెల్లించవలసి ఉంటుంది. వీటి కన్నా ఎసి క్లాస్‌ల ప్రయాణానికి 100% పైగా అదనపు చార్జీలు చెల్లించి టికెట్ కొనుగోలు చేయాల్సి వస్తుంది. వందే భారత్, రాజధాని, శతాబ్ది లాంటి ఎక్స్ ప్రెస్ రైళ్లలో కేవలం ఎసి బోగీలు తప్ప సాధారణ బోగీలు ఉండడం లేదు. దీంతో సామాన్యులు ఆ రైళ్లలో ప్రయాణించలేని పరిస్థితి ఉన్నది. జనరల్ బోగీలు, స్లీపర్ క్లాస్ బోగీలను ఇలాంటి రైలులో చేర్చక పోవడం వల్ల ప్రయాణికులకున్న హక్కులు ప్రశ్నార్థకం అవుతున్నాయి.



కోటానుకోట్ల మంది సాధారణ ప్రజలు అత్యధికంగా నివసించే భారతదేశం లాంటి దేశాల్లో ఈ తరగతి ప్రయాణికుల పైనే తీవ్ర ప్రభావం చూపుతుంది.

### 'ఆధునిక టెక్నాలజీ వినియోగంతో ఉత్తమ సేవలు'

రాజ్యాంగంలోని అధికరణం 19 (డి) ద్వారా సంక్రమించిన హక్కుల పట్ల ప్రభుత్వం దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది. ఆధునిక టెక్నాలజీ, కృత్రిమ మేధ (ఏఐ) తదితర మాధ్యమాల ద్వారా రైలు ప్రయాణికులకు సంబంధించిన అంశాలపై పూర్తి సమాచారం పొందవచ్చు. ఏ రైలు రద్దీగా ఉందో ఏ కోచ్ లో రద్దీగా ఉందో కూడా తెలుసుకోవచ్చు. దానికి అనుగుణంగా సౌకర్యాలు కల్పించవచ్చు. ప్రజలకు వారికున్న ఆర్థిక వెసులుబాటు అనుసరించి ఆయా తరగతుల్లో ప్రయాణించే సందర్భంలో ఎసి క్లాస్‌లో ఉన్నన్ని సదుపాయాలు జనరల్ క్లాసులు ఉండవు. ముఖ్యంగా ఎసి క్లాస్ ప్రయాణికులకు టికెట్ ధరలోనే ఆహార పదార్థాలు సరఫరా చేయడం భోజనం టిఫిన్ వగైరాలు అందిస్తారు. కానీ లెక్కకు మించి ప్రయాణించే సాధారణ ప్రయాణికుల విషయంలో మాత్రం ఇది వర్తించకుండా ఉన్నది. దూర ప్రయాణం చేసే రైళ్లలో పేదలకు సరైన తాగునీరు గాని శుభ్రమైన మరుగుదొడ్లు గాని ఉండడం లేదు అదేవిధంగా ఎసి బోగీలో ఇచ్చిన ప్రకారం రాత్రి ప్రయాణాల్లో సాధారణ భోగిలలో దుప్పట్లు, చెద్దర్లు, బ్లాంకెట్లు, దిండ్లు, చేతి రుమాళ్ళు ఇవ్వడం లేదు. ప్రభుత్వ పథకాలు గాని, సదుపాయాలు గాని దేశంలో అత్యధికంగా ఉన్న పేదలను దృష్టిలో పెట్టుకొని రూపకల్పన చేస్తున్నవే. రైల్వే ప్రయాణం కేవలం ఉన్నత వర్గాల కు సంబంధించినదే అనే అపవాదు తొలగాలి. ఎసి క్లాస్‌లో మొదటి, రెండవ తరగతిలో ప్రయాణించే వాళ్లకు ఉన్న వసతులకు అనుగుణంగా జనరల్, సాధారణ భోగిలలో కూడా ఈ సదుపాయాలు కల్పించాలి.బడుగు బలహీన వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రజా రవాణా సౌకర్యాలు అయిన రైల్వే, ఇతర రవాణా ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా కార్యాచరణ చేపట్టాలి. రోజురోజుకు తీవ్ర రూపం దాలుస్తున్న శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని, రైల్వే రవాణా సదుపాయాలను మెరుగుపరిస్తే ప్రజలు తమ సొంత వాహనాలను, ప్రైవేటు వాహనాలను ఉపయోగించకుండా నేరుగా ఈ సౌకర్యాలను అందిపుచ్చుకుంటారు. తద్వారా పెద్దపెద్ద పట్టణాల్లో ట్రాఫిక్ సమస్యలకు చరమగీతం పాడినట్లు అవుతుంది.రైలులో అమ్మే ఆహార పదార్థాల విషయంలో గాని స్టేషన్‌లోని స్టాళ్లలో అమ్మే వస్తువులను, ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారమే అమ్మే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలి. రైల్వే స్టేషన్లలో విశ్రాంతి గదుల కేటాయింపులు, ఇతర సౌకర్యాలు, కేవలం వ్యాపార దృక్పథమే కాకుండా సామాజిక సేవ, వసతుల కల్పన లకు పెద్దపీట వేసినప్పుడే రైల్వే ప్రయాణికుల ప్రయోజనాలు నెరవేరుతాయి. రైల్వే ప్రయాణాలలో జరిగే ఇబ్బందులు, సేవా లోపాల పట్ల ఫిర్యాదు చేసే అవకాశం ప్రయాణికులకు ఉన్నా, అవి నామమాత్రంగానే కొనసాగుతున్నాయి. రవాణా సాధనాలను కార్పొరేట్ శక్తుల కోసం ప్రైవేటీకరించకుండా పేదసాధలకు ఆ రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉన్నప్పుడే, రైల్వే ప్రయాణికుల ప్రయాణాలు ఫలప్రదం అవుతాయి. అమృత్ 2.0 లాంటి పథకాల ద్వారా వేల కోట్ల రూపాయల కేటాయింపులు జరిపి, రైల్వే స్టేషన్లను ఆధునికరించడం మౌలిక వసతుల సదుపాయాలు కల్పించడం యుద్ధ ప్రతిపాదన కొనసాగుతున్న తరుణంలో సాధారణ మరియు స్లీపర్ క్లాస్ ప్రయాణికుల వసతుల విషయంలో కూడా రైల్వే శాఖ సముచిత నిర్ణయం తీసుకుంటే అందరూ హర్షిస్తారు.

– పగడాల శివప్రసాద్

## ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం : కృష్ణారెడ్డి

**ప్రజాపక్షం/కొందుర్గు:** ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ వరకు వేయనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ చైర్మెన్ దామోదర్‌రెడ్డి, కొందుర్గు సర్పంచ్ ప్రభాకర్, ఉప సర్పంచ్ చంద్రశేఖర్, ఎస్‌ఐ రవీందర్ నాయక్, ఎస్‌ఐ చైత్రనాయక్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మహేందర్, కాంగ్రెస్ నేతలు రామయ్య గౌడ్, బజ్జిగారి నర్సింలు, బ్యాగరి రవి, నరేందర్, కృష్ణయ్య, జిబి కృష్ణ, వార్డు సభ్యులు వాసూరి, శ్రీకాంత్, ప్రవీణ్, లింగం, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు



**ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్:** అర్హులైన పేదలందరికి సొంతింటి కల నేరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నామని ఉప్పరిగడ్డ సర్పంచ్ చందు నాయక్ తెలిపారు. శుక్రవారం ఫరూక్‌నగర్ మండల పరిధిలోని ఉప్పరిగడ్డ గ్రామ పంచాయతీలో ఐదుగరు లబ్దిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల ప్రొసిడింగ్స్‌లను అంధించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చందునాయక్ మాట్లాడుతూ నివాసం ఉండేందుకు ఇండ్లు లేని నిరుపేదలను ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుర్తించి వారి ఇండ్లను అంధించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీలత తిరుపతయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు భీమ్లానాయక్, గజేందర్, రజిత, తిరుపతయ్య, బొజ్జానాయక్‌తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్‌లకు చెక్ పవర్ రద్దు చేయమనే హక్కు సర్పంచ్‌లకు లేదు



**ప్రజాపక్షం/కొత్తూరు:** ఉప సర్పంచ్‌లకు చెక్ పవర్ రద్దు చేయమనే హక్కు సర్పంచ్‌లకు లేదని వివిధ గ్రామాల ఉప సర్పంచ్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తూరు మండల కేంద్రంలో పెంజర్ల ఉప సర్పంచ్‌లు శాంతన్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో పారదర్శకంగా పరిపాలన అంధించాలన్న లక్ష్యంతోనే అప్పటి ప్రభుత్వం సర్పంచ్‌తోపాటు ఉప సర్పంచ్‌లకు చెక్ పవర్‌ను ఇచ్చారు. కానీ సర్పంచ్‌ల అవినీతికి అడ్డు వస్తున్నామనే ఉద్దేశంతోనే చెక్ పవర్ రద్దు చేయాలని సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ, మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కలెక్టర్‌కు ఇచ్చిన వినతిపత్రాన్ని తక్షణమే వెనక్కి తీసుకొని క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉప సర్పంచులు సిరాజ్, ఆరోగ్యం, వెంకటమ్మ, స్వరూప, దోపాల యాదయ్య పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు సర్వ సిద్ధం



**ప్రజాపక్షం/షాబాద్:** పదవ తరగతి పరీక్షలకు సర్వసిద్ధం చేసిన్నట్లు మండల విద్య అధికారి లక్ష్మ ణ్ నాయక్ తెలిపారు. శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్య అధికారి లక్ష్మ ణ్ నాయక్ మాట్లాడుతూ షాబాద్ మండలంలోని ప్రభుత్వ, ప్రైయివేటు పాఠశాలలో మొత్తం 729 మంది విద్యార్థులు పరిక్షలు రాస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండ నాలుగు పరిక్ష కేంద్రాలను ఏర్పాటు చేసిన్నట్లు వివరించారు. మండల కేంద్రంలోని హోలిస్పిరిట్ హైస్కూల్ , జడ్‌పి హైస్కూల్ బాలుర, జడ్‌పి హైస్కూల్ బాలికల, జడ్‌పి హైస్కూల్ తాళ్లపల్లిలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.

## గ్రామాభివృద్ధే లక్ష్యం



**ప్రజాపక్షం/కేశంపేట:** పోమాల్‌పల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ది చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ వివరించారు. శుక్రవారం మండల పరిధిలోని పోమాల్‌పల్లి గ్రామంలో నిరంతర విద్యుత్ అంధించేందుకు స్థంబాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కొండారెడ్డిపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ నుండి పోమాల్‌పల్లి గ్రామం వరకు ప్రత్యేక విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. గ్రామానికి 24గంటల విద్యుత్‌ను అంధించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, లోవోల్టేజీ సమస్యలు లేకుండా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

## చందానగర్‌లో ఫర్నీచర్ షాపు దగ్ధం

**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి :** చందానగర్ మెయిన్ రోడ్డులో గల అన్న ఫర్నీచర్ షాపులో గురువారం రాత్రి అగ్నిప్రమాదం జరిగిందని చందానగర్ పోలీసులు తెలిపారు. వివరాలలోకి వెలితే.. చందానగర్‌లోని అన్న ఫర్నీచర్ షాపులో నుండి మంటలు వస్తున్నాయని సెక్యూరిటీ గార్డు అన్న ఫర్నీచర్ మేనేజర్‌కు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్న మేనేజర్ అన్న ఫర్నిచర్ యాజమాని రమణరెడ్డికి సమాచారం అందించి ఫైర్ సేఫ్టీ వారికి సమాచారం అందించాడు .ఈ మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు అక్కడికి చేరుకొని మంటలు ఆర్పేప్రయత్నం చేశారు. షాపు మొత్తం ఆగ్నికి ఆహుతి అయిందని మంటలలో అన్న ఫర్నీచర్ షాపు 4 అంతస్థులలో ఉందని మంచాలు, పరుపులు, కుర్చీలు, 75 లక్షల రూపాయాల విలువ గల ఫర్నీచర్ కాలిపోయిందని పోలీసులు తెలిపారు. మంటలు ఏలా వచ్చాయే షాట్ సర్క్యూటా, లేక మరే ఇతర కారణాలు ఉన్నాయా పూర్తి వివరాలు దర్యాప్తులో తెలుస్తుందని పోలీసులు తెలిపారు.

### పరిశోధనా సంస్థలు, ఎంఎస్‌ఎంఇ

# పరిశ్రమల మధ్య భాగస్వామ్యం

సిఎస్‌ఐఆర్-ఐఐసిటి డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి





**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పరిశోధనా సంస్థలు, ఎంఎస్‌ఎంఇ పరిశ్రమల మధ్య బలమైన భాగస్వామ్యాలు ఉండటం ద్వారా ఆవిష్కరణలను వేగవంతం చేయడం, దేశీయ తయారీని బలోపేతం చేయడం, ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణానికి తోడ్పడడం సాధ్యమవుతుందని సిఎస్‌ఐఆర్‌ఐఐసిటి డైరెక్టర్ డాక్టర్ డి.శ్రీనివాసరెడ్డి అన్నారు. సిఎస్‌ఐఆర్‌ఐఐసిటి లోని బిజినెస్ డెవలప్‌మెంట్, రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (బిడిఆర్‌ఎం) హైదరాబాద్‌లోని సిఎస్‌ఐఆర్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (సిఎస్‌ఐఆర్‌ఐఐసిటి) బిజినెస్ డెవలప్‌మెంట్, రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (బిడిఆర్‌ఎం) విభాగం లఘు ఉద్యోగ్ భారతి తో కలిసి ''ఇండస్ట్రీ ఇంటెరాక్షన్ మీట్''ను సంస్థ ప్రాంగణంలోని స్వామి వివేకానంద ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించింది. ఐఐసిటి, పరిశ్రమల మధ్య మరింత బలమైన అనుసంధానాన్ని ఏర్పరచడం ఈ సమావేశం ఉద్దేశం. సమావేశంలో రసాయనాలు, యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియెంట్స్(ఎపిఐ), పాలిమర్లు, ఆహార ప్రాసెసింగ్, ఇంధనం, పర్యావరణ సాంకేతికతలు వంటి విభిన్న రంగాలకు చెందిన ఎంఎస్‌ఎంఈ పారిశ్రామిక ప్రతినిధులు 75 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ డి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పరిశోధనలను పరిశ్రమల అభివృద్ధికి, ఆర్థిక విలువను సృష్టించడానికి, సామాజిక ప్రయోజనాలకు దోహదపడే సాంకేతికతలుగా మార్చడానికి సిఎస్‌ఐఆర్ ఐఐసిటి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. శాస్త్రీయ పరిశోధనా సంస్థలు, సూక్ష్మ , చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎంఈ) రంగం మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం ఈ సమావేశం లక్ష్యమని తెలిపారు. ఈ సమావేశం ద్వారా పరిశ్రమల ప్రతినిధులకు టెక్నాలజీ లైసెన్సింగ్, కన్సల్టెన్సీ సేవలు, ప్రాసెస్ ఆప్టిమైజేషన్, పైలట్ స్థాయి అభివృద్ధి, సంయుక్త పరిశోధన, అభివృద్ధి(ఆర్‌డి) అవకాశాలను అన్వేషించే వేదిక లభించిందన్నారు.

# గ్యాస్ కొరత లేదు

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

**ప్రజాపక్షం/రంగారెడ్డి:** గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. జిల్లాలో ఎల్‌పిజి గ్యాస్ కొరత లేదని జిల్లా ప్రజలు వందతులను నమ్మి ఆందోళన చెందవద్దని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో గ్యాస్ సరఫరాపై జరుగుతున్న అసత్య ప్రచారంపై స్పందించిన కలెక్టర్ అమెరికా – ఇరాన్ యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో చమురు, ఎల్‌పిజి గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని, ఎల్‌పిజి గ్యాస్ కొరత ఏర్పడనుందని వస్తున్న వార్తలను ప్రజలు నమ్మవద్దని, యుద్ధం ప్రభావం వలన జిల్లాలో ఎలాంటి ఎల్ పిజి గ్యాస్ కొరత లేదని, ఇంతకు ముందు గ్యాస్ బుక్ చేసుకున్నా తరువాత సరఫరా ఉన్నట్లే ప్రస్తుతం కూడా అదే విధంగా గ్యాస్ సరఫరా ఉంటుందని వివరించారు. గ్యాస్ డెలివరిలో ఎలాంటి జాప్యం ఉండదని, జిల్లాలో సరిపడా గ్యాస్ నిల్వలు ఉన్నాయని, గృహ అవసరాలకు వినియోగించే ఎల్‌పిజి గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని, అదే విధంగా ఆసుపత్రులు, విద్యాసంస్థలకు చెందిన వసతి గృహాలు,అనాధ శరణాలయాలు, వృద్ధాశ్రమాలు వంటి సంస్థలకు ఎలాంటి కొరత లేదని తెలుపుతూ, జిల్లా ప్రజలు గ్యాస్ సరఫరాపై వస్తున్న అవాస్తవాలను, వదంతులను నమ్మి ఆందోళన చెందవద్దని కలెక్టర్ సి.నారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## కొండాపూర్ పోలీస్ బెటాలియన్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

ఎమ్మెల్యే గాంధీకి కృతజ్ఞతలు తెలిపిన బెటాలియన్ కమాండెంట్ రామకృష్ణ



**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి :** కొండాపూర్ డివిజన్ పరిధిలోని 8వ పోలీస్ బెటాలియన్ పరిధిలో సిసి రోడ్డు పనులు, పలు అభివృద్ధి పనులు చేయించినందుకు శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు చాంద్ పాషా, 8వ బెటాలియన్ కమాండెంట్ రామకృష్ణలు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడీ గాంధీ నివాసానికి వెళ్ళి ఆయనను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికెపూడీ గాంధీ మాట్లాడుతూ నియోజక అభివృద్ధియే తన లక్ష్యమని, ప్రజ సమస్యలను పరిష్కారించి శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకేళ్తానని తెలిపారు. కార్యక్రమంలో బెటాలియన్ ఎసి రాంబాబు, సత్యనారయణ, ఎస్పై మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల సుందరీకరణ పట్టించుకోని ప్రభుత్వం

ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డి



**ప్రజాపక్షం/హయత్ నగర్ :** చెరువుల సుందరీకరణను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవటం లేదని స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పెద్ద చెరువు, హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కుమ్మరికుంట, నాగోల్ చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్క ఆకును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజ సమస్యల మీద ఎంతో చిత్తశుద్ధి, ముందుచూపుతో ఆలోచించి నియోజకవర్గ పరిధిలోని చెరువుల్లో గుర్రపుడెక్క ఆకు పేరుకొనిపోకుండా కాలనీవాసుల సౌలభ్యం కోసం, దోమల నివారణకు డ్రోన్స్ సహాయంతో ప్రయోగాత్మకంగా పరీక్షలు నిర్వహించి సఫలీకృతం కావడం జరిగిందన్నారు. అలాగే చెరువుల్లో దోమల వల్ల ఉత్పన్నం అయ్యే లార్వాను అరికట్టడానికి వేలాది గంబూజియా జాతికి చెందిన చేప పిల్లలను చెరువులోకి వదలడం వల్ల అవి లార్వాను మింగేయడం జరిగిందన్నారు. తద్వారా దోమల వ్యాప్తి అరికట్టడం జరిగిందన్నా. అలాగే డ్రోన్ పరిజ్ఞానం ఉపయోగించి చెరువు మధ్యలోకి వెళ్లడం సాధ్యం కాని చోట్ల కూడా దోమల నివారణకు మందులు చల్లడం జరిగింది అని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం ప్రభుత్వం ప్రజా ఆరోగ్యాల మీద దృష్టి పెట్టకుండా చెరువుల్లో పెరుకుపోతున్న గుర్రపుడెక్క ఆకును తొలగించకుండా నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూస్తుందన్నారు. ప్రజలు విష జ్వరాలతో బాధపడుతున్న పలుకులేదు పలుకు లేదని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికయిన పట్టించుకొని చెరువుల సుందరీకరణ చేపట్టాలని, చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్క ఆకు తొలగించి, దోమల నివారణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తద్వారా కాలనీవాసుల ఇక్కట్లు తొలగించాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్ రెడ్డి, సామ తిరుమల రెడ్డి, చెన్నగొని శ్రీధర్ గౌడ్, జగదీష్ యాదవ్, టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్ రెడ్డి, భాస్కర్ సాగర్, గోరిగే ప్రదీప్ చుట్టుపక్కల కాలనీ వాసులు, పలువురు వాకర్స్ పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్యసేవలందించాలి


ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** పేదలకు మెరుగైన వైద్యసేవలు అంధించి ప్రాణాలను రక్షించేందుకు కృషి చేయాలని తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని బుగ్గారెడ్డి ఆసుపత్రి, తెలంగాణ డయాగ్నస్టిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ షాద్‌నగర్ పట్టణ ప్రాంతం చుట్టు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాలు ఉన్నాయని, వారి స్థితి గతులను దృష్టిలో పెట్టుకొని ఫీజులను తీసుకోవాలని సూచించారు. ఆపదలో ఉండి వైద్యం కోసం వచ్చే ప్రతి పేదవాడిని నాణ్యమైన వైద్యసేవలు అంధించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఆసుపత్రి చార్జీలకు ఎక్కువగా వేసి పేదలను ఆర్థిక ఇబ్బందులకు గురి చేయరాదని సూచించారు. వైద్యులను ప్రజలు దేవుళ్ళతో సమానంగా భావిస్తారని, దానిని నిలుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ అనురాగరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందె మోహన్, కౌన్సిలర్ మురళీమోహన్, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మీ, నాయకులు కృష్ణారెడ్డి, అరవింద్, నవీన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడుఅమరేందర్, సురేష్, నవీన్‌చారి, పందునాయక్, లాలునాయక్, రాజేష్‌కుమార్ పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి



**ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్ :** రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమనే విషయాన్ని గుర్తించుకోవాలని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి సూచించారు. శుక్రవారం పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్‌లో వరల్డ్ ల్యాబ్ టెక్నిషియన్స్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రక్తం కోసం ఎదురు చూస్తున్న వారిని కాపాడేందుకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పేర్కొన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు ఈ శిబిరంలో పాల్గొని రక్తాన్ని దానం చేయాలని, మనం అంధించే రక్తంతో ఎంతోమంది ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడిన వాళ్లం అవుతామని పేర్కొన్నారు. ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ డయాగ్నోస్టిక్ ల్యాబ్ టెక్నిషియన్స్‌ని అభినంధించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి అందె బాబయ్య, షాద్‌నగర్ ఏసిపి లక్ష్మీ నారాయణ, కౌన్సిలర్ నందారం అశోక్, మాజీ కౌన్సిలర్ నందకిషోర్, నాయకులు నక్కల వెంకటేష్, శివచారి, దినేష్ సాగర్, యువసత్తా లక్ష్మణ్‌కుమార్, టిడిఎ జిల్లా అధ్యక్షుడు అరవింద్ చారి, షాద్‌నగర్ అధ్యక్షుడు నవీన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రాజేష్, కార్యదర్శి ఎ.యాదయ్య, శివకుమార్, అమర్, టిడిఎ సభ్యులు సందీప్ పాల్గొన్నారు.

## ప్రజలకు అవసరమైన సేవలు సులభంగా అందించాలి

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** ప్రజలకు అవసరమైన సేవలను సులభంగా అంధించేందుకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కృషి చేయాలని సూచించారు. శుక్రవారం పట్టణంలోని భగీరథ కాలనీలో కృష్ణ, రమేష్‌లు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీఓ ఏజెంట్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రజలు ఆర్‌టిఏ కార్యాలయానికి వెళ్ళకుండా ఉంటూ ఇలాంటి ఆఫీసుల ద్వారా పనులు సులభతరంగా చేసేందుకు ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీవైస్ చైర్మెన్ ఈట గణేష్, మాజీ ఎంపిటిసి కాట్న శ్రీశైలం, నాయకులు రవి యాదవ్, పాష, సంతోష్, రమేష్, టి.రమేష్, వెంకటేష్, శేఖర్, రాకేష్, మల్లేష్‌లు పాల్గొన్నారు.









ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, పి.సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, సిపిఐ రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింగరావు, పానుగంటి పర్వతాలు, రవీంద్రాచారి తదితరులు

## ఆలయానికి 10 ఎకరాల భూమిని ఇవ్వాలని తహసీల్దార్‌కు వినతి




**ప్రజాపక్షం/నవాబ్‌పేట్ :** ఎల్లకొండ శ్రీ పార్వతీ పరమేశ్వరుల ఆలయ అభివృద్ధి కోసం10ఎకరాల భూమిని మంజూరు చేయాలని ఎల్లకొండ గ్రామస్తులు నవాబ్ పేట్ తహసీల్దార్ బుచ్చయ్య విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నవాబుపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ బుచ్చయ్యను ఎల్లకొండ మాజీ సర్పంచ్ రావుగారి వెంకట్ రెడ్డి, వార్డ్ సభ్యులు గాలయ్య, నరేష్, శ్రీను, మాజీ వార్డ్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, గ్రామ పెద్దలు నర్సిములు, పర్వయ్య, జంగయ్య, మొదలైన వారు కలిసి ఎల్లకొండ శ్రీ పార్వతీ పరమేశ్వరుల ఆలయ అభివృద్ధి కోసం పది ఎకరాల భూమిని మంజూరు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అత్యంత పురాతనమైన భక్తుల ఆరాధ్యదైవమైన ఎల్లకొండ శ్రీ పార్వతీ పరమేశ్వరుల దేవాలయానికి పెరుగుతున్న భక్తుల రద్దీ,భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఎల్లకొండ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 1లో 10 ఎకరాల భూమిని దేవాలయానికి ఇవ్వాలని కోరుతూ తహసీల్దార్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ వినతిపత్రం అందజేసిన వారిలో విజయ్ రెడ్డి, ప్రకాష్, రవీందర్, మల్లేశం, గోపాల్, జంగయ్య, మహేందర్ తదితరులు ఉన్నారు.

## కొంపల్లిలో డ్రైఫ్రైడే కార్యక్రమం



**ప్రజాపక్షం/దుండిగల్ :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కొంపల్లి సర్కిల్6 పరిధిలో డ్రై డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఎన్.కృష్ణా రెడ్డి, ఎస్.ఆర్. నాయక్ నగర్, అపురూప కాలనీ ప్రాంతాలను సందర్శించి పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల ఎస్ హెచ్ జీ సభ్యులు, ఆరోసీలు,స్థానిక ప్రజలతో కలిసి కాలనీలో శుభ్రత కార్యక్రమాలు చేపట్టి చెత్తను తొలగించారు. డిప్యూటీ కమిషనర్ ప్రజలకు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో ప్రజలు మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం / కూకట్‌పల్లి :** కూకట్‌పల్లి నియోజకవర్గం అభివృద్ధి పనులపై సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి.శ్రీజనను శుక్రవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కలిసి పలు అంశాలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని కోరారు. అలాగే కూకట్‌పల్లి నల్ల చెరువును ఇప్పటికే అభివృద్ధి చేసినప్పటికీ చెరువు పరిసరాల్లో మహిళలు, పురుషులు, చిన్నపిల్లల కోసం ఆట పరికరాలు, వాకింగ్ ట్రాక్, యోగా కేంద్రం, ఇండోర్ స్టేడియం, 30 బెంచీలు, లైబ్రరీ వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రామారావు నగర్ నాలాపై సుమారు 500 అడుగుల మేర స్లాబ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని కోరారు. మూసాపేట చౌరస్తా నుంచి ఆంజనేయ నగర్ వరకు రోడ్డు విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయాలని కూడా తెలిపారు. బాలానగర్‌లో పేద ప్రజలకు ఉపయోగపడుతున్న రాజు కాలనీ కమ్యూనిటీ హాలును ఈఎస్ఐ డిస్పెన్సరీగా కేటాయించే నిర్ణయం సరైనది కాదని పేర్కొంటూ, కమ్యూనిటీ హాలును యథావిధిగా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఆవుల రవీందర్‌రెడ్డి, తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబురావు, పండాల సతీష్, మందాడి శ్రీనివాసరావు, సబిహా గౌసుద్దీన్, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**ప్రజాపక్షం / కుత్బుల్లాపూర్ :** వేసవికాలం ఆరంభంలోనే తాగునీటిని అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని జగద్గిరిగుట్ట డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆరోపించారు. జగద్గిరిగుట్ట డివిజన్ ఆర్‌జికె కాలనీలో గత రెండు నెలల నుండి మంచినీటి సరఫరా చేయడంలేదని కాలనీవాసులు మాజీ కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం కాలనీవాసులతో కలిసి జగద్గిరిగుట్ట జలమండలి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రోజు విడిచి రోజు మూడు గంటల పాటు నిరవధికంగా మంచినీటి సరఫరా చేసి స్థానిక ప్రజలకు ఎలాంటి నీటి కొరత లేకుండా చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత మూడు రోజులకు ఒకసారి నీటి సరఫరా చేస్తుందని, అది కూడా కేవలం ఒక గంట పాటు మాత్రమే సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మార్చి నెలలోనే తాగునీటి కొరత ఉంటే ఏప్రిల్, మే మాసంలో పరిస్థితిని అంచనా వేస్తేనే భయంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ధర్మపురి అంజయ్య, నాయకులు భూపతి రెడ్డి, పరశురాములు వెంకటస్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఫొటోరైటప్ : 13 ఎస్‌ఎంపిటి2 మూడుచింతలపల్లి మున్సిపల్ లక్ష్మాపూర్‌లో రోడ్లను శుభ్రం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ జాం రవి

## ప్రజాపాలనలో రోడ్లను శుభ్రం చేసిన చైర్మన్

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో బాగంగా మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాం రవి లక్ష్మాపూర్ వార్డు కార్యాలయంలోని లక్ష్మాపూర్ తాండాలో రోడ్లను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడుచింతలపల్లి మున్సిపల్‌లోని అన్ని వార్డు కార్యాలయాలను సందర్శించి చెత్త చెదారం లేకుండా శుభ్రం చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీవాణి, సరిత, నీరజ్ గౌడ్, నవీన్, మున్సిపల్ కమిషనర్ పవన్‌కుమార్, మెనేజర్ ఉషా, శానిటరి ఇన్స్‌పెక్టర్ మోహన్‌సింగ్, బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ-వేస్ట్ మెగా కలెక్షన్ డ్రైవ్



**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** ఇళ్లు, దుకాణాలల్లో పనికి రాకుండా పడి ఉండే పాడై పోయిన ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, మిక్సీలు, బ్యాటరీలు, ప్రింటర్లు, చార్జర్లు, వైర్లు, ఎలక్ట్రానిక్ వస్తువుల్లాంటి వస్తువుల సేకరణ కార్యక్రమాన్ని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రెండు రోజుల పాటు ఈవేస్ట్ మెగా కలెక్షన్ డ్రైవ్ పేరిట చేపడుతున్నామని కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా శని, ఆదివారాల్లో నిర్వహించే ఈ స్పెషల్ డ్రైవ్ కోసం అన్ని సర్కిళ్ల పరిధిలోని కీలక ప్రాంతాల్లో ప్రత్యేక సేకరణ సెంటర్లను ఏర్పాటు చేసామన్నారు. దీంతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎంఎంసి వాహనాలు సైతం ఆయా ప్రాంతాలు, బస్తీలు, కాలనీల్లో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తిరుగుతుంటాయన్నారు. ప్రతి ఇంటిలోనూ, దుకాణాల్లోనూ ఇలాంటి పనికి రాని వస్తువులు పేరుకొని పోతుంటాయని, వీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ తమ ఇళ్లల్లో ఉండే సాధారణ చెత్తలో కలుపకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేసే ఈ వేస్ట్ సెంటర్లలో మాత్రమే వేసేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటిలకు చెందిన సంఘాలు కమ్యూనిటి గ్రూప్ కలెక్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఈ వేస్ట్ పడేయటం వల్ల పర్యావరణ కాలుష్యం, భూగర్భ జలాల కలుషితం అయ్యే ప్రమాదం పెరిగి పోతుందని, దీని పర్యవసానం రోగాల బారిన పడా ల్సి వస్తుందన్నారు. ఎంఎంసి ద్వారా సేకరించే ఈ వేస్ట్‌ను ప్రభుత్వ అనుమతితో రీసైక్లింగ్ ఏజన్సీలకు అందచేస్తామన్నారు.

## అభివృద్ధి, ఆరోగ్య తాండూరు తమ లక్ష్యం

### తాండూరు ఎంఎల్‌ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి



**ప్రజాపక్షం/తాండూరు :** ఆరోగ్య తాండూరు, అభివృద్ధి తాండూరు దిశగా ముందుకు సాగాలని తాండూరు ఎంఎల్‌ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 ప్రణాళికలో భాగంగా శుక్రవారం తాండూరు మున్సిపల్ ఆద్వర్యాన పాత మున్సిపల్ కార్యాలయం నుండి విలేమూన్ చౌరస్తా వరకు 5కే రన్‌కు ఎంఎల్‌ఎ ముఖ్యఅతితిగా పాల్గోన్ని ప్రారంభించారు. అనంతరం ఎంఎల్‌ఎ మాట్లాడుతూ పరిశుభ్రమైన తాండూరు దిశగా ప్రజలందరు మున్సిపల్ సిబ్బందికి సహకారం అందించాలని సూచించారు. తెలంగాణ ప్రజలకు ఆరోగ్య చైతన్యం పెంపోందించెందుకు క్రీడా స్పూర్తిని పెంచాలన లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధితో పాటు ఆరోగ్య తెలంగాణ ఏర్పాటు దిశగా 99యాక్షన్ ప్రణాళికలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు వ్యాయమం, క్రీడాలు, నడక,ఆటల ద్వారా శారీరక, మానసిక దృడత్వం పెరగడంతో పాటు నిత్య జీవితం ఆనంద దాయకంగా ఉంటుందన్నారు. పాలనలో ప్రజల భాగస్వామ్యం పెంపోందించే దిశగా ప్రతి రోజు అధికారులను, ప్రజలను భాగస్వామయం చేయాలన్న ఉద్దేశమన్నారు. ఆరోగ్య తాండూరు.. అభివృద్ది తాండూరు దిశగా పార్టీలకు అతీతంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ నీరాజ బాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ రజాక్, కమీషనర్ మధుసుధన్‌రెడ్డి, తహసిల్దార్ తారాసింగ్, వార్డు కౌన్సిలర్‌లు, మున్సిపల్ సిబ్బంది, వాకర్స్ టీం, పట్టణ ప్రముఖులు పాల్గోన్నారు.

## సన్నబియ్యం లబ్ధిదారులకు సక్రమంగా అందిచాలి

### కలెక్టర్ దీపక్‌తివారి



**ప్రజాపక్షం /వికారాబాద్ :** జిల్లా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో భాగంగా సన్నబియ్యం లబ్ధిదారులకు సక్రమంగా చేరేలా చూడాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. శక్రవారం జిల్లా కేంద్రంలోని చౌకధరల పంపిణీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ షాపుల బియ్యం, చక్కెర, తదితర అవసరమైన సరుకుల నిల్వలను సమయానికి అందుతున్నాయా అనే విషయన్ని అడిగి తెలుసుకున్నారు. వేఇంక్ మిషన్‌లో కొలతలు పరిశీంచారు. ఇప్పటి వరకు ఎంత స్టాక్ వచ్చింది అని అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన నింబధనలను కచ్చితంగా పాటించాలని, లబ్ధిదాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్నసంక్షేమ పథకాల ప్రయోజనాలు అందరికి చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ సమీపంలో ఉన్న ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఏజెన్సీల ఎరువుల దుకాణాలను సందర్శించి అక్కడ ఎరువుల, విక్రయ విధానం , నిల్వలు , రికార్డులను పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు , విక్రయిస్తున్నారా, సరైనా బిల్లులు ఇస్తున్నారా అనే విషయాలను, తనిఖీ చేశారు. దకాణాలోల్ల ఉన్న యురియా, డిఎపి, పోటష్ తదితర ఎరవుల నిల్వలను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగా కుండా ఎరవులు సరఫరా చేయాలని అధిక ధరలకు విక్రియిస్తే కఠిన చర్యలు తీసుకుంటమని హెచ్చరించారు. వికారాబాద్ జిల్లాలో గృహ వినియోగం హెచ్‌పిగ్యాస్ సరఫరా విధానం , బుకింగ్ పక్రియ ,వినియోగదారులకు సకాలంలో గ్యాస్ సరఫరా జరుగుతుదా అనే అంశాలను కలెక్టర్ పరిశీలించారు. గ్యాస్ బుకింగ్ నుండి డెలివరీ వరకు నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేస వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్యాస్ సెంటర్‌లో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా ,అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన ఏర్పాట్లు ఉన్నాయా అనే అంశాలను కూడా పరిశిలించారు. శుక్రవారం ప్రత్యేక ఇంటెన్సివ్ పున ఃపరిశిలనలో భగంగా తమ్యాపింగ్ ప్రక్రియ లక్ష్యం మేరకు మ్యాపింక్ పూర్తి చేసే ప్రక్రియలో భాగంగా బూత్‌స్థాయి అధికారుల , ఎజెంట్ల నియామకం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ ఎన్నికలరిటర్నింగ్ అధికారులు, సహయ రిటర్నిగ్ అధికారులతో రాష్ట ఎన్నికల విడియో కాన్ఫిరేన్స్ అనంతరం కలెక్టర్ జూమ్ ద్వారా తహసీల్దార్ ,మున్సిపల్ కమిషనర్లు ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 68.30 శాతం మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వరి , డాఆర్వో మంగీలాల్ , ఆర్‌డిఓ వాసుచంద్ర , ,నైమత్ హలి తహసాల్దార్ తదితరులు పాల్గోన్నారు.

### ఏప్రిల్ 20లోపు ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలి

జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 20లోపు ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలనిజిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను అదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, వేసవిలో చేపట్టాల్సిన కార్యచరణ ప్రణాళిక 99 రోజుల పాటు నిర్వహించే ప్రజాపాలన ప్రగతి నివేదిక అంశాలపై హౌసింగ్ మిషన్ భగీరథ జిల్లా పంచాయతీ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మంజూరైన 12863 ఇందరమ్మ ఇళ్లకు సంబంధించి 8546 ఇండ్లు గ్రౌండింగ్ చేయబడ్డాయని ,మంజురు అయిన ప్రతి ఇల్లు గ్రౌడింగ్ అయ్యేలా అధికారులు ప్రేత్యేక శ్రద్ధ తీసుకుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఉమశంకర్ ప్రసాద్, సీఇఓ ,సూధీర్ తదితరులు పాల్గోన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం : ఎంఇఒ

**ప్రజాపక్షం /కోట్‌పల్లి :** వికారాబాద్ నియోజకవర్గంలోని కోట్‌పల్లి మండలా పరిధిలోని పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చయడం జరిగిందిదని ఎంఇఓ చంద్రప్ప తెలిపారు. విద్యార్థులు ప్రశాంత వాతావణంలో పరీక్షలు రాయలని అధికారులు సూచించారు. ప్రతిరోజు ఉదయం 9.30గంటల నుండి మధ్యాహ్నం 12.30 గటంల వరకు నిర్వహించబడుతయని అన్నారు. ఈ పరీక్షలకు మొత్తం 132 మంది విద్యార్థులు హజరుకానున్నారు. పరీక్షల కోసం 10మంది ఇన్విజిలేటర్లు నియమించబడ్డారు. పరీక్ష కేంద్రంల్లో శానిటేషన్. పరిశుభ్రతకు ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినాయి. విద్యార్థుల సౌకర్యర్థం ట్యూబ్‌లెట్లు ,ప్యాన్లు ,మంచినీటి సదుపాయం కల్పించబడింది. పరీక్షలుప్రశాంతంగా ,క్రమబద్ధంగా జరిగేందుకు అన్ని పోలీస్ తరపున అన్ని బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎస్ఐ సైలజ తెలిపారు.

## సిసి కెమెరాల ఏర్పాటుకు రూ.లక్ష అర్ధిక సహాయం

**ప్రజాపక్షం /వికారాబాద్ :** సీసీ కెమెరాల ఏర్పాట్లుకు వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు కౌన్సిలర్ లంక లక్ష్మి కాంత్‌రెడ్డి లక్షరూపాయల చెక్కును వికారాబాద్ పట్టణ సిఐ రాఘుకుమార్‌కు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడూతూ శాంతి భద్రతలకు సిసి కెమేరాలు ఎంతో ఉపాయోగాపడుతున్నాయని అందుకు పట్టణంలోని వ్యాపారస్తులు, ముందుకు వచ్చి సహకరించాలని తెలిపారు.

## వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** వడ్డెర కులాన్ని ఎస్‌టి జాబితాలో చేర్చటంతో పాటు ప్రత్యేకంగా రూ.1000 కోట్ల నిధులతో వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణా వడ్డెర సంఘం డిమాండ్ చేసింది. దీని కోసం తాము ఆందోళనలు చేస్తామని, అసెంబ్లీ ముట్టడి చేసేందుకు సిద్దమవుతున్నామని తెలిపింది. వడ్డెర సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి గిరిశెట్టి రాజు, జిల్లా అధ్యక్షులు ఇరుగదీస్త తిరుపతి, బాల్‌రాజు తదితరులు శుక్రవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డిని కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో ఉమ్మడి రాష్ట్ర సిఎం రాజశేఖరరెడ్డి, తెలంగాణా ప్రథమ సిఎం కెసిఆర్‌లు వడ్డెర కులస్తులను ఎస్‌టిల్లో కలిపేందుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినప్పటికి నేటికి ఎలాంటి చలనం లేదన్నారు. జూడో యాత్రలో కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్ గాంధీ సైతం ఈ విషయంలో తమకు హామీ ఇచ్చారన్న విషయాన్ని గుర్తు చేసారు. ఇప్పటికైనా ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని కోరారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు కనీస వేతనాలు రూ. 18 వేలుగా నిర్ణయిస్తూ చిరకాలంగా డిమాండ్ చేస్తున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణా ఆశా వర్కర్ల యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షురాలు కె.కోమలత డిమాండ్ చేశారు. ఈ మేరకు యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం, రేవతి,కళ్యాణి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఉన్ని కృష్ణలు శుక్రవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఆశా కార్యకర్తలకు చట్ట బద్ద సౌకర్యాలు కల్పించాలని, టార్గెట్ల పేరిట వేధింపులు మానుకోవాలని, రిటర్మెంట్ బెనిఫిట్లు ఇవ్వాలని, బీమా సౌకర్యం కల్పించాలని కోరారు.

## హెచ్‌ఎంటి నగర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/కాప్రా :** నాచారం డివిజన్ హెచ్‌ఎంటి నగర్ ప్రాంతంలో కాస్మోస్ బ్యాంకు ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ మాట్లాడుతూ మహిళల విద్య కుటుంబ, దేశ ప్రగతికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రవికుమార్, విజయ్‌కుమార్, హేమంత్ కుమార్, సంఘం పుష్పలత, అనుముల శెట్టి భారతి, మెట్ట రమ, నంబూరి మానస, ఆడప సంధ్య నాయుడు, సునీత, హేమశ్రీ, శిరీష, నీరజ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టాఫీస్ పొదుపు ఖాతాలు సద్వినియోగం చేసుకోవాలి

### అలియాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ మాలతి మాధవరెడ్డి



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** పోస్టాపీస్ పొదుపు ఖాతాలను సద్వినియోగం చేసుకోవాలని అలియాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ కన్‌రెడ్డి మాలతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం అలియాబాద్ మున్సిపాలిటి లాల్‌గడిమలక్‌పేట్ పోస్టాపిస్ అసిస్టెంట్ పోస్టాపిస్ సూపరింటెండెంట్ సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో డాక్ కమ్యూనిటి డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టాపిస్‌లో పొదుపు ఖాతాలైన సుకణ్య సమృద్ధి యోజన, రికరింగ్ డిపాజిట్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, మంత్లీ ఇన్‌కమ్ స్కీం, కిసాన్ వికాస్ పత్ర, నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్, తపాల జీవిత బీమా, టైమ్ డిపాజిట్స్, సీనియర్ సిటిజిన్ సేవింగ్స్ స్కీమ్, అటల్ పెన్షన్ యోజన, పిఎంఎస్‌బివై, పిఎంజెజెబివై, ఇన్స్‌రెన్స్ పథకాలు, హెల్త్ ఇన్స్‌రెన్స్, ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకింగ్ తదితర సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ సుదీర్, రేణుక, వివిధ గ్రామాల బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు స్వచ్ఛమైన మంచి నీటిని సరఫరా చేయాలి

### అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కమఠం కృష్ణారెడ్డి

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలని వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కమఠం శిరీషా కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం అలియాబాద్ మున్సిపల్‌లోని ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో బాగంగా పిట్టల గూడలోని వాటర్ ట్యాంకును శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే కలుషితం లేని నీటిని తాగాలని అప్పుడే ప్రజలందరు ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడుపుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, వైస్ చైర్ పర్సన్ కన్‌రెడ్డి మాలతి మాధవరెడ్డి, కౌన్సిల్ సభ్యులు గుర్క కుమార్, గూడె వెంకటేష్, ఇంచార్జ్ శానిటరి ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐ విజయ్‌కుమార్, పట్టణ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/చర్లపల్లి :** నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని పెద్ద చర్లపల్లి బంగారు మైసమ్మ దేవాలయం గల్లీలో రూ.13 లక్షలతో చేపట్టనున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులను లక్ష్మారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీవాసులకు మౌలిక వసతుల కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కీసరగుట్ట వేద పాఠశాల టిటిడి చైర్మన్ సందర్శన



**ప్రజాపక్షం/చర్లపల్లి :** కీసరగుట్టలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర వేద విజ్ఞాన పీఠాన్ని టిటిడి దేవస్థానం చైర్మన్ బిఆర్ నాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా పండితులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. 1981 సంవత్సరంలో ప్రారంభించిన వేద విద్యా పీఠంలో 132 మంది విద్యార్థులు వేద విద్యను అభ్యసిస్తున్నారు.విద్యార్థులను వారికి అందుతున్న వసతి సౌకర్యాలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు వేద విద్యను అభ్యసించేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దోమల సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ



**ప్రజాపక్షం/ఉప్పల్ :** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతో నాచారం డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న దోమల సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. హెచ్‌ఎంటి నగర్ పెద్ద చెరువులో విపరీతంగా పెరిగిన గుర్రపు డెక్క కారణంగా దోమలు అధికంగా పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో రూ.1కోటి 20 లక్షల నిధులు మంజూరు చేసి తొలగింపు పనులు ప్రారంభించారు. చెరువు సుందరీకరణ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో గుర్రపు డెక్క తొలగింపు పనులు ఆగిపోకుండా ఉండేందుకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలసి చెరువులోని నీటిని త్వరగా ఖాళీ చేసి పనులు పూర్తి చేయాలని, ఆలస్యం అయితే ప్రజలకు ఇబ్బంది లేకుండా తొలగింపు పనులు కొనసాగించాలని కోరారు. దీనిపై స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ సోమవారం నుంచి చెరువులోని నీటిని ఖాళీ చేసే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.ప్రజల ఆరోగ్యం, నాచారం డివిజన్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నిరంతరం చర్యలు తీసుకుంటున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తెలిపారు.

## అందరి సహకారంతో గ్రామ అభివృద్ధి సాధ్యం

**ప్రజాపక్షం/మర్పల్లి :** అందరి సహకారంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యం అని పట్లుర గ్రామ సర్పంచు పరుశురాం అన్నారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రా మసభ సమావేశం నిర్వహించారు. గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచు మాట్లాడుతూ వార్డు సభ్యులతో కలిసి గ్రామంలో ని సమస్యలను పూర్తిస్థాయిలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచు మాట్లాడుతూ వార్డు సభ్యులతో కలిసి గ్రామంలోని సమస్యలను పూర్తి స్థాయిలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అదేవిధంగా గ్రామ ప్రజలకు పారిశుద్ధ్యం మంచినీటిసరఫరా, వీదిధీపాల నిర్వహణ రోడ్లు ,భవనాలపై తదితర అంశాలపై చర్చించారు. గ్రామ ప్రజల పూర్తి సహకారంతోనే గ్రామ అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచు అఖీల్ , మండల పార్టీ అధ్యక్షులు సురేష్, పంచాయతీ కార్యదర్శి గోపాల్ , మహేష్ ,సురేష్ ,తదితరులు పాల్గోన్నారు.



# భారత్‌లో క్రికెట్ ఒక భావోద్వేగం..

## వరల్డ్ కప్ విజయం మీ అందరిది : సూర్యకుమార్



టి–20 సంచలనంగా భారత జట్టులో పాతుకుపోయిన సూర్యకుమార్ యాదవ్ సారథిగానూ హిట్టయ్యాడు. పొట్టి క్రికెట్‌లో భారత్‌ను తిరుగులేని శక్తిగా మార్చిన సూర్య.. సొంతగడ్డపై భారత్‌కు పొట్టి ప్రపంచకప్ అందించిన తొలి కెప్టెన్‌గా చరిత్ర సృష్టించాడు. ప్రపంచకప్ గెలిచిన తర్వాత మైదానంలో భారత ఆటగాళ్లు కొందరు తమ ప్రియురాళ్లతో సంబురాలు చేసుకోవడంపై దుమారం రేగుతున్న వేళ.. ఈ విజయంలో అభిమానులకూ భాగముందని చెబుతున్నాడు సూర్య. నరేంద్ర మోడీ స్టేడియంలో మార్చి 8న న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన భారత జట్టు వరుసగా రెండోసారి పొట్టి కప్పును ఒడిసిపట్టింది. మరే ఆతిథ్య జట్టుకు సాధ్యమవ్వని విధంగా.. సొంతగడ్డపై పొట్టి వరల్డ్ కప్‌ను పట్టేసింది. సారథిగా దేశానికి వరల్డ్ కప్ అందించిన సూర్యకుమార్ యాదవ్ దిగ్గజాల సరసన చేరాడు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా ట్రోఫీని నిలబెట్టుకున్న మొదటి జట్టుగా టీమిండియా గుర్తింపు సాధించడంలో కీలకమైన ఈ మిస్టర్ 360 ప్లేయర్.. వరల్డ్ కప్ విజయం అందరిదీ అంటున్నాడు.

'ప్రియమైన భారత జట్టు అభిమానులరా.. మొదటగా మీ అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా. మీ మద్దతు, ఆశీర్వాదం వల్లనే మేము ఇక్కడ ఉన్నాం. ఈ వరల్డ్కప్ ట్రోఫీ యావత్ దేశానికి చెందుతుంది. మేము గెలిచినా.. ఇది మా ఒక్కరి విజయమే కాదు. వరల్డ్కప్ గెలవాలనేది మనదేశంలో బ్యాట్ పట్టుకున్న ప్రతి చిన్నారి కల. స్టేడియానికి భారీగా తరలివచ్చే అభిమానులకు ఈ ట్రోఫీ చెందుతుంది.

### కావ్య మారన్‌పై నెటిజన్ల ఆగ్రహం



ఐపిఎల్ ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్ సిఇఒ కావ్య మారన్‌పై నెటిజన్లు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. విదేశీ లీగే అయినప్పటికీ శత్రు దేశం ఆటగాడిని కొన్నందుకు ఆమెపై దుమ్మెత్తిపోస్తున్నారు. ఫలితంగా బాయ్‌కాట్ సన్‌రైజర్స్ హ్యాష్ట్యాగ్ నెట్టింట ట్రెండ్ అవుతోంది. ది హండ్రెడ్ లీగ్ వేలంలో పాకిస్థాన్ క్రికెటర్ అబ్రార్‌ను సన్‌రైజర్స్ లీడ్స్ కొనడమే దీనికంతటికి కారణం. భారత ఫ్రాంచైజీలు పాకిస్థాన్ ఆటగాళ్లను కొనడం మానేసి చాలా రోజులైంది. ఐపిఎల్ ఆరంభంలో వసీం అక్రమ్, సొహైల్ తన్వీర్.. వంటి కొందరికి అవకాశాలిచ్చినా ఆ తర్వాత మాత్రం పాక్ ఆటగాళ్లకు నో ఎంట్రీ బోర్డు పెట్టింది బిసిసిఐ. అలాంటిది ఇప్పుడు సన్‌రైజర్స్ జట్టులో దాయాది మిస్టరీ స్పిన్నర్కు చోటు దక్కింది. గురువారం జరిగిన ది హండ్రెడ్ వేలంలో అబ్రార్ అహ్మద్ను సన్రైజర్స్ లీడ్స్ ఫ్రాంచైజీ భారీ ధరకు కొన్నది. వేలంలో అబ్రార్‌ను లక్షా తొంభై వేల యూరోలకు ₤190,000 భారతీయ కరెన్సీలో రూ.2.34 కోట్లకు దక్కించుకుంది. భారత్‌పై అక్కసు వెళ్లగక్కే అబ్రార్‌ను సన్రైజర్స్ జెర్సీల చూడాల్సి రావడం కొందరికి నచ్చడం లేదు. అందుకే.. సోషల్ మీడియా వేదికా కావ్య మారన్‌ను, ఆరెంజ్ ఆర్మీ టీమ్‌ను ట్రోల్స్ చేస్తున్నారు. ఇదే అంశంపై బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లాను సంప్రదించగా 'మాకేం తెలియదు' అని బదులిచ్చాడు.

### వరల్డ్‌కప్ స్టార్ బౌలర్‌కు బంపరాఫర్




పొట్టి వరల్డ్‌కప్‌లో వికెట్ల వేటతో అదుర్స్ అనిపించిన జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజరబనికి బంపరాఫర్ వచ్చింది. సంచలన బౌలింగ్‌తో స్టార్ బ్యాటర్లను వణికించిన ఈ ఆఫ్రికా ఆటగాడికి ఐపీఎల్ అవకాశం వచ్చింది. మార్చి 28 నుంచి మొదలయ్యే19వ సీజన్‌లో కోల్‌కత్తా నైట్ రైడర్స్ తరఫున ఈ పొడగరి పేసర్ ఆడనున్నాడు. జింబాబ్వే స్టార్ తమ గూటికి చేరాడనే విషయాన్ని శుక్రవారం కోల్‌కత్తా యాజమాన్యం ఎక్స్ వేదికగా పంచుకుంది. ఐసీసీ పురుషుల పొట్టి ప్రపంచకప్‌లో జింబాబ్వే విజయాల్లో కీలకమైన బ్లెస్సింగ్ ముజరబని ఇక ఐపీఎల్లో చెలరేగనున్నాడు. వరల్డ్‌కప్‌లో సత్తా చాటి13 వికెట్లతో రెండో స్థానంలో నిలిచిన ఈ పేసర్‌ను కోల్‌కత్తా నైట్ రైడర్స్ పట్టేసింది. విండీస్ పేసర్ షమర్ జోసెఫ్ స్థానంలో ముజరబనికి చోటు కల్పించినట్టు కేకేఆర్ వెల్లడించింది. పద్దెనిమిదో సీజన్లో బ్యాకప్గా రాయల్ ఛాలెంజర్స్ జట్టుతో చేరిన ముజరబని.. ఈసారి ఊదా, పసిడి రంగు జెర్సీతో మైదానంలోకి దిగనున్నాడు. ఐపీఎల్ తొలి దశ షెడ్యూల్ విడుదల కావడంతో మార్చి 17న ముజరబని కోల్కతా స్క్వాడ్లో కలువనున్నాడు. ప్రతిభావంతుడైన ఈ పొడగరి పేసర్ రాకతో కోల్కతా నైట్ రైడర్స్ పేస్ దళం పటిష్టంగా మారనుంది. ఎందుకంటే.. మినీ వేలంలో రూ.9.20 కోట్లకు ముస్తాఫిజుర్ రెహ్మాన్ను కొన్న కోల్కతా.. బంగ్లాదేశ్లో హిందువులపై హింసకు నిరసనగా అతడిని వదిలేసింది. ముస్తాఫిజుర్ స్థానంలో మరొకని తీసుకోలేదు.

## సైన్స్

# విశ్వాన్ని కొలుస్తున్న 'పై'

గణితశాస్త్రం గురించి చిన్న చిన్న సరదా కార్యక్రమాలు చేసే రోజుగా మార్చి 14వ తేదీని భావిస్తారు. కానీ నిజానికి ఈ తేదీకి ఉన్న శాస్త్రీయ నేపథ్యం కొంచెం ఎక్కువే. గణితంలో ప్రసిద్ధ స్థిరాంకం అయిన Π(పై)ని గుర్తుచేసుకోవడం సహజం. పై లేదా 22/7 లేదా 3.14159 అనే సంఖ్య ఒక సాధారణ వృత్తం నుంచి ప్రారంభమై అంతరిక్ష నౌకల మార్గదర్శకంగా మారడం వరకు ప్రయాణించింది. అంతే కాదు, అంతరిక్ష పరిశోధనలో పనిచేసే శాస్త్రవేత్తలు నిజంగానే ఈ సంఖ్యను ప్రతిరోజూ ఉపయోగిస్తారు. అందుకే ఈ రోజు సందర్భంగా అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ 'నాసా'లోని జెట్ ప్రొపల్షన్ ల్యాబొరేటరీ ప్రతి సంవత్సరం 'పై ఇన్ స్కై' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఇందులో పాల్గొనేవారికి అంతరిక్ష పరిశోధనలో ఉపయోగించే గణిత సమస్యలతో పోలి ఉండే ప్రశ్నలు ఇస్తారు. ఇవి పాఠశాల పిల్లలకే కాకుండా పెద్దలకు కూడా ఆసక్తికరంగా ఉంటాయి. సాధారణంగా మనం చదివే గణితం పుస్తకాల్లో ఉండే ప్రశ్నలతో పోలిస్తే ఇవి కొంచెం వాస్తవ ప్రపంచానికి దగ్గరగా ఉంటాయి. ఉదాహరణకు ఒక అంతరిక్ష నౌక ఒక గ్రహం చుట్టూ తిరుగుతున్నప్పుడు దాని కక్ష్య పరిమాణం ఎంత? ఒక గ్రహశకలం పడిన క్రేటర్ వ్యాసార్థం ఎంత? ఒక ఉపగ్రహం ఒక గ్రహం చుట్టూ ఎంత వేగంతో తిరగాలి? ఇవన్నీ గణించడానికి ఉపయోగపడే ముఖ్యమైన సంఖ్యల్లో Π ఒకటి. ఈ సంఖ్య సంఖ్య వృత్తంతో సంబంధం ఉన్న ప్రతి గణితంలో కనిపిస్తుంది. వృత్త పరిధి, ఉపరితల వైశాల్యం, గోళాకార వస్తువుల పరిమాణం లాంటి లెక్కల్లో ఇది తప్పనిసరిగా ఉపయోగించాలి. అందుకే ఖగోళ శాస్త్రంలో ఇది చాలా కీలకం. గ్రహాలు సూర్యుడి చుట్టూ తిరిగే మార్గాలు వృత్తాకారానికి దగ్గరగా ఉంటాయి. ఉపగ్రహాలు గ్రహాల చుట్టూ తిరిగే కక్ష్యలు కూడా వక్ర గీతలే. ఈ కక్ష్యలను అర్థం చేసుకోవడానికి గణితంలో వృత్తాలు, వక్ర రేఖలు, వాటి గణిత సంబంధాలు ఉపయోగిస్తారు. అక్కడే Π అవసరం అవుతుంది. అంతరిక్ష పరిశోధనలో ఒక చిన్న తప్పు కూడా చాలా పెద్ద సమస్యగా మారవచ్చు. ఒక అంతరిక్ష నౌక లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రహం వద్దకు వెళ్లాలి అనుకుందాం. ఆ గ్రహం కూడా నిరంతరం కదులుతూనే ఉంటుంది. అంతరిక్ష నౌక కూడా భారీ వేగంతో ప్రయాణిస్తుంది. అటువంటి పరిస్థితిలో సరైన సమయంలో సరైన కోణంలో చేరాలి. ఆ లెక్కలన్నీ గణిత సమీకరణలతో చేస్తారు. వాటిలో వృత్తాకార కక్ష్యల లెక్కలు వస్తే Π ఉపయోగపడుతుంది. అంతరిక్ష ప్రయాణాల్లో మరో ఆసక్తికరమైన పద్ధతి ఉంది. దాన్ని గ్రావిటీ అసిస్ట్ లేదా గ్రావిటేషనల్ స్లింగ్‌షాట్ అంటారు. ఒక అంతరిక్ష నౌక దూరంగా ఉన్న గ్రహాల దగ్గరకు వెళ్లాలంటే ఎక్కువ ఇంధనం అవసరం అవుతుంది. కానీ శాస్త్రవేత్తలు ఒక తెలివైన మార్గాన్ని ఉపయోగిస్తారు. ఒక పెద్ద గ్రహం దగ్గరగా వెళ్లి దాని గురుత్వాకర్షణను ఉపయోగించి నౌక వేగాన్ని పెంచుతారు. ఈ పద్ధతి ద్వారా నౌకకు అదనపు వేగం లభిస్తుంది. ఉదాహరణకు బృహస్పతి (జూపిటర్) వంటి భారీ గ్రహం దగ్గరగా వెళ్లినప్పుడు దాని గురుత్వాకర్షణ అంతరిక్ష నౌకను మరింత వేగంగా ముందుకు నెట్టుతుంది. ఈ ప్రక్రియను ఖచ్చితంగా గణించడానికి కూడా గణితం అవసరం. ఆ గణితంలో వక్ర మార్గాలు, వృత్తాలు, కక్ష్యలు ఉంటాయి. అక్కడ కూడా Π ప్రాముఖ్యం ఉంటుంది. అంతరిక్షంలో ప్రతి గ్రహం తనదైన ప్రపంచం. ఉదాహరణకు కుజుడు (మెర్క్యురీ) సూర్యుడికి అత్యంత దగ్గరగా తిరిగే గ్రహం. అక్కడ సూర్యుడి గురుత్వాకర్షణ ప్రభావం చాలా బలంగా ఉంటుంది. అక్కడికి ఒక అంతరిక్ష నౌకను పంపాలంటే చాలా జాగ్రత్తగా మార్గాన్ని గణించాలి.ఎందుకంటే సూర్యుడి దగ్గరలో కక్ష్యలు చాలా వేగంగా మారుతాయి. ఈ లెక్కల్లో కూడా వృత్త గణితం కీలకంగా ఉంటుంది. మరోవైపు శుక్రుడు (వీనస్) అనే గ్రహం దట్టమైన వాతావరణంతో కప్పబడి ఉంటుంది. అక్కడికి పంపే యంత్రాలు వాతావరణంలోకి ఎలా ప్రవేశించాలి, ఏ కోణంలో దిగాలి అనే లెక్కలు చాలా ఖచ్చితంగా ఉండాలి. వాతావరణంలోకి ప్రవేశించే మార్గం కూడా ఒక వక్ర గీతలా ఉంటుంది. అందువల్ల అక్కడ కూడా గణిత గణనలు అవసరం. బయటి గ్రహాల వైపు వెళ్లేటప్పుడు పరిస్థితి మరింత ఆసక్తికరంగా మారుతుంది. ఉదాహరణకు శని (శాటర్న్) చుట్టూ ఉన్న వలయాల వ్యవస్థ చాలా సంక్లిష్టమైనది. ఆవలయాల్లో అనేక రకాల వాయువులు ఉంటాయి. ఒక అంతరిక్షనౌక అక్కడి నుంచి వెళ్లాలంటే ఆ వలయాల మధ్య ఉన్న ఖాళీలను గుర్తించాలి. వాటి స్థానాలు కూడా గణిత లెక్కల ద్వారా నిర్ణయిస్తారు. ఇంకా దూరం గా ఉన్న గ్రహాల్లో ఒకటి యురేనస్. పక్కకు ఒరిగినట్టు తిరగడం ఈ గ్రహం ప్రత్యేకత.



మనకు సాధారణంగా గణితం ఒక పుస్తకంలో ఉన్న అంకెల సమాహారంలా అనిపించవచ్చు. కానీ వాస్తవానికి అది విశ్వాన్ని అర్థం చేసుకునే భాష. ఒక వృత్తాన్ని గీసి దాని పరిధిని లెక్కించడం నుంచి ప్రారంభమైన సంఖ్య అదే Π. అదే సంఖ్య గ్రహాల కక్ష్యలను అర్థం చేసుకోవడంలో కూడా ఉపయోగపడుతుంది. అదే సంఖ్యతో అంతరిక్ష నౌకల మార్గాలను కూడా గణిస్తారు. ఈ విషయాన్ని ఒకసారి ఆలోచిస్తే ఆసక్తికరంగా ఉంటుంది. భూమిపై ఒక చిన్న కాగితంపై గీసిన వృత్తంలో కనిపించే గణితం అదే విశ్వంలో ఉన్న గ్రహాల కదలికలకూ వర్తిస్తుంది. విశ్వం చాలా పెద్దది. గెలాక్సీలు, నక్షత్రాలు, గ్రహాలు అన్నీ విస్తారంగా ఉన్నాయి. అయినప్పటికీ వాటి కదలికలను అర్థం చేసుకోవడానికి మనం ఉపయోగించే భాష గణితం. Π అనే సంఖ్య అంతులేని దశాంశాలతో కొనసాగుతుంది. 3.14159 తర్వాత కూడా అది ఎప్పటికీ ముగియదు. ఇది ఒక విధంగా విశ్వం లాంటి సంఖ్య. మనం ఎంత దూరం వెళ్లినా ఇంకా కొత్త భాగాలు కనిపిస్తూనే ఉంటాయి. గణిత శాస్త్రవేత్తలు ఈ సంఖ్యలో లక్షల కోట్లు దశాంశాలను లెక్కించారు. అయినప్పటికీ అది ఇంకా పూర్తికాలేదు. 'పై డే' సందర్భంగా జరిగే కార్యక్రమాలు ఈ ఆలోచనను గుర్తు చేస్తాయి. గణితం కేవలం పాఠశాల పరీక్షల కోసం మాత్రమే కాదు. అది విశ్వాన్ని అర్థం చేసుకోవడానికి ఉపయోగపడే ఒక సాధనం. ఒక వృత్తం నుంచి ప్రారంభమైన గణితం చివరికి గ్రహాల ప్రయాణాన్ని అర్థం చేసుకునే స్థాయికి చేరింది. భూమిపై నిలబడి ఆకాశాన్ని చూస్తే చిన్న కాంతి బిందువులు మాత్రమే కనిపిస్తాయి. కానీ వాటి కదలికలను అర్థం చేసుకోవడానికి మనం ఉపయోగించే గణితం చాలా లోతైనది. ఒక చిన్న సంఖ్య అయిన Π కూడా ఆ విశ్వాన్ని అర్థం చేసుకునే తాళం చెవి లాంటిదే. మనం ఆ సంఖ్యను గణించేటప్పుడు వాస్తవానికి విశ్వం పనిచేసే విధానాన్ని అర్థం చేసుకునే ప్రయత్నమే చేస్తున్నాం.

### 22న డిహెచ్‌పిఎస్ జిల్లా మహాసభ




**ప్రజాపక్షం/పెద్దపల్లి :** దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలో జరుగు జిల్లా మహాసభలకు ఏర్పాట్లపై విస్తృత సమావేశం గోదావరిఖని భాస్కరరావు భవన్‌లో శుక్రవారం జరిగినది. సమావేశానికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్. రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందుకూరు రాజరత్నం పాల్గొన్నారు. పెద్దపల్లి జిల్లాలో రెండవ మహాసభ జరుగుతున్న సందర్భంలో గోదావరిఖని పట్టణం నుంచి పెద్దపెల్లి జిల్లాకు దళిత సోదరులు కదిలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహాసభ మార్చి 22 ఆదివారం ఎన్ఎస్ భవన్ పెద్దపెల్లిలో జరుగుతుందని తెలిపారు. దళితులకు ఐదు ఎకరాల భూమి, దళిత బంధు అందే విధంగా సబ్ ప్లాన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎస్‌సి సబ్‌ప్లాన్ అమలు చేసేవారనీ, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సబ్‌ప్లాన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామనందం, నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తాళ్లపల్లి సురేందర్, నాయకులు జనగామ జగదీష్, జెరిపోతుల దేవయ్య, ఎర్రల లెనిన్, తాళ్లపల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

### విద్యారంగానికి 30 శాతం బడ్జెట్ కేటాయించాలని వినతి

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** ఎఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కలిసి విద్యారంగ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి కనీసం 30 శాతం నిధులు కేటాయించాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, హాస్టళ్లలో వసతుల సమస్యలు, స్కాలర్‌షిప్‌లు ఆలస్యం వంటి అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కనీసం 30 శాతం నిధులు కేటాయించాలని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగు పరచాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టళ్లలో మెరుగైన వసతి, భోజన సదుపాయాలు కల్పించాలని, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ అనుమతులేని, కనీస మౌలిక సదుపాయాలు లేని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను మూసివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు,జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జ జ్యోతి, జక్కుల భానుప్రసాద్, సిపతి వినయ్, జిల్లా సమితి సభ్యులు, సిహెచ్ వంశీ కుమార్, శ్రవణ్ తదితరులుపాల్గొన్నారు.



# హద్దుమీరి వ్యవహరిస్తున్న అమెరికా

'యుద్ధం వద్దు– ప్రపంచమే ముద్దు' అనే నినాదంతో ఈనెల 16న నిరసన

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి




**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ప్రపంచంపై అమెరికా పూర్తిగా హద్దులు మీరి వ్యవహరిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం సిరిసిల్ల, సుభాష్ నగర్ సిపిఐ కార్మిక భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ట్రంప్ ఇచ్చిపుచ్చుకునే ధోరణి కాకుండా ఐక్యరాజ్యసమితినీ ధిక్కరిస్తూ వ్యక్తిగత కుట్రలతో ప్రపంచంపై ప్రకంపనలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఇరాన్ ఇజ్రాయిల్ ద్వారా సౌదీ అరేబియా ఇతర దేశాలలో ఉన్నట్లు వంటి ఆయిల్ స్థావరాలపై టార్గెట్ చేస్తుందని మండిపడ్డారు. చిన్న చిన్న దేశాలపై పెత్తనం చేసి ఆధిపత్యం చెలాయించడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. అనేక దేశాలపై ఆంక్షలు విధిస్తూ వాణిజ్య ఒప్పందాలను మారుస్తూ గందరగోళం సృష్టిస్తున్నారన్నారు. గ్యాస్ సిలిండర్లు పెట్రోల్ డీజిల్ రానున్న కాలంలో కొరత ఏర్పడే అవకాశం ఉందన్నారు. యుద్ధంతో ప్రపంచ మానవాళిపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ప్రపంచంలో జనాభాలో పెద్ద దేశం భారతదేశమని ఎప్పుడైనా విదేశాంగ విధానాలను అవలంబించిందని ఆధిపత్యం అంతం చేసేందుకు నిలబడిందని, మోదీ మాత్రం మౌన ముని పాత్ర పోషిస్తున్నారన్నారు. నరేంద్ర మోదీ నోరు తెరిచి వాస్తవాలను చెప్పాలని ప్రపంచంలో ఉన్న మానవాళిని కాపాడేందుకు నిలబడాలన్నారు. పార్లమెంట్ సమావేశాలలో ఆయిల్ సిలిండర్ కొరత లేదని పెట్రోలియం శాఖ మంత్రి చెప్పే తీరు వాస్తవం కాదని, వాణిజ్య సిలిండర్లు లేక హోటల్లు మూతపడుతున్నాయని అన్నారు. అబద్ధాల పుట్టలో మోదీ ప్రభుత్వం కొనసాగుతుందని మండిపడ్డారు. ప్రపంచ శాంతి కావాలని అన్ని దేశాల నుండి ఒత్తిడి పెంచి మోడీ ప్రభుత్వం తక్షణమే స్పందించి యుద్ధం ఆపాలని, చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవాలని ప్రకటన ఇవ్వాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 16న యుద్ధం వద్దు ప్రపంచమే ముద్దు అనే నినాదంతో యుద్ధం ఆపండని నిరసన ర్యాలీలు చేపడుతామని తెలిపారు. సిపిఐ కొత్తగూడెంలో మేయర్ స్థానాన్ని సంపాదించుకోవడం కమ్యూనిస్టు పార్టీకి గర్వకారణం అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. పల్లె పల్లెకు.. ప్రజల వద్దకు సిపిఐ అనే నినాదంతో ముందుకు వెళ్తామన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్, కడారి రాములు, గుంటి వేణు, పంతం రవి, మీసం లక్ష్మణ్, వడ్డేపల్లి లక్ష్మణ్, కొంక విజయ్, గాజుల లింగం తదితరులు పాల్గొన్నారు.

### రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతును ఆదుకోండి

సిపిఐ జిల్లా కార్యదర్శి భూక్యా రమేష్ డిమాండ్

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేసి అన్నదాతలకు అదుకోవాలని సిపిఐ నిర్మల్ జిల్లా కార్యదర్శి భూక్యా రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సకాలంలో రైతు భరోసా నిధులు అందకపోవడంతో రైతులు సాగు పెట్టుబడి కోసం వ్యాపారస్తుల వద్ద భారీ వడ్డీలకు అప్పులు తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని అవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడి సాయం లేక, సరైన సమయంలో ఎరువులు అందక పంట దిగుబడి తగ్గి రైతులు తీవ్ర నష్టాల పాలవుతున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతి సీజన్‌లో నిర్ణీత సమయంలో నిధులు వచ్చేవని కానీ ప్రస్తుతం ప్రభుత్వం రైతు పట్ల అనుసరిస్తున్న ఉదాసీన వైఖరి వల్ల గ్రామాల్లో వలసలు పెరుగుతునానయని ఆయన విమర్శించారు. అప్పుల బాధ తాళలేక రైతులు అత్మహత్యలకు పాల్పడుతున్నారని, అనేక రైతు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేసి రైతులను సకాలంలో ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో రైతుల పక్షాన నిలబడి సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు, నిరసనలు,దీక్షలు చేపడుతామని భూక్యా రమేష్ హెచ్చరించారు. సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎస్.ఎన్.రెడ్డి, నారాయణ, శ్రీనివాస్, రాజేశ్వర్, ముత్యం, రైతు సంఘం నాయకులు, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

### కార్పొరేషన్ ద్వారా మెడికల్ ఉద్యోగులకు వేతనాలు




యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహ డిమాండ్

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నిబంధనల ప్రకారం రెగ్యులర్ ఉద్యోగుల బేసిక్ వేతనం చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫేస్టోలో పెట్టిన విధంగా ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్ ద్వారా జీతాలు చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ్మ డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం శుక్రవారం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎం.ఎ.రహమాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నరసింహ్మ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను మూడు కేటగిరిలుగా నిర్ణయించి బేసిక్ వేతనాన్ని మర్చిపోవడం జరిగిందని దాని కోసమే ఎఐటియుసి అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమైన రాబోవు పిఆర్‌సిలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగి బేసిక్ వేతనం ఇచ్చే విధంగా చర్యలు తీసకోవాలని విజ్ఞప్తి చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పినప్పటికి రాష్ట్ర ప్రభుత్వాలు ఈతీర్పులను పట్టించుకోకుండా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు శ్రమ దోపిడీకి గురిచేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రిల్లో అనేక సంవత్సరాలుగా ఉద్యోగులకు, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపాదికన విధులు నిర్వహిస్తున్నారని వారి కాంట్రాక్టర్లు వారిజీతాలను సక్రమంగా చెల్లించకుండా నెలల తరబడి చెల్లించకుండా నిర్లక్ష్యం చేయుచున్నారని, ప్రస్తుత ప్రభుత్వం ఐఎఫ్ఎంఎస్ పోర్టర్ను తీసుకువచ్చినప్పటికీ నేటికి కూడా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతినెల సక్రమంగా జీతాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్ ద్వారా ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి సంగారెడ్డి ప్రధాన కార్యదర్శి పి.వెంకటరాజ్యం, డిఇఒల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సిద్దార్థ పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ నూతన గౌరవ అధ్యక్షులుగా ఎం.ఎ.రహెమాన్, అధ్యక్షులుగా సయ్యద్ ఖాసిం, ఇర్ఫాన్, కార్యనిర్వాహక అధ్యక్షులుగా పూజారి ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా బానుచందర్, పద్మ, శివ, ప్రధాన కార్యదర్శి చల్లా వాసు, సహాయ కార్యదర్శిగా కొత్తపల్లి చంద్రశేఖర్, అబ్దుల్ ఫహీం, అంజి బాలు, సుదాకర్ ముదిరాజ్ జాన్ లింగం అభిమన్యు సయ్యద్ పాషా, సరస్వతి మమత, తదితరులు పాల్గొన్నారు.

### గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు నిరసనగా 16న మండల కార్యాలయాల ఎదుట ధర్నాలు

సిపిఐ ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి

**ప్రజాపక్షం/ ఆదిలాబాద్ రూరల్ :** గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు నిరసనగా ఈనెల 16న జిల్లావ్యాప్తంగా అన్ని మండల కార్యాలయాల ఎదుట చేపట్టే ధర్నాలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెంచుతున్న ఇంధన ధరల వల్ల సామాన్య ప్రజలపై పెనుభారం పడుతోందని ఆయన విమర్శించారు. అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో నిత్యావసరాల ధరలు మరింత పెరిగే ప్రమాదం ఉందని, ప్రధాని మోదీ వెంటనే స్పందించి ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతు రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, పెన్షన్లను రూ. 4వేలకు, దివ్యాంగుల పెన్షన్‌ను రూ.6వేలకు పెంచాలని కోరారు. అలాగే కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం అందజేయాలని, అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుంటల రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అర్థాంగి రమేష్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కామ్లే రామదాసు, సీనియర్ నాయకులు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించుకోవాలి

జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డా.యశోద

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** ప్రభుత్వ వైద్యశాలలో అందించే ఉచిత వైద్య సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ యశోద అన్నారు. ఆమె శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మోటకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం పిహెచ్‌సి వైద్యాధికారి కట్టా విజయ్, ఎంపీడీవో ఇందిరా, సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ నిఖిత మహేందర్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణి స్త్రీలు ప్రభుత్వ దవఖానలలోనే సాదారణ ప్రసవాలు జరిగే విదంగా చూసుకోవాలని సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి 127 మంది జనరల్, గైనిక్, డెంటల్, ఆప్తాలమిక్, ఆర్తోపెడిక్, పీడియాట్రిక్ ప్రత్యేక వైద్య నిపుణులచే వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. అవసరమైన వారికి పై ఆసుపత్రులకు రిఫర్ చేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా డాక్టర్ యశోదను డాక్టర్ విజయ్, వైద్య సిబ్బంది శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హారిక, హెచ్‌ఇవో నరసింహ, శ్రీనివాస్, సూపర్వైజర్స్ సుగుణ అంజమ్, నర్సింగ్ ఆఫీసర్ సునీత, ఎంఎల్‌హెచ్‌పి పార్వతమ్మ, గ్రామ సెక్రెటరీ సంతోష్, ఆరోగ్య కార్యకర్తలు సుభాషిని, ధనమ్మ, అంజయ్య, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్, సందీప్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ సత్యం చొరవతో కదిలిన వ్యవసాయ అధికారులు



ఎండిన వరి పంటలను క్షేత్రస్థాయి పరిశీలన

**ప్రజాపక్షం/మునుగోడు:** మండలంలోని కలవలపల్లి గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటడంతో పాటు బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు అధికారుల నిర్లక్ష్యంతో కాలువ పనులు పూర్తి కాకపోవడంతో వరి పంటలు పూర్తిగా ఎండిపోయాయి.ఈ నేపథ్యంలో తెలంగాణ శాసనమండలి సభ్యులు, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం గురువారం రైతులతో కలిసి ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు.రైతుల సమస్యలను తెలుసుకుని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ స్పందనతో కదిలిన మండల వ్యవసాయ శాఖ అధికారులు శుక్రవారం గ్రామంలో ఎండిపోయిన వరి పంటలను రైతులతో కలిసి పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారి పద్మజ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి పూర్తి వివరాలతో ఉన్నత అధికారులకు నివేదిక పంపించి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నరసింహ, గ్రామ రైతులు గట్టుపల్లి నర్సిరెడ్డి, ఎంపల్ల సాయిలు, పంతంగి లక్ష్మయ్య, గుండెబోయిన ధనమ్మ, పర్నిలచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్ వద్ద మరమ్మతులు



ప్రజాపక్షం ఎఫెక్ట్

**ప్రజాపక్షం/త్రిపురారం:** మండల కేంద్రం నుంచి అడవి దేవలపల్లి రోడ్డులోని బెజ్జికల్ మూలమల వద్ద ఉన్న వరద డివైడర్ ఎత్తుగా ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే. డివైడర్ ఎత్తుగా ఉండటం వల్ల రాకపోకలు కష్టతరమవడంతో పాటు ఇటీవల కొన్ని చిన్నపాటి ప్రమాదాలు కూడా చోటుచేసుకున్నాయి. ఈ సమస్యను ప్రజాపక్షం పత్రిక పలుమార్లు వెలుగులోకి తీసుకువచ్చి, డివైడర్ ఎత్తును తగ్గించి మరమ్మతులు చేయాలని సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించింది. ప్రజాపక్షం పత్రికలో వచ్చిన కథనాలకు స్పందించిన మాజీ ఎంపీపీ, గౌరవ సలహాదారుడు అనుముల శ్రీనివాసరెడ్డి, త్రిపురారం సర్పంచ్ బైరంలక్ష్మీ కృష్ణలు వెంటనే చర్యలు చేపట్టారు. డివైడర్ వద్ద కాంక్రీట్ పోయించి మరమ్మతులు చేయించడంతో రహదారి సమతుల్యంగా మారి వాహనాల రాకపోకలు సులభమయ్యాయి. దీంతో ఇప్పటి వరకు ఎదురైన ఇబ్బందులు తొలగిపోయాయని వాహనదారులు తెలిపారు. ఈచర్యతో ప్రమాదాల అవకాశాలు తగ్గడంతో స్థానిక ప్రజలు, వాహనదారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సమస్యను గుర్తించి వార్తల ద్వారా ప్రజల దృష్టికి తీసుకువచ్చిన ప్రజాపక్షం పత్రికను వారు అభినందించారు.

## గ్యాస్ బ్లాక్ దందాకు చెక్

అక్రమంగా నిల్వ ఉంచిన 41 గ్యాస్ సిలిండర్లు సీజ్



**ప్రజాపక్షం/సూర్యాపేట :** గ్యాస్ బ్లాక్ దందాకు పోలీసులు చెక్ పెట్టారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో అక్రమంగా నిల్వ ఉంచిన 41 గ్యాస్ సిలిండర్లను శుక్రవారం పట్టుకొని సీజ్ చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇరాన్ ఇజ్రాయిల్, అమెరికాల మధ్య జరుగుతున్న యుద్ధంతో గ్యాస్ కొరత ఏర్పడడంతో ఇదే అదునుగా చేసుకొని కొంత మంది గ్యాస్ డీలర్లు వినియోగదారులకు ఇవ్వకుండా పక్కదారి పట్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీంతో కృత్రిమ కొరత ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా ఎస్పి కె నరసింహ ఆదేశాలతో పట్టణ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. పిఎస్ఆర్ సెంటర్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన ఓ దుకాణంలో 41 సిలిండర్లను గుర్తించారు. ఇందులో 21 డొమిస్టిక్, 20 కమర్షియల్ సిలిండర్లు ఉండగా వాటిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి కె నరసింహ మీడియాతో మాట్లాడుతూ కృత్రిమ కొరత సృష్టిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్యాస్ ఏజెన్సీల వద్ద వినియోగదారులు బారులు తీరకుండా ఉండాలన్నారు. గ్యాస్ టోల్‌ఫ్రీ నంబర్లను సంప్రదించాలన్నారు. నకిలీ వ్యక్తులు గ్యాస్‌ను బుక్ చేసినట్లయితే అలాంటి వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు. గ్యాస్ సిలిండర్ల సరఫరా గ్యాస్ ఏజెన్సీలదే బాధ్యతన్నారు.

# ఎక్కడి చెత్తా అక్కడే... ఎక్కడి మురుగు అక్కడే

ప్రచారానికే పరిమితమైన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక

**ప్రజాపక్షం/సూర్యాపేట :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కేవలం ప్రచారానికి మాత్రమే పరిమితమైంది. దీంతో పల్లెల నుండి పట్టణాల వరకు ఎక్కడి చెత్తా అక్కడే... ఎక్కడి మురుగు అక్కడే పేరుకుపోయిన పరిస్థితి. సూర్యాపేట గ్రేడ్ 1 మున్సిపాలిటిలో మొత్తం 48 వార్డులు ఉన్నాయి. నూతనంగా ఆయా పార్టీల నుండి ప్రజల చేత ఎన్నికైన కౌన్సిలర్లు ప్రజాసమస్యల పరిష్కారానికి కొంత ఉత్సాహం చూపుతున్నా అవి అపరిష్కృతంగానే ఉంటున్నాయి. ఇంట్లోని చెత్తను రోజు ట్రాక్టర్లపై మున్సిపల్ సిబ్బంది ఇంటి ముందుకు వచ్చి తీసుకువెళ్తున్న పట్టణ శివారు ప్రాంతాలతోపాటు నడిఒడ్డున కూడా అనేక ఖాళీ స్థలాలు ఉండడంతో అందులో కంపచెట్లు పెరిగి, కాలువలలోని మురుగు నీరు అందులో నిల్వ ఉండడంతో పందులు స్వైర విహారం చేయడంతోపాటు దోమలకు నిలయంగా మారాయి. 16వ వార్డులోని శ్రీరాంనగర్ అక్షయశ్రీ అపార్టుమెంట్ పక్కన రహదారి వెంట గత నాలుగు నెలల క్రితం మున్సిపల్ అధికారులు నూతనంగా మురుగు కాల్వలను నిర్మించారు. నాటి నుండి నేటి వరకు ఏనాడు కూడా అందులో పేరుకపోయిన చెత్తను తొలగించిన దాఖలాలు లేవు. పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో వర్షపునీరు పెద్దఎత్తున చేరి దుర్వాసన వెదజల్లుతుండడంతో మున్సిపల్ సిబ్బంది ఆ నీరును తొలగించేందుకు నూతనంగా నిర్మించిన కాలువకు ఘండి కొట్టారు. ఇంతవరకు బాగానే ఉన్నా దానిని తిరిగి పూడ్చకపోవడంతో ఇండ్ల నుండి మురుగు కాలువలోకి ప్రవహిస్తున్న మురుగు నీరు సాఫీగా వెళ్ళకుండా చెత్తాచెదారం పేరుకుపోయింది. దీనితో ఘండి ఉన్న చోటనుండి కాల్వలోని మురుగునీరు మొత్తం ఖాళీ ప్లాట్‌లోకి చేరి చిన్నపాటి చెరువులా తలపిస్తుంది. మురుగు నీటి వాసనతోపాటు దోమలు వ్యాప్తి చెంది ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పక్కనే సిటి ఎలైట్ స్కూల్ ఉండగా ఇందులో వందల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. మురుగు కంపును భరించడంతోపాటు పగటిపూట కూడా దోమలు కుట్టి రోగాల బారిన పడుతున్నారు. ఈ ఒక్క ప్రాంతమే కాదు పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో ఇదే పరిస్థితి ఉంది.

**ప్రచారానికే పరిమితమైన ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతోనైనా పట్టణంలో పారిశుధ్య సమస్యతోపాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమవుతాయని అందరూ ఆశించారు. కానీ ఇది కేవలం ప్రచారానికి పరిమితమైంది. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ నుండి మొదలుకొని పలు శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగస్వామ్యం అవుతున్నా అది కేవలం ఫోటోలకు, ప్రచార ఆర్భాటమే తప్ప ఒరిగిందేమి లేదని ప్రజలు బహిరంగంగానే పెదవి విరుస్తున్నారు. దీనికి తోడు రోడ్ల పరిస్థితి దారుణంగా ఉంది. అండర్ డ్రైనేజీ కోసం మంచిగా ఉన్న రోడ్లను తవ్వగా గుంతలై ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. ఇప్పటికైనా అధికారులు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు




జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** అర్హులైన ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా శుక్రవారం మిర్యాలగూడలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. షెడ్యూల్ ప్రకారం పది ప్రధాన అంశాలను తీసుకోని వాటిపై అవగాహనతోపాటు సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కాకుండా ఇప్పటివరకు ప్రభుత్వం సాధించిన అభివృద్ధిపై ప్రజలకు తెలియపరిచేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మార్చి 6 నుంచి 15వరకు అన్ని గ్రామాలు, పట్టణాలు, కార్యాయాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టేందుకు నిర్దేశించడం జరిగిందని, అంతేగాక అన్ని ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాల్లో ఫైళ్ల పరిష్కారం చేపట్టినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు గ్రామాల్లో పర్యటిస్తే సమస్యలు తెలుస్తాయని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఎంపీడీవోలు గ్రామాల వారీగా ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందిన జాబితాను రూపొందించి ఏప్రిల్ 2న నిర్వహించే గ్రామసభలో వాటిని చదివి వినిపించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామ సభలో, మున్సిపల్ పట్టణాల్లో చర్చించాలన్నారు. ఉగాది నాటికి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 14నుంచి జరిగే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశామని, విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించాలని సూచించారు. జిల్లాలో డొమెస్టిక్ ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్లు అక్రమంగా కమర్షియల్‌కు వాడిన 16 మందిపై కేసులను నమోదు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌లు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులందరు కలిసికట్టుగా పనిచేసి మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో ముందు నిలపాలన్నారు. మిర్యాలగూడ వాణిజ్యపరంగా ముందున్నప్పటికీ అనేక మంది పేదవారు ఉన్నారని, వారికి విద్య, వైద్యానికి పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. యూరియాను మండలాల వారీగా కాకుండా పీఏసీఎస్ వారీగా తమకు కేటాయించాలని, వైటీపీఎస్‌కు సంబంధించిన సీఎస్ఆర్ నిధులను అభివృద్ధి పనులకు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాప్రతినిధులు గ్రామాలు, మండలాల్లో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, అంతేగాక సమస్యల పరిష్కారానికి అవసరమయ్యే నిధుల అంచనాలను రూపొందించి సమర్పించాలన్నారు. అందరికి విద్యా, వైద్యం అందుబాటులో ఉంచడమే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధాబాలకృష్ణ, వైస్ ఛైర్‌పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, డీసీసీ అధ్యక్షుడు పున్నా కైలాష్, సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, మున్సిపల్ కమీషనర్ గణవేణి శ్రీనివాస్, ఆయా శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



## గృహ అవసరాల గ్యాస్‌కు కొరతలేదు

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరతలేదని, వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ చాంబర్‌లో జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీలు, పౌరసరఫరాల అధికారులతో ఎల్‌పిజి గ్యాస్ సరఫరాపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 4,15,509 డొమెస్టిక్ కనెక్షన్లు ఉన్నాయని, ప్రస్తుతం జిల్లాలో 17,647 డొమెస్టిక్ సిలిండర్లు, 552 కమర్షియల్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్యాస్ బుక్ చేసుకున్న రెండు మూడు రోజుల్లోనే వినియోగదారులకు సకాలంలో డెలివరి చేయడం జరుగుతుందని వివరించారు. గృహ అవసరాలకు వినియోగించే ఎల్‌పిజి గ్యాస్ సరఫరాలో ఎలాంటి కొరతలేనందున ప్రజలు ఆందోళనకు గురై అనవసరంగా గ్యాస్ బుక్ చేసుకోవద్దని కోరారు. సీనియారిటి ప్రకారం ఏజెన్సీలు గ్యాస్‌ను సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లా పౌర సరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై రాము పాల్గొన్నారు.



## దేవాలయ అభివృద్ధికి కృషి

కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని చీకటిమామిడి గ్రామంలో శ్రీ తిరుమలనాథ స్వామి కల్యాణ మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కుటుంబ సమేతంగా ముఖ్య అతిథిగా హాజరై కల్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కల్యాణం మహోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని దేవాలయానికి సుమారు 500 సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్న దేవాలయంగా ఇక్కడ ప్రజలు చెబుతారని ఆయన అన్నారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కళ్యాణ మహోత్సవంలో టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కల్యాణ మహోత్సవంలో ప్రముఖులు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పదో తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు

జిల్లా ఎస్‌పి కె.నరసింహ

**ప్రజాపక్షం/సూర్యాపేట/సూర్యాపేట రూరల్ :** మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు జిల్లాలోని 10వ తరగతి పరీక్షల సందర్భంగా ఆయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ప్రజలు గుంపులుగా చేరడంపై నిషేధ ఆజ్ఞలు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ 2023 అమలులో ఉంటుందని జిల్లా ఎస్‌పి కె.నరసింహ తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదు గురికి మించి గుంపులుగా ఉండరాదని సూచించారు. అదేవిధంగా ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజెలతో ఊరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసి వేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు.

**విద్యార్థులు స్వీయ నియంత్రణ కలిగి ఉండాలి : ఎస్‌పి కె.నరసింహ**

విద్యార్థులు స్వీయ నియంత్రణ కలిగి ఉండాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని కష్టపడి చదివి కళలను సాకారం చేసుకోవాలని జిల్లా ఎస్‌పి కె నరసింహ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని చందన నర్సింగ్ విద్యాసంస్థల నందు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా భద్రతా అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ



సందర్భంగా జిల్లా ఎస్‌పి ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులకు స్వీయ నియంత్రణ, సామాజిక మాధ్యమాల ద్వారా కలిగే నష్టాలు, రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల నిర్మూలన, మహిళలు, విద్యార్థుల భద్రత, డ్రగ్స్ మత్తు పదార్థాల నిర్మూలన భద్రతా అంశాలపై అవగాహన కల్పించారు. ఆకతాయిలు చెప్పే మాటలు, చేష్టలను నమ్మి ప్రేమాకర్షణలకు లోనై బంగారు భవిష్యత్తును కోల్పోకూడదని హితవు పలికారు. సామాజిక భద్రతకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని స్వీయ నియంత్రణ కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డిఎస్‌పి ప్రసన్నకుమార్, సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, స్థానిక ఎస్ఐ బాలు నాయక్, చందన విద్యాసంస్థల యాజమాన్యం పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు



నల్లగొండ జిల్లాలో 13,981 మంది విద్యార్థులు హాజరు

**ప్రజాపక్షం/నల్లగొండ :** జిల్లాలో నిర్వహించిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. మొదటి సంవత్సరం జనరల్ విభాగంలో 11,807 మంది, వొకేషనల్ విభాగంలో 2,117మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. రెండో సంవత్సరం జనరల్ విభాగంలో 11,783 మంది,వొకేషనల్ విభాగంలో 2,248 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు.మొత్తం కలిపి13,981 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు అధికారులు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహణ కోసం జిల్లాలోని పరీక్షా కేంద్రాలలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్లు మరియు ఇతర సిబ్బందిని నియమించారు. ప్రతి కళాశాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రతి పరీక్షా కేంద్రంలో వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన ప్రథమ చికిత్స మందులు అందుబాటులో ఉంచారు. అలాగే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా ఆర్టీసీ అధికారులు ప్రతి డిపో నుంచి ప్రత్యేక బస్సులను నడిపించారు. పరీక్షల నిర్వహణలో సహకరించిన విద్యాశాఖ సిబ్బంది, పోలీస్ శాఖ, పోస్టాఫీసు, వైద్య శాఖ ఆర్‌టిసి సిబ్బందికి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ద్రు నాయక్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్పాట్ వాల్యూయేషన్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

## ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా నాణ్యమైన విద్య

భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఆధునిక సాంకేతికత మారుతున్న కాలానికి ఉద్యోగ అవకాశాలకు అనుగుణంగా నాణ్యమైన విద్యను అందించడం పాఠశాల యాజమాన్యంతో పాటు ఉపాధ్యాయులది కీలక పాత్రని భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం పోచంపల్లి పట్టణంలోని కర్నాటి ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా స్థాపించబడిన లీడేల్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రథమ వార్షికోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల యాజమాన్యం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పాఠశాల యాజమాన్యం తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధను అభినందించారు. పాఠశాల స్థాపించిన అనతి కాలంలోనే విద్యార్థులు తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. వార్షికోత్సవ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. విశాలమైన అసలు ప్రాంగణం క్రీడాస్థలం నీ మౌలిక వసతులు ప్లే గ్రౌండ్ అధునాతన కంప్యూటర్ ల్యాబ్ సైన్స్ ప్రయోగశాల అన్నింటిని




విద్యార్థులకు అందుబాటులో ఉంచడం గొప్ప విషయమని చెబుతూ స్కూల్ చైర్మన్ కర్నాటి శ్రవణ్ కుమార్‌ను అభినందించారు. మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, వ్యాఖ్యాత సంద్ర సుధీర్, స్కూల్ అడ్వైజర్ రాధా, పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ వ్యాపారవేత్త సీతా హరిప్రసాద్, ప్రిన్సిపాల్ కాశీనాథ్, మేనేజర్ మురళి, పర్యవేక్షకులు మహమ్మద్ ఆజం, ఎర్ర జగన్, స్కూల్ అధ్యాపకులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కలిసికట్టుగా మునుగోడు అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**ప్రజాపక్షం/మునుగోడు:** మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కలిసికట్టుగా పనిచేస్తామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్లకు వారు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. చలిమెడ గ్రామం నుంచి బొత్తలగూడెం గ్రామం వరకు రూ.1.75 కోట్లు, కలకుంట్ల గ్రామం నుంచి కొండాపురం గ్రామం వరకు రూ.3 కోట్లు, మునుగోడు నుంచి దుబ్బగాలువ రోడ్డు వరకు రూ.85 లక్షలు, కస్తూర్బా పాఠశాల నుంచి లక్ష్మీదేవి కూడలి వరకు రూ.1.50 కోట్లు, చండూర్ రోడ్డు నుంచి సోలిపురం గ్రామం వరకు రూ.3.85 కోట్లు, పలివెల రోడ్డు నుంచి వెలగలగూడెం గ్రామం వరకు రూ.4.50 కోట్లు, కిష్టాపురం గ్రామం నుంచి చిన్నకాపార్తి గ్రామం వరకు రూ.6.50 కోట్ల వ్యయంతో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే దుబ్బకాల్వ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామానికి మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బీటీ రోడ్లు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ పద్మజ, చండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, పంచాయతీరాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, డీఈ నాగేశ్వరరావు, ఏఈ సతీష్ రెడ్డి, తహసీల్దార్ నరేష్, ఎంపీడీవో యుగంధర్ రెడ్డి, సిపిఐ నాయకులు బొల్గూరి నరసింహ, తీర్పారి వెంకటేశ్వర్లు, బొమ్మరబోయినలాలు, సురిగి చలపతి, సర్పంచ్ బండమీది యాదయ్య, కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, వేంరెడ్డి సురేందర్ రెడ్డి, నారబోయిన రవి, బూడిద లింగయ్య యాదవ్, జాజుల అంజయ్య, మేకల ప్రమోద్ రెడ్డి, పాల్వాయి జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## భీమేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

బాధిత కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/జడ్చర్ల :** ఇటీవల ప్రమాదశాత్తు చెరువులో పడి మృతి చెందిన జడ్చర్ల మున్సిపాలిటీ నాగసాల 5వ వార్డుకి చెందిన భీమేష్ కుటుంబాన్ని నేడు జడ్చర్ల శాసనసభ్యులు జానంపల్లి అనిరుధ్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జానంపల్లి అనిరుధ్‌రెడ్డి భీమేష్ మృతి పై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఇలాంటి దుర్ఘటన వారి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ తన సహాయం ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం మృతుడి కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.50,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు , పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వాటర్ బాటిళ్ల పంపిణీ

**ప్రజాపక్షం/దామరగిద్ద :** దామరగిద్ద మండల ముస్తాపేట్, దేశయపల్లి గ్రామల ప్రాథమిక పాఠశాలల్లో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి సహకారం తో వేసవిని దృష్టిలో పెట్టుకొని స్టీల్ వాటర్ బాటిల్లు యాభై మంది విద్యార్థులకు ఆయా గ్రామాల సర్పంచులు లాలప్ప, సరస్వతిల చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఉచిత ఇంగ్లీష్ విద్యా అందిస్తున్నారు. కాబట్టి మన గ్రామ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించాలని కోరారు. రాజ్ కుమార్ రెడ్డి,కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి , రవిశంకర్ చారి, మాజీ ఎంపిటిసిలు అంజిలయ్య గౌడ్, రోషలప్ప, మాజీ సర్పంచులు రంగయ్య గౌడ్, లాలప్ప, నాయకులు నరేందర్ గౌడ్, బసప్ప, గోవిందు, సాయి, ఉసెనప్ప తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంట టీకాలు తప్పనిసరి

**ప్రజాపక్షం/మాగనూర్ :** పశువులకు గాలి కుంట నివారణకి టీకాలు తప్పనిసరిగా వేయించాలని మండల పశు వైద్యాధికారి వీ. నరేందర్ అన్నారు. మండల పరిధిలోని నేరేడుగం దొడ్డి గ్రామంలో ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి మాట్లాడుతూ రైతులు కాపరులు తమ పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించుకోవాలని, మొత్తం 162 గోవులకు, 72 గేదెలకు టీకాలు వేశామన్నారు. ఈ వ్యాధితో గేటికలు, నోటిలో పుండ్లను, పాలిచ్చే పశువుల్లో పాలు ఎండిపోవడం లాంటి నష్టాలు వాటిల్లుతాయని అన్నారు. నివారణ టీకాలు తప్పకుండా వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జి. వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 163

**ప్రజాపక్షం/నారాయణపేట్ :** మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నారాయణపేట జిల్లా పరిధిలోని 43 పరీక్ష కేంద్రాలలో నిర్వహించి పదోవ తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా ఆయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు సెక్షన్ 163 బిఎన్‌సిసి 144 సెక్షన్ యాక్ట్ 2023 భారతీయ నాగరిక్ సురక్షా సంహిత అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపిఎస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదు గురికి మించి గుంపులుగా వుండారాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు , మైకులు, డీజేలతో ఉరిగింపులు, ధర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపుల స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందుస్తు జాగ్రత్త చర్యలో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

## సిఎంఒ రాజేంద్ర కుమార్ పాఠశాలల ఆకస్మిక తనిఖీ


**ప్రజాపక్షం/కృష్ణ :** కృష్ణ మండలంలోని ముడుమాల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ రాజేంద్ర కుమార్, నారాయణపేట్ ఎంఈఓ బాలాజీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భవిత కేంద్రం వివరాలు, ఉపాధ్యాయుల వివరాలు, తరగతి గది బోధన, విద్యార్థుల సామర్థ్యములు, మధ్యాహ్నం భోజనము, పాఠశాల వాతావరణంను పరిశీలించారు. అలాగే విద్యార్థుల చేతి వ్రాతను, పఠన సామర్థ్యాన్ని, మౌఖిక గణిత సామార్థ్యాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాధ్యాయులు భారతి, రవికుమార్, జ్యోతి, పద్మావతమ్మ, వాలంటీర్ శిరీష, అఖిల, సర్వీస్ పర్సన్ సోఫి, శివమ్మ, ఆయా అంజమ్మ, మధ్యాహ్న భోజన కార్మికులు పద్మ, నర్సమ్మ, సురేఖ, హఫీజు తదితరులు పాల్గొన్నారు.

## శిశు మందిరాలు భారతీయ సంస్కృతికి మార్గదర్శకాలు

**ప్రజాపక్షం/జడ్చర్ల :** జడ్చర్ల సరస్వతి శిశు మందిరంలో శుక్రవారం రోజు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. జడ్చర్ల పట్టణ ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ కార్యవర్గం పాఠశాలను సందర్శించి పాఠశాలలో చక్కగా నిర్వహించబడుతున్న స్వయం పరిపాలన దినోత్సవం ఏర్పాట్లు, నిర్వహణను చూసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆవోపా అధ్యక్షులు మురళీకృష్ణ మాట్లాడుతూ సరస్వతీ శిశు మందిరాలు భారతీయ సంస్కృతి అభివృద్ధికి మూలాధారాలని తెలిపారు. వారి ఆధ్వర్యంలో పాఠశాలలో పనిచేస్తున్న సీనియర్ మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్చర్ల అవోపా అధ్యక్షులు ఎలిశెట్టి మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి వీరబొమ్మ శివకుమార్, ఆర్థిక కార్యదర్శి శివ, తిరుపతి, బాదం రాఘవేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# డబుల్ బెడ్‌రూమ్ బాధితులకు న్యాయం చేస్తాం

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ :** మహబూబ్‌నగర్ పట్టణ కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి క్యాంపు ఆఫీసులో నిన్న ఇవాళ రెండు రోజులు డబుల్ బెడ్ రూమ్ బాధితులు నిరీక్షణ చేశారు. నేడు 13 మార్చిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి డబుల్ బెడ్ రూమ్ బాధితులను కలిసి వినతిపత్రాన్ని స్వీకరించారు. 523 సర్వే నెంబర్‌లో తమ ఇంటి పట్టా సర్టిఫికెట్‌లు ప్రభుత్వానికి అప్పగించి అర్హులుగా నిర్ధారించబడిన వారందరికి డబుల్ బెడ్ రూమ్ ఇచ్చి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే హామీతో డబుల్ బెడ్ రూమ్ బాధితులు హర్షాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే తమ హామీని నిలబెట్టుకుంటారని ఆశాభావాన్ని వాళ్లు వ్యక్తం చేశారు. తమలో అనేకమంది భర్తలు లేని ఒంటరి మహిళలు ఉన్నారని, అనారోగ్య పీడితులు ఉన్నారని వీళ్లందరూ కూడా ఇంటి కిరాయి చెల్లించే పరిస్థితి లేక అనేక అవస్థలు పడుతున్నారని వారు తమ గోడు విన్నవించుకున్నారు. ఇప్పటికైనా పట్టా సర్టిఫికెట్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్ రూమ్ అప్పటించాలని ఆయన డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.గట్టన్న, ఎండి జలాల్, పాషా, డబుల్ బెడ్ రూమ్ బాధితులు శ్రీదేవి, లలితమ్మ, మాధవి, శివశంకర్, దివ్య, జ్యోతి, హనీఫా బేగం, ఖాజాబీ, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

**విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి**

**ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని మహబూబ్‌నగర్ జిల్లా నియోజకవర్గంలో శాసన సభ్యుడు యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేసి, విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, అదేవిధంగా విద్యలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్య రంగ సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్య వైఖరి వీడనాడి ఈ రాష్ట్రంలో ఉన్న బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను అందరికీ అందే విధంగా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నది గత ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి వలన పేద వర్గాలకు విద్యను అందని ద్రాక్షలా చేయడం జరిగింది. కాబట్టి గత ప్రభుత్వ తప్పిదాలను సమీక్ష చేసుకొని రేపు జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో విద్యాపరమైనటువంటి చర్చలతో పాటు విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి అన్ని పాఠశాలల్లో కాలేజీలలో విశ్వవిద్యాలయాలలో, ఉన్నత ప్రమాణాల చేత అభివృద్ధిపరిచేలా ఒక సామాజిక బాధ్యతగా ప్రభుత్వం ప్రత్యేకమైన చొరవతో పనిచేసి తెలంగాణ రాష్ట్రంలో అందిరకీ విద్యను అందేలా చూడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కే.లక్ష్మ ణ్, ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శేఖర్, ఎఐఎస్ఎఫ్ పాలమూరు యూనివర్సిటీ అధ్యక్షుడు పవన్, జిల్లా నాయకులు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు కలెక్టర్ ఘన స్వాగతం

**ప్రజాపక్షం/నాగర్ కర్నూల్ :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్తా కు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌లు ఘన స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా కుటుంబ సమేతంగా కలిసి శ్రీశైలం దర్శనానికి వెళ్తూ మార్గమధ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూర్ గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్ కు శుక్రవారం చేరుకున్న రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్తా కు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కాసేపు విరామం తర్వాత నేరుగా శ్రీశైలం దర్శనానికి బయలు దేరి వేళ్ళారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ ఆస్పత్రులు, స్కానింగ్ సెంటర్‌లపై నిఘా ఉంచండి

కలెక్టర్ బాదావత్ సంతోష్

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ :** జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో నిర్వహిస్తున్న స్కానింగ్ సెంటర్లపై ప్రత్యేక నిఘా పెట్టాలని, ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు లేదా అక్రమ అబార్షన్లు నిర్వహించినట్లు తేలితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి క్లీనికల్ ఎస్టాబ్లిష్మెంట్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.వి శ్యామ్ ప్రసాద్ లాల్, కమిటీ సభ్యులు ఐ.ఎం.ఎ డిస్ట్రిక్ట్ ప్రెసిండెంట్ డాక్టర్ చెన్నయ్య, డిఎంహెచ్ఓ డాక్టర్ రవినాయక్, అధికారులు పాల్గొన్నారు. జిల్లా కమిటీ నిర్ణయం, మేరకు సాయికృప ఆసుపత్రిని సీజే చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించారు. జిల్లాలో ఎక్కడైనా ప్రైవేట్ ఆస్పత్రుల్లో స్కానింగ్ సెంటర్ల ద్వారా లింగ నిర్ధారణ పరీక్షలు లేదా అక్రమ అబార్షన్లు నిర్వహించినట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వోను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు డాక్టర్ లక్ష్మ ణ్, డిప్యూటీ డిమో రాజగోపాల్ చారి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్‌ల పంపిణీ

**ప్రజాపక్షం/ఉట్కూర్ :** ఉట్కూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బిజ్వార్ లో పదో తరగతి పరీక్షలకు హాజరు కానున్న 64 మంది విద్యార్థులకు పరీక్ష కిట్‌లను కొత్తపల్లి గ్రామ సర్పంచ్ ఆర్. నర్సింహులు శుక్రవారం అందజేశారు. ఈ కిట్ లలో పెన్నులు, స్కేలు, పెన్సిల్, హాల్ టికెట్ కవర్లు వంటి అవసరమైన వస్తువులు ఉన్నాయి. అదేవిధంగా కొత్తపల్లి గ్రామం నుండి పులిమామిడి పరీక్ష కేంద్రానికి వెళ్లే విద్యార్థులకు ఆటో సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నట్లు సర్పంచ్ ప్రకటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆర్.నర్సింహులు మాట్లాడుతూ, విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి పాఠశాల, గురువులు, తల్లిదండ్రుల పేరును గర్వంగా నిలబెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. కిషోర్ కుమార్, ఉపాధ్యాయులు మహేష్, రమేష్, గోపాల్, నాగరాజు, గజలప్ప, హర్షద్, మనోహర్, ఉమాదేవి , విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తపల్లి సర్పంచ్‌కు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## పదవ తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన పోలీసు భద్రత

జిల్లా ఎస్పీ సునీత రెడ్డి

**ప్రజాపక్షం/వనపర్తి :** వనపర్తి జిల్లాలో నిర్వహించనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతలు పరిరక్షించేందుకు బిఎన్ఎస్ఎస్ 2023 సెక్షన్ 163 (144 సెక్షన్) అమలుచేస్తున్నట్లు వెల్లడించారు. వనపర్తి జిల్లాలో 37 పరీక్షా కేంద్రాలలో మొత్తం 7,212 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడడం నిషేధం. ఈ ఆంక్షలు 14 మార్చి 2026 నుండి 16 ఏప్రిల్ 2026 వరకు అమల్లో ఉంటాయి. ప్రతి పరీక్షా రోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు సెక్షన్ 163 అమల్లో ఉంటుందని తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ అధికారులకు పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులు ఎటువంటి ఆందోళన లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా జిల్లా పోలీస్ శాఖ సంపూర్ణ భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షల పారదర్శకతను కాపాడేందుకు ప్రజలు మరియు తల్లిదండ్రులు పోలీసుశాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

## నల్లమల్ల అడవిలో మంటలు

**ప్రజాపక్షం/అచ్చంపేట :** అచ్చంపేట పరిధిలోని శ్రీశైలం జాతీయ రహదారిలో గత రెండు రోజుల నుంచి అడవి తగులబాడుతున్నట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం రాత్రి వరాహాబాద్ చౌరస్తా నుండి మంటలు ప్రారంభమయ్యాయి. శనివారం సాయంత్రం వరకు ఈ మంటలు ఇలాగే నడుస్తున్నాయి. అటవీ శాఖ అధికారులు మంటలు ఆర్పేందుకు గత రెండు రోజులు నుంచి తీవ్రంగా కృషి చేస్తున్న మంటలు అదుపులోకి రాలేదు. ఈ మంటల వల్ల మన్ననూరు పరిధిలోని అప్పాపూర్, రాంపూర్ , మేడిమల్కాల, సంగిడిగుండాల, తాటిగుండాల, ప్రాంతంలో మంటలు ఎగిసిపడుతున్నాయి. ఈ రెండు రోజుల నుండి వస్తున్న మంటలలో అనేక వన్నే ప్రాణులు కాలి బూడిద అయ్యాయి. ఈ విషయం పై రాష్ట్ర వన్నే ప్రాణి శాఖ అధికారులు స్పందించి అమ్మాలను చల్లి లేదా ఇతర సౌకర్యాలతోనైనా మంటలు అర్పాలని కోరుతున్నారు.

## సొంతింటి కల సహకారమైంది

దంపతులకు నూతన వస్త్రాలు అందించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/వనపర్తి న్యూటౌన్ :** ఎన్నో ఏళ్ల తరబడి సొంత ఇంటి కల నెరవేరక ఎదురుచూస్తూ జీవిస్తున్న నిరుపేద కుటుంబాలకు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సొంతింటి కలను నిజం చేసింది. తాము ఎన్నో బాధలు అనుభవించామని పాత ఇండ్లలో ఉంటూ ఎప్పుడు కూలిపోతాయి. అని ప్రాణాలు అరచేతిలో పట్టుకొని కాలం వెలదీశామని ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులు వాపోయారు. 5వ వార్డుకు చెందిన సురేష్ జయమ్మ శారద బాలు లా ఇందిరమ్మ ఇంటికి గృహ ప్రవేశాలకు శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు హాజరయ్యారు. ఆ లబ్దిదారులకు నూతన వస్త్రాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. 5 లక్షల రూపాయలు విలువైన ఇండ్లను మంజూరు చేసి నిరుపేదలమైన మాకు ఒక గూడును కల్పించడం ఎంతో ఆనందదాయకంగా ఉందని తాము జీవితాంతం కాంగ్రెస్ పార్టీకి రేవంత్‌రెడ్డికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రుణపడి ఉంటామని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, ఆయా వార్డుల కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ కొరత లేకుండా సరఫరా చేస్తున్నాం

జిల్లా కలెక్టర్ రిజ్వార్ బాషా షేక్



**ప్రజాపక్షం/గద్వాల రూరల్ :** గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ల ను కొరత లేకుండా వినియోగదారులకు సరఫరా చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. శుక్రవారం హైదరాబాదు నుంచి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీలు గృహ సంబంధ గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని చెప్పారు. సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు ఈ విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ముందుకు వెళ్లాలన్నారు. జిల్లాలో వివిధ ప్రాజెక్టుల పరిధిలో రబీలో పంటలు వేసుకున్న రైతులకు ఇబ్బంది లేకుండా సాగునీటి సరఫరా విషయంలో ఇరిగేషన్ శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి స్వామి కుమార్, మేనేజర్ విమల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, బిజెపి ఎస్ఈ రహీముద్దీన్, ఈఈ శ్రీనివాస్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**ప్రజాపక్షం/పానుగల్ :** నేటి నుండి ఏప్రిల్ 13 వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి ఆనంద్ తెలిపారు. పానుగల్ మండలంలో కస్తూరిబా గాంధీ పాఠశాలతో పాటు మొత్తం 11 ఉన్నత పాఠశాలకు సంబంధించి 385 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. మండల కేంద్రంలోని పదవతరగతి పరీక్షా కేంద్రాలను బాలుర ఉన్నత పాఠశాలలో, బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. బాలుర ఉన్నత పాఠశాలలో చీఫ్ సూపరింటెండెంట్ గా వేణు గోపాల్ రెడ్డి, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా లోకారెడ్డి, బాలికల ఉన్నత పాఠశాలలో చీఫ్ సూపరింటెండెంట్ గా బలరాం డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా రఘు వ్యవహరిస్తున్నట్లు ఎంఈఓ తెలిపారు.

## అమ్మాయిపల్లిలో మిత్ర కంటి వైద్య శిబిరం

**ప్రజాపక్షం/చిన్నంబావి :** చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయిపల్లి గ్రామంలో వనపర్తి జిల్లాకు సంబంధించిన మిత్ర కంటి హస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ పార్టీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనంత నరేష్‌గౌడ్, వార్డు మెంబర్స్ అల్లెన్న గౌడ్, పావని , కవిందర్ గౌడ్, వెంకటేశ్ గౌడ్, కురువ బుడ్డయ్య, మౌలాలి, గ్రామ ప్రజలు, హస్పిటల్ యాజమాన్యంతో కలిసి ఉదయం 9 గంటలకు గ్రామ పంచాయతీ రచ్చకట్ట దగ్గర మిత్ర కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి వైద్య శిబిరంను ప్రారంభించడం జరిగింది. గ్రామ సర్పంచ్ కవిత ప్రభంజనం గౌడ్ మాట్లాడుతూ మిత్ర కంటి, వైద్యశాల యజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/వెల్దండ :** మొల్లమాంబ 586వ జయంతి సందర్భంగా మండల శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండు ఆవరణంలో మొల్లమాంబ చిత్రపటానికి సర్పంచు మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, శాలివాహన సంఘం అధ్యక్షుడు గంగాపురం రమేష్‌లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొల్లమాంబ తెలుగు సాహిత్యానికి చేసిన సేవలు అమోఘమని, ఆమె జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఆమె ఆశయాలను కొనసాగించి సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. వెల్దండ సర్పంచు మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, శాలివాహన సంఘం అధ్యక్షుడు గంగాపురం రమేష్, ఉపాధ్యక్షుడు కొంట్ల శేఖర్, కోశాధికారి గంగాపురం మల్లేష్, గంగాపురం చంద్రశేఖర్, జిల్లెల వెంకటేశ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**ప్రజాపక్షం/వంగూర్ :** మండల పరిధిలోని డిండి చింతపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులే ఉపాధ్యాయులై విద్యార్థులకు విద్యబోధన నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. చిన్నయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో గ్రామ సర్పంచ్ రామ్ భీష్మ పాల్గొని విద్య బోధనలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం సర్పంచ్ రామ్ భీష్మ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే క్రమశిక్షణతో మెలుగుతూ కష్టపడి చదువుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు ప్రమోద్ సింగ్, నాగభూషణం, రాజేశ్వర్ గౌడ్, అరుణ్, నూర్జహాన్, వేణమ్మ, వార్డు మెంబర్లు అనిత, మంజుల, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వీపనగండ్ల ఎస్సైగా జె.నరేష్ బాధ్యతల స్వీకరణ

**ప్రజాపక్షం/వీపనగండ్ల :** వీపనగండ్ల పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై)గా జె.నరేష్ శుక్రవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు వనపర్తి జిల్లా ఖిల్లాఘనపూర్ మండలంలో రెండవ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న నరేష్‌ను అధికార యంత్రాంగం బదిలీపై వీపనగండ్ల పోలీస్ స్టేషన్‌కు ఎస్సైగా నియమించారు. వీపనగండ్ల ఎస్సైగా పనిచేసిన కె.రాణిపై కొన్ని నెలలుగా అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఆమెను గద్వాల జిల్లా ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేసినట్లు విశ్వాసనీయ సమాచారం. ఈ పరిణామాల మధ్య నూతన ఎస్సైగా జె.నరేష్ బాధ్యతలు చేపట్టడం స్థానికంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.

## ఫుడ్ కమిషన్ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** కల్వకుర్తి పట్టణంలోని జెపి నగర్ గురుకుల విద్యాలయం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు శారదలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం విద్యార్థులకు అందిస్తున్న ఆహారం, ఆహారం తయారీకి ఉపయోగిస్తున్న సరుకులను వంటగదిని పరిశీలించారు. అనంతరం విద్యార్థితో మాట్లాడి ఆహార నాణ్యత గురించి ఆరా తీశారు. ఆరోగ్యం కొరకు తీసుకుంటున్న చర్యలు వైద్య పరీక్షల నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. కౌమారదశలో సరైన పౌష్టికాహారం తీసుకుంటేనే భవిష్యత్తులో ఆరోగ్యంగా ఉంటారని తప్పకుండా మెనూ ప్రకారం పౌష్టికాహారం తీసుకుంటేనే భవిష్యత్తులో ఆరోగ్యంగా ఉంటారని తప్పకుండా మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. అదే విధంగా నీటి సౌకర్యం మరుగుదొడ్లు వంటగది శుభ్రంగా లేవని అసహనం వ్యక్తం చేశారు. ఫుడ్ కమిషన్ చైర్మన్ వెంట స్టైలాబ్ , సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పానుగల్ ఎస్సైగా కురుమూర్తి బాధ్యతల స్వీకరణ

**ప్రజాపక్షం/పానుగల్ :** పానుగల్ నూతన ఎస్సైగా కురుమూర్తి శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ శ్రీనివాస్ వనపర్తి ఎస్పీ కార్యాలయానికి బదిలీ కాగా మహబూబ్‌నగర్ ఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్సై కురుమూర్తి పానుగల్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాపక్షం/కృష్ణ :** మనస్థాపంలో ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కృష్ణ ఎస్సై నవీద్ తెలిపిన వివరాల ప్రకారం కృష్ణ మండలం ముడుమాల్ గ్రామానికి చెందిన హనుమేష్ తండ్రి వెంకటప్ప(30) తన భార్యకు అక్రమ సంబంధం ఉందని మనస్థాపం చెంది శుక్రవారం మధ్యాహ్నం అందాజ 12 గంటల సమయంలో ఉరివేసుకొని చనిపోయాడు. మృతుడి తల్లి పద్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కృష్ణ ఎస్సై నవీద్ తెలిపారు.

## గ్యాస్ లేక.. ఓటిపిలు రాక

**ప్రజాపక్షం/ గద్వాల్ టౌన్ :** గ్యాస్ కోసం ఇక్కట్లు పడుతున్న జనం శుక్రవారం గద్వాల పట్టణంలోని హెచ్.పీ గ్యాస్ ఆఫీస్‌లో, గ్యాస్ లేక ఓటిపిలు రాక. గ్యాస్ అయిపోయిన వాళ్ళు ఎదురుచూపులు చూస్తూ ఉండిపోయారు.



"ప్రపంచ ప్రఖ్యాత పాప్ ఐకాన్ మైకేల్ జాక్సన్ కోసం ఐకానిక్ డాన్స్ మూవ్స్ రూపొందించిన లెజెండరీ కొరియోగ్రాఫర్ విన్సెంట్ పాటర్సన్, భారతీయ స్టార్ కొరియోగ్రాఫర్ ప్రేమ్ రక్షిత్ పై ప్రశంసలు కురిపించారు."

రీల్

## కుటుంబ నేపథ్యంలో 'కార్మేని సెల్వం'

పాత్వే ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అరుణ్ రంగరాజులు నిర్మాతగా రామ్ చక్రి దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతున్న ద్విభాషా చిత్రం 'కార్మేని సెల్వం'. విలక్షణ నటులు సముద్రఖని ప్రధాన పాత్ర పోషిస్తున్న ఈ చిత్రంలో గౌతమ్ వాసుదేవ్ మీనన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. లక్ష్మీ ప్రియా, అభినయ, కార్తిక్ కుమార్, బడవ గోపీ, కోతండం, కరణ్ చక్రవర్తి, శంకర నారాయణ్ వి, హరిత పరాకోడ్ ఇతర పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 3న తెలుగు, తమిళ భాషల్లో థియేట్రికల్ రిలీజ్ కాబోతుంది. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ ఈ చిత్రం థియేటర్స్ లోకి రాబోతుంది. డబ్బు సంపాదించడానికి చాలా మార్గాలు ఉన్నాయి అని సముద్రఖని వాయిస్ ఓవర్‌తో ప్రారంభమైన టీజర్ సినిమాపై క్యూరియాసిటిని పెంచుతుంది. అధిక ఖర్చులు, భారీ లోన్లు, క్రిప్టో పెట్టుబడులు, త్వరగా ధనవంతులు కావాలనే ఆశతో చేసే ప్రయత్నాలు వంటి విషయాలను వివిధ కోణాల్లో చూపిస్తూ నేటి సమాజంలో డబ్బు పట్ల ఉన్న ఆలోచనలను చూపించిన విధానం ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా ఈఎంఐలు, క్రెడిట్ కార్డ్ ఆధారిత జీవనశైలి, డబ్బు కోసం మనుషులు తీసుకునే నిర్ణయాలు కథలో కీలక పాత్ర పోషించబోతున్నాయని అర్థమవుతుంది. సముద్రఖని కుటుంబంతో కనిపించే సన్నివేశాలు హృదయానికి హత్తుకునేలా ఉంటాయి. లక్ష్మీ ప్రియా చంద్రమౌళి ఆయన భార్యగా, చిన్న కుమారుడితో కుటుంబ జీవితం చూపిస్తుండగా, మరోవైపు విదేశాల్లో ఒంటరిగా కనిపించే కొన్ని షాట్లు కథపై మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. గౌతమ్ వాసుదేవ్ మీనన్ పాత్రను గోప్యంగా ఉంచడం కూడా ప్రేక్షకుల్లో ఉత్కంఠను పెంచుతోంది.



## డాల్బీ ఫార్మెట్‌లో 'పెద్ది'



రామ్ చరణ్ పాన్‌ఇండియా యాక్షన్ డ్రామా పెద్ది. పోస్ట్‌ప్రొడక్షన్, ప్రమోషనల్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మించిన ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రం అత్యాధునిక డాల్బీ సినిమాస్ ఫార్మెట్లో కూడా విడుదల కానుంది. రామ్ చరణ్ మాస్ రగ్గడ్ అవతార్ను డాల్బీ సినిమాస్ ఫార్మెట్ లో చూడడం ప్రేక్షకులకు మరింత గ్రాండ్ ఎక్స్ పీరియన్స్ అందించనుంది. పెద్ది వంటి భారీ యాక్షన్, ఎమోషన్ కలిగిన సినిమాను డాల్బీ సినిమాస్‌లో చూడడం ప్రేక్షకులకు పూర్తిగా లీనమయ్యే అనుభూతిని ఇవ్వనుంది. ఈ సందర్భంగా మేకర్స్ రిలీజ్ చేసిన పోస్టర్లో రామ్ చరణ్ రగ్డ్ అవతార్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. చేతిలో బ్యాట్ పట్టుకుని, ఇంటెన్స్ లుక్తో కనిపిస్తున్న ఆయన క్యారెక్టర్ సినిమాలో పవర్‌ఫుల్ యాక్షన్‌ను సూచిస్తోంది. ఈ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఎ.ఆర్ రెహమాన్ అందించిన సౌండ్‌ట్రాక్స్ మెగా చార్ట్ బస్టర్ హిట్స్‌గా నిలిచాయి. చికిరి చికిరి, రైరై రా రా పాటలు వరల్డ్ వైడ్ వైరల్ అయ్యాయి. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. శివ రాజు కుమార్, జగపతి బాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ ఇతర ప్రముఖ పాత్రలను పోషిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ ఆర్.రత్నవేలు, ఎడిటర్ నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా.

## థ్రిల్లర్‌గా 'దిష్టిబొమ్మ'

కె.ఎస్.సినిమాస్ బ్యానర్ పై పుండాల ఉమాపతి సమర్పణలో శ్రీ అలిమేలు మంగమ్మ వారి ప్రొడక్షన్స్ లో ఆర్.గోపు నిర్మాణంలో రాబోతున్న చిత్రం దిష్టి బొమ్మ. ఆర్.గోపు బాలాజీ దర్శకత్వంలో , పుండాల ఉమాపతి, ఆర్.గోపు నిర్మాతలుగా ఉమేష్ రాయల్, గాయత్రి , మౌనిక, మురళి, అమిదాబ్, ముఖ్య పాత్రలుగా ఈ సినిమా రూపొందించబడింది.ఈ సినిమా ఫస్ట్ లుక్ , ట్రైలర్ ను ప్రముఖ దర్శకులు వి.ఎన్ ఆదిత్య విడుదల చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "త్వరలో విడుదల కాబోతున్న దిష్టి బొమ్మ సినిమా సక్సెస్ అవ్వాలని, అందరికీ మంచి పేరు రావాలని తెలిపారు. దర్శకుడు ఆర్. గోపు బాలాజీ, హర్రర్ లో ఎవ్వరూ టచ్ చెయ్యని ఒక సరికొత్త పాయింట్‌తో ఈ సినిమా ఉంటుందని చిత్ర నిర్మాతలు తెలిపారు.




## 'ఇడిసెల్లిపోయావా' పాట ఆవిష్కరణ

హీరో శ్రీరామ్ నటిస్తున్న కొత్త సినిమా 'మా రాముడు అందరివాడు'. ఈ చిత్రాన్ని అనుముల ప్రొడక్షన్స్, శ్రీరామ్ క్రియేషన్స్ బ్యానర్స్ పై అనుముల లక్ష్మణరావు, పల్లకొండ శ్రీరాములు నిర్మిస్తున్నారు. యద్దనపూడి మైకేల్ దర్శకత్వం వహిస్తున్నారు. నిర్మాత అనుముల లక్ష్మణరావు ఈ చిత్రంలో విలన్ గా నటిస్తున్నారు. శ్రీరామ్ సరసన స్వాతి హీరోయిన్ గా కనిపించనుంది. సుమన్, సమ్మెట గాంధీ, నాగ మహేష్, బాహుబలి ప్రభాకర్, ఆనంద్ భారతి, జబర్దస్ అప్పారావు, చిట్టి బాబు, గడ్డం నవీన్, కీలకపాత్రలు పోషిస్తున్నారు. త్వరలో 'మా రాముడు అందరివాడు' సినిమా పాన్ ఇండియా రిలీజ్ కు రెడీ అవుతోంది. తాజాగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా ఈ సినిమాలోని 'ఇడిసెల్లిపోయావా..' సాంగ్ లాంఛ్ చేశారు. ఈ పాటకు డైరెక్టర్ యద్ధనపూడి మైఖేల్ సాహిత్యాన్ని అందించి, నల్లగొండ నర్సారెడ్డితో పాడారు. 'ఇడిసెల్లిపోయావా..' సాంగ్ లాంఛ్ కార్యక్రమంలో హీరో శ్రీరామ్, నిర్మాత, నటుడు అనుముల లక్ష్మణరావు, డైరెక్టర్, సాంగ్ రైటర్ యద్ధనపూడి మైఖేల్, సింగర్ నల్లగొండ గద్దర్ నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు. 'మా రాముడు అందరివాడు' సినిమాలో తండ్రిని కోల్పోయిన కొడుకు అలాగే గొప్ప వ్యక్తిని కోల్పోయామని ఊరి ప్రజలు కలిసి విషాధంతో పాడుకునే ఒక అద్భుతమైన పాట 'ఇడిసెల్లిపోయావా..'. ఈ పాట చాలా బాగుందని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశంసించారు. 'ఇడిసెల్లిపోయావా..' పాటను, పాట పోస్టర్స్ ను ఆయన లాంఛ్ చేసి, సాంగ్ విన్నారు.




## 'యూత్' ఫస్ట్ లుక్ పోస్టర్ లాంఛ్

కెన్ కరునాస్, అనిష్మ అనిల్ కుమార్, దేవదర్శిని చేతన్, సూరజ్ వెంజరముడు, ప్రియాన్సి యాదవ్, మీనాక్షి దినేష్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తమిళ మూవీ 'యూత్'. ఈ చిత్రాన్ని ఇదే పేరుతో ఈ2సీ బ్యానర్ పై తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు హౌస్ ఫుల్ వినీత్, సందీప్. ఈ చిత్రానికి కెన్ కరునాస్ అండ్ గ్యాంగ్ దర్శకత్వం వహించారు. త్వరలోనే 'యూత్' మూవీ తెలుగులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ను హీరో కిరణ్ అబ్బవరం లాంఛ్ చేశారు. యూత్'మూవీని తెలుగులోకి తీసుకొస్తున్న వినీత్, సందీప్ కిరణ్ అబ్బవరంతో చాలాకాలంగా ట్రావెల్ చేస్తున్నారు. కిరణ్ వారికి సపోర్ట్ గా నిలుస్తూ ఈ మూవీని ప్రమోట్ చేస్తున్నారు. యూత్' ఫస్ట్ లుక్ పోస్టర్ చూస్తుంటే మంచి యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ లా అనిపిస్తోంది. మలయాళ బ్లాక్ బస్టర్ ప్రేమలు తెలుగులోనూ ఘన విజయాన్ని అందుకుంది. అలాగే ఇలాంటి తరహా కంటెంట్ తోనే వచ్చిన లిటిల్ హార్ట్స్ కూడా పెద్ద సక్సెస్ దక్కించుకుంది. ఇప్పుడు తెలుగు ఆడియెన్స్ కు కావాల్సిన యూత్ ఫుల్ రొమాంటిక్ ఎంటర్ టైనర్ జానర్ లో వస్తున్న 'యూత్' సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ తోనే అలాంటి వైబ్స్ క్రియేట్ చేస్తోంది.కెన్ కరునాస్, అనిష్మ అనిల్ కుమార్, దేవదర్శిని చేతన్, సూరజ్ వెంజరముడు, ప్రియాన్సి యాదవ్, మీనాక్షి దినేష్, నటిస్తున్నారు.



### 'వృషకర్మ' కోసం
## నాగ చైతన్య మేకోవర్



నాగ చైతన్య మిథికల్ స్పెక్టకిల్ 'వృషకర్మ' కోసం చాలా హార్డ్ వర్క్ చేస్తున్నారు. 'విరూపాక్ష'తో బ్లాక్ బస్టర్ సాధించిన కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్ వి సిసి , సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి, బాపినీడు ఈ వెంచర్ను సమర్పిస్తున్నారు. బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన 'వృషకర్మ' గ్లింప్స్ అన్ని ప్లాట్‌ఫామ్‌లకు, ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందనను పొందింది. వెంటనే వైరల్ అయ్యి భారీ సంచలనాన్ని సృష్టిస్తోంది. ఇంటెన్స్ విజువల్స్, పవర్ ఫుల్ వరల్ బిల్డింగ్ అందరినీ ఆశ్చర్యపరిచాయి, సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. ఈ రఫ్ అండ్ రగ్డ్ లుక్ సినిమాలో ఉండబోయే హైఆక్టేన్ యాక్షన్తో పాటు ఎమోషనని సూచిస్తోంది. ఇది చైతన్య కెరీర్‌లో ఇప్పటివరకూ ఎన్నడూ కనిపించని ఇంటెన్స్ ఆన్‌స్క్రీన్ అవతార్లలో ఒకటిగా నిలవనుంది.

## ఖమ్మంలో ఘనంగా 'మాంగళ్య షాపింగ్ మాల్' ప్రారంభం

### సినీ నటి శ్రీలీల సందడి
### -నమ్మకానికి మారుపేరు మాంగళ్య : మంత్రి పొంగులేటి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** వస్త్ర వ్యాపార రంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తూ వేగంగా విస్తరిస్తూ నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందిస్తూ ప్రజల అదరాభిమానాలు పొందిన మాంగళ్య షాపింగ్ మాల్ ఇప్పుడు ఖమ్మంలో 30వ శాఖను ఘనంగా ప్రారంభించింది. శుక్రవారం ఈ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సినీ నటి శ్రీలీల హాజరై జ్యోతి ప్రజ్వలన, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వస్త్ర వ్యాపార రంగంలో దశాబ్దాల అనుభవంతో నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు మాంగళ్య షాపింగ్ మాల్ అందిస్తుందని తెలిపారు. మూడు రాష్ట్రాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాల్లో ప్రజలకు అత్యుత్తమమైన వస్త్రాలను అందిస్తున్నారన్నారు. మాంగళ్య యాజమాన్యం పిఎన్ మూర్తి, కాసం నమఃశివాయ బ్రదర్స్ కలిసి కృష్ణా జిల్లాగా వస్త్ర వ్యాపారం చేస్తున్నారన్నారు. త్వరలో తమిళనాడు రాష్ట్రంలో కూడా మాంగళ్య షాపింగ్ మాల్ విస్తరించనున్నారన్నారు. సినీ నటి శ్రీలీల మాట్లాడుతూ ఖమ్మం ప్రజలు మాంగళ్య షాపింగ్ మాల్‌ను ఆదరిస్తారని నమ్మకం ఉందన్నారు. ఖమ్మం ప్రజల ఆశీర్వాదలతో ఈ మాల్ మరింత విజయవంతమవుతుందన్నారు. వస్త్ర ప్రియులకు నూతన మోడల్స్‌ను ఎప్పటికప్పుడు అందిస్తూ మాంగళ్య ప్రజల అభిమానాన్ని చూరగొందన్నారు. మూడు రాష్ట్రాల్లో ఇది విస్తరించిందని 30వ షాపును ఖమ్మంలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మాంగళ్య షాపింగ్ మాల్‌లో వస్త్రాలు కొనుగోలు చేయాలని శ్రీలీల తెలిపారు. ఉగాది రోజే తాను నటించిన ఉస్తాద్ భగత్‌సింగ్ విడుదలవుతుందని దానిని కూడా ఆదరించాలని తెలిపారు. షాపింగ్ మాల్ డైరెక్టర్లు పుల్లూరు నర్సింహమూర్తి, కాసం నమః శివాయ, కాసం మల్లికార్జున, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ లు మాట్లాడుతూ ప్రతి వర్గానికి, ప్రతి సందర్భానికి అనువైన నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరలో అందించడమే మాంగళ్య షాపింగ్ మాల్ విజయ రహస్యమని తెలిపారు. మా సొంత హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఆధునీక మార్కెట్ ట్రెండ్స్‌కు అనుగుణంగా డిజైన్ చేసి వస్త్ర వ్యాపారంలో ముందంజలో ఉన్నామన్నారు. మాంగళ్య షాపింగ్ మాల్‌లో పురుషులు, యువత, పిల్లల కోసం తాజా ఫ్యాషన్ కలెక్షన్స్, వివాహాలు, ఇతర శుభ కార్యలకు ప్రత్యేకమైన వస్త్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. మా వద్ద రూ. 99 నుంచి లక్ష వరకు ధరల శ్రేణి వస్త్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఖమ్మం ప్రజలు కూడా మాంగళ్య షాపింగ్ మాల్‌ను ఆదరిస్తారని వారు ఆకాంక్షించారు.

**సినీ నటి శ్రీలీల సందడి :** మాంగళ్య షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ఖమ్మం విచ్చేసిన సినీ నటి శ్రీలీల సందడి చేశారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో అభిమానులు శ్రీలీలను చూసేందుకు తరలి వచ్చారు. షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన అనంతరం అభిమానులకు నమస్కరించి చేతులు ఊపుతూ వారిలో ఉత్సాహాన్ని నింపింది. అభిమానులతో కలిసి సెల్ఫీలు దిగి సందడి చేసింది.

## నేషనల్ మొబిలిటీ సమ్మిట్ ద్వారా నూతన రవాణా విధానాలు

### రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** సెకండ్ నేషనల్ మొబిలిటీ సమ్మిట్ ద్వారా నూతన రవాణా విధానాలు, టెక్నాలజీలపై నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సమ్మిట్‌ను ఈ నెల 17న హైదరాబాద్‌లోని నోవాటెల్‌లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, జెటిసి చంద్రశేఖర్ గౌడ్, ఎలేట్స్ టెక్నో ప్రతినిధులు శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేషనల్ మొబిలిటీ సమ్మిట్‌లో భారతదేశంలోని రవాణా రంగం, స్మార్ట్ మొబిలిటీ, ఎలక్ట్రిక్ వాహనాలు, నగర రవాణా అభివృద్ధి వంటి అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఎలేట్స్ టెక్నోమీడియా నిర్వహిస్తున్న కార్యక్రమంలో తెలంగాణ రవాణా శాఖ ముఖ్య భాగస్వామిగా ఉందని, హైదరాబాద్‌లో నిర్వహించనున్న నేషనల్ మొబిలిటీ సమ్మిట్ 2026 దేశంలో సస్టైనబుల్, స్మార్ట్ ట్రాన్స్‌పోర్ట్ అభివృద్ధికి ముఖ్యమైన వేదికగా నిలవనుందన్నారు. ఈ సమ్మిట్‌లో ఎలక్ట్రిక్ వాహనాల ప్రోత్సాహం, గ్రీన్ ట్రాన్స్‌పోర్ట్, కార్బన్ ఉద్గారాల తగ్గింపు పై విస్తృత చర్చలు జరుగుతాయని, స్మార్ట్ మొబిలిటీ టెక్నాలజీలు ఎఐ ఆధారిత ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, డిజిటల్ టికెటింగ్, డేటా ఆధారిత ఫ్లీట్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై నిపుణులు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారని పేర్కొన్నారు. మెట్రో, బస్సులు, ఎలక్ట్రిక్ వాహనాలతో పాటు ఇతర రవాణా విధానాలను కలిపే మల్టీమోడల్ కనెక్టివిటీ అవసరాన్ని సమ్మిట్‌లో ప్రధానంగా చర్చించబోతున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ సమ్మిట్‌లో కేంద్ర, వివిధ రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, రవాణా శాఖ అధికారులు, నగర అభివృద్ధి సంస్థలు, ఆటోమొబైల్, ఇవి కంపెనీలు టెక్నాలజీ సంస్థలు, స్టార్టప్‌లు, పెట్టుబడిదారులు, అకాడెమిక్ నిపుణులు పాల్గొంటారని తెలిపారు. సుస్థిర నగర రవాణా, ఎలక్ట్రిక్, గ్రీన్ ట్రాన్స్‌పోర్ట్, మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్ట్ (మెట్రో, బస్సులు, క్యాబ్స్ సమన్వయం), డిజిటల్ టికెటింగ్, స్మార్ట్ ట్రాఫిక్ సిస్టమ్స్ చివరి మైలు కనెక్టివిటీ అంశాలు ప్రధానంగా చర్చించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

## యువజన సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి

### కల్లూరు ధర్మేంద్ర

**ప్రజాపక్షం/హైదరాబాద్:** యువజన సమస్యలను పరిష్కరించుకునేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఎఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర పిలుపునిచ్చారు. ప్రశ్నించే యువతే దేశ భవిష్యత్తు అని అన్నారు. ఎఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ సి గ్రౌండ్స్ లో జరుగుతున్న 'భగత్ సింగ్ ప్రీమియర్ లీగ్(బిపిఎల్) టోర్నీ' రెండవ రోజు శనివారం జ రిగిన కార్యక్రమానికి ధర్మేంద్ర ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అవినీతి, నిరుద్యోగం, విద్యా వ్యా పారీకరణ, మాదకద్రవ్యాల వ్యాప్తి వంటి సమస్యలపై యువత ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రశ్నించని యువత బాని సత్వానికి లోనవుతుందని, దేశంలో పెరుగుతు న్న నిరుద్యోగం, విద్యార్థులపై పెరుగుతున్న భా రాలు, యువతను మాదకద్రవ్యాల బారిన పడే విధంగా చేస్తున్న శక్తులను ఎదిరించడం ప్రతి చై తన్యవంతమైన బాధ్యత అని చెప్పారు.




## విపక్షాలు నోటీసులు
(మొదటి పేజీ తరువాయి)

మంది సంతకం చేసేందుకు ఆసక్తిని వ్యక్తం చేశారని చెప్పాయి. సిఇసి జ్ఞా నేశ కుమార్‌పై మొత్తం ఏడు అభియోగాలను విపక్షాల ఎంపిలు నమోదు చేశారు. వాటిలో ముఖ్యంగా ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (స ర్) ప్రక్రియలో బిజెపికి అనుకూలంగా పనిచేస్తున్నారని ఆరోపిస్తున్నాయి. విధి నిర్వహణలో పక్షపాత ధోరణి ఎన్నికల్లో అవకతవకలపై దర్యాప్తునకు ఉద్దేశపూర్వకంగా అడ్డుపడటం, పెద్ద ఎత్తున ఓట్లను తొలగించడం వ ంటివి ఆరోపణలు ఉన్నాయని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. సుప్రీంకోర్టు న్యాయమూర్తి తొలగించే విధానమేభారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324(5) ప్రకారం, ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను సుప్రీంకోర్టు న్యాయ మూర్తిని తొలగించడానికి అనుసరించే ప్రక్రియ ఉంటుంది. ము ందు పార్లమెంట్‌లోని ఉభయ సభల్లో సిఇసి తొలగింపు తీర్మాన నోటీసులు ఇవ్వాలి. అందుకోసం లోక్‌సభలో నోటీసు ఇవ్వడానికి కనీసం 100 మంది స భ్యులు, రాజ్యసభలో ఇచ్చేందుకు 50 మంది సభ్యులు సంతకం చేయాలి. ఆమోదం పొందాలంటే ఆయా సభల్లోని మొత్తం సభ్యుల్లో సగం కంటే ఎ క్కువ మంది, హాజరై ఓటు వేసిన వారిలో కనీసం 2/3 వంతు మంది మద్దతు ఇవ్వాలి.

## తక్షణమే భూదాన యజ్ఞ బోర్డు
(మొదటి పేజీ తరువాయి)

పెట్టుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. అఖిల భారత సర్వ సేవా సంఘం చేసిన సిఫార్సుల మేరకు సంబంధిత భూదాన చట్టం, నిబంధనల ప్రకారం నూతనంగా భూదాన యజ్ఞ బోర్డును ఏర్పాటు చేసి, భూమిలేని నిరుపేదలకు భూదాన భూములను పంపిణి చేయాలని అజీజ్ పాషా కోరారు. ఆర్.శంకర్ నాయక్ మాట్లాడుతూ పేదలకు పంపిణి చేయాల్సిన వేలాది ఎకరాల భూములను భూబకాసురుల కోరల్లో చిక్కుకుని, అన్యాక్రాంతమైతుందని ఆందోళన వ్యక్తం చేశారు. భూదాన భూముల్లో అక్రమంగా ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు, పరిశ్రమలు, డైరీ ఫాములు వెలిశాయన్నారు. భూదాన భూ మాఫియా కింగ్‌గా పేరొందిన భూదాన యజ్ఞ బోర్డు మాజీ చైర్మన్ రాష్ట్ర వ్యాప్తంగా వందలాది మంది పేదల నుండి కోట్ల రూపాయలను దండుకుని భూదాన భూములపై ఇప్పటికి నకిలీ ప్రొసీడింగ్స్ జారీ చేస్తున్నారనిఆరోపించారు. భూదాన భూముల మొత్తం దస్తావేజులు, ప్రొసీడింగ్స్ పత్రాలు సిబిసిఐడి ఆదీనంలో ఉన్నాయన్నారు. భూదాన యజ్ఞ బోర్డు కార్యాలయంలో కూర్చొని ప్రొసీడింగ్స్ జారీ చేసి, భూదాన భూములను పంపిణి చేసే హక్కు ఆ మాజీ చైర్మన్ కు లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆయనపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని శంకర్ నాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ సర్వోదయ మండలి రాష్ట్ర కార్యదర్శి వై. గిరి ప్రసాద్, నాయకులు ఎస్. యాదమ్మ, బి. భాస్కర్, ఎస్. మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె సైరన్ (మొదటి పేజీ తరువాయి)

2017లో రిటైరైన కార్మికులకు ఫిక్సేషన్లు జరిగినా, నేటివరకు వారికి సెటిల్మెంట్స్ చేయలేదని ఆయన తెలిపారు. 2021 వేతన సవరణ 30 శాతం ఫిట్‌మెంట్‌తో ఆర్‌టిసి కార్మికులకు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. వైస్ ఛైర్మన్ ఎం. థామస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆర్‌టిసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, ఆయన ముఖ్యమంత్రి అయి రెండున్నర సంవత్సరాలు గడిచినా విలీన ప్రక్రియ నేటివరకు మొదలు కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ నేటివరకు నెరవేరకపోవడంతో కార్మికులలో అసంతృప్తి నెలకొందని ఆయన తెలియజేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జెఎసితో చర్చలు జరపి, తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది కార్మికులు పాల్గొని, సమ్మెకు సిద్ధం అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.

## ప్రతిదాడులు..
(మొదటి పేజీ తరువాయి)

కొద్ది గంటల్లోనే దాదాపు 50 డ్రోన్లను గాల్లోనే కూల్చివేశారు. ఇవి సౌదీ అరేబియా తూర్పు, మధ్య ప్రాంతాల వైపు వచ్చాయని అధికారులు తెలిపారు. ఇక దుబాయ్‌లో కూడా ఒక చిన్న ఘటన చోటుచేసుకుంది. గాల్లో అడ్డుకున్న క్షిపణి అవశేషాలు ఒక భవనంపై పడటంతో పరిశ్రమల ప్రాంతంలో అగ్నిప్రమాదం సంభవించింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు చెప్పారు. పొగ మాత్రం నగరంలో ప్రసిద్ధి చెందిన బుర్జ్ అల్ అరబ్ హోటల్ వరకు కనిపించింది. ఇక లెబనాన్ రాజధాని బీరూట్‌లో ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. ఒక కారుపై జరిగిన దాడిలో ఒక వ్యక్తి మరణించాడు. అదే సమయంలో ఇరాన్ మద్దతు ఉన్న హెజ్‌బొల్లా ఉత్తర ఇజ్రాయెల్‌పై రాకెట్లు ప్రయోగించింది. ఈ దాడిలో సుమారు 58 మంది గాయపడ్డారు. ఇక ఇరాక్‌లోని ఎర్బిల్ వద్ద జరిగిన డ్రోన్ దాడిలో ఒక ఫ్రెంచ్ సైనికుడు మరణించినట్లు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మాక్రాన్ ప్రకటించారు. ఈ పరిణామాలు చూస్తే, ఈ యుద్ధం మెల్లగా మధ్యప్రాచ్యంలోని అనేక దేశాలకు వ్యాపించే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. మొత్తం మీద పశ్చిమాసియా అట్టుడుకుతుండగా, మధ్యప్రాచ్యంలోని ఇతర ప్రాంతాలకు కూడా యుద్ధం వ్యాపిస్తున్నది.




Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com